ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 338 పేజీలు: 10+4 వెల: 6.50


చట్టాలు ఉల్లంఘిస్తే వీసాలు రద్దు చేస్తాం

ఉస్మాన్ హాదీ హత్యకు సింగపూర్‌లో ప్రణాళిక

5



## ప్రధాని మోడీకి నెతన్యాహు ఫోన్

### ఇజ్రాయెల్ ప్రధానితో మోడీ సంభాషణ

**ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చ**

**ద్వైపాక్షిక సంబంధాలపై సమాలోచనలు**

**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత్ ప్రధాని నరేంద్ర మోడీకి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు బుధవారం ఫోన్ చేశారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని మోడీ ఎక్స్‌లో వెల్లడించారు. 'స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడాను. ఆయనకు, ఇజ్రాయెల్ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపాను. ఇరు దేశాల సంబంధాలను ఈ యేడాది మరింత బలోపేతం చేయడంపై చర్చించాం. ప్రాంతీయ పరిస్థితుల గురించి >>2

## జిఎస్‌టి ఎగవేత ఆరెంజ్ ట్రావెల్స్, ట్రిలియన్ లీడ్ ఎండిల అరెస్టు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** జిఎస్‌టి ఎగవేతదారులపై వాణిజ్య పన్నుల శాఖ మరోసారి కొరడా ఝుళిపించింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దాడులు చేసి జిఎస్‌టి ఎగవేతదారులను గుర్తించి విచారించడంతో పాటు నోటీసులు ఇవ్వడం చేబట్టారు. ఈ క్రమంలో పదుల కోట్ల రూపాయల పన్నులు ఎగవేసిన రెండు బడా సంస్థల అధినేతలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అరెస్టు చేశారు. ఇందులో 28 కోట్ల రూపాయల పన్ను ఎగవేతకు సంబంధించి ప్రముఖ ట్రావెల్స్ సంస్థ ఆరంజ్ ట్రావెల్స్ యజమాని సునీల్ కుమార్, 22 కోట్ల రూపాయల పన్నుల ఎగవేత కేసులో ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి చేతన్ వున్నారు. ఇద్దరు బడా సంస్థల అధినేతలను ఒకే రోజున వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అరెస్టు చేయడం సంచలనం రేపింది. ఆరంజ్ ట్రావెల్స్ యజమాని సునీల్ >>2



సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు

## కాంగ్రెస్‌లోకి మరో ముగ్గురు ఖమ్మం కార్పొరేటర్లు

### కండువాలు కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.జనవరి7:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరగా, బుధవారం మరో ముగ్గురు చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాజాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లలో ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి ఉన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సిహెచ్ లక్ష్మి, జి.చంద్రకళ, డి.సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సి 'పోల్స్'



### 16న ఓటర్ల తుది జాబితా విడుదల

### నేడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**పురపాలక ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సన్నాహాలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.జనవరి7:** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని, ఉన్నతాధిరులతో కలిసి బుధశారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించారు. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు.. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చినట్లు వివరించారు. బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది నియామకాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో వివరించారు. గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఉంటుందని చెప్పారు. కాగా ఇప్పటికే మండల, జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ముగిశాయి. మొత్తంగా 1.జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ 2.జనవరి 13 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల పరిశీలన ప్రారంభం 3.జనవరి 16 ఓటరు జాబితా విడుదల చేయాలని >>2



## రైతన్నలకు సబ్సిడీపై ట్రాక్టర్లు పవర్ టిల్లర్లు

**రేపే వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభం**

### వచ్చిన దరఖాస్తులు 5.50 లక్షలు

**తొలిడతలో 1.30 లక్షల మంది ఎంపిక**

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని రైతుకు ఆధునిక సాంకేతికతను చేరువ చేస్తూ రాష్ట్ర సర్కార్ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించేందుకు సిద్ధమైంది. సాగు ఖర్చులు, కూలీల కొరతతో సతమతమవుతున్న అన్నదాతలకు ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రానున్నాయి. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో ఈనెల 9న ఈ పథకాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ఇప్పటికే ఈ పథకం కింద లబ్ది పొందేందుకు 5.50 లక్షల మంది రైతులు దరఖాస్తు చేసుకోగా అందులో 1.30 లక్షల మందిని తొలుత ఎంపిక చేశారు. ఇప్పటికే డీడీలు చెల్లించి నిరీక్షిస్తున్న రైతులకు ఈ దఫాలో ప్రాధాన్యతనిస్తూ పరికరాలను పంపిణీ చేయను న్నారు. వీరికి యంత్రాలకు రాయితీ సౌకర్యం కల్పించనున్నారు. ఇందుకుగాను 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 101.83 కోట్లను విడుదల చేసింది. వ్యవసాయ శాఖ >>2



### ఫోన్ ట్యాపింగ్ కేసులో

## సిట్ దూకుడు

**సిఎం సోదరుడు కొండల్ రెడ్డి సహా నలుగురు బిఆర్ఎస్ ప్రముఖులకు నోటీసులు.. నేడు విచారణ**

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిటీ కొత్వాల్ సజ్జన్నార్ నేతృత్వంలో రెండవ సిట్ దూ కుడు పెంచింది. ఈ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావును రెండు వారాల పాటు విచారించిన సిట్ తాజాగా ఇందులో సంబంధం వున్న రాజకీయ నేతలు, బాధితులను విచారించేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం నాడు సిఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్‌కు చెందిన నలుగురు ప్రముఖులకు నోటీసులు జారీ చేశారు. ఇందులో ఇద్దరిని బుధవారమే విచారణకు పిలవగా అనారోగ్య కా రణాలతో వారు గురువారం వస్తామని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఈ కేసులో గురువారం నాడు తొలిసారిగా ఐదుగురిని సిట్ అ ధికారులు విచారించనున్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఇప్పటి వరకు నలుగురు మాజీ పోలీసు అధికారులను అరెస్టు చేయగా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావును కస్టడీలో వుంచి విచారణ చేశారు. దీంతో పాటు పలువురు బాధితులు, అనుమా నితుల వాంగ్మూలం తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 18వ తేదీన సిట్ అధికారులు సుప్రీం కోర్టుకు ఒక నివేదిక ఇవ్వాల్సి వుండడం తో విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా సోమవారం నాడు బిఆర్ఎస్ ఎంఎల్‌సి నవీన్ రావును పది గంటల పాటు విచారించి వాం గ్మూలం తీసుకోగా ఇందులో వెలుగు చూసిన సమాచారం ఆధారంగా కొందరు బాధితులను విచారించాలని నిర్ణయించారు. ఇదే క్రమంలో >>2

### భారీగా ఐపిఎస్

## అధికారుల బదిలీలు



### ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్‌గా విజయ్**

**శేరిలింగంపల్లి డిసిపిగా సిహెచ్ శ్రీనివాస్**

**చేవెళ్ల జోన్ డిసిపిగా యోగేష్ గౌతమ్**

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీగా ఐఎఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. హైదరాబాద్‌తో పాటు శివార్లలో కలిపి వున్న మూడు పోలీసు కమిషనరేట్ల స్థానంలో నాలుగు కమిషనరేట్ల ను ఏర్పాటు చేసిన సర్కారు తాజాగా ఇందులో కొత్తగా ఏర్పాటైన జోన్‌లకు డిసిపిలను బుధవారం రాత్రి నియమించింది. సిద్దిపేట్ పోలీస్ కమిషనర్‌గా వున్న విజయ్ కుమార్‌ను బదిలీ చేసి హైదరాబాద్‌లో స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్‌గా నియమించారు. ఆయన స్థానంలో ఉత్తర మండల డిసిపిగా వున్న రేష్మీ పెరుమాళ్‌ను బదిలీ చేశారు. సైబరాబాద్‌లో కొత్తగా ఏర్పాటైన శేరిలింగంపల్లి జోన్ డిసిపిగా సిహెచ్ శ్రీనివాస్‌ను నియమించగా, చేవెళ్ల జోన్ డిసిపిగా యోగేష్ గౌతంను నియమించారు. కూకట్‌పల్లి డిసిపిగా రితిరాజ్‌ను బదిలీ చేయగా రాజేంద్రనగర్ డిసిపిగా శ్రీనివాస్‌ను నియమించారు. మల్కాజిగిరి కమిషనేట్ పరిధిలో కొత్తగా ఏర్పాటైన బేగంపేట్ డిసిపిగా రక్షిత మూర్తిని నియమించారు. నగర జాయింట్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న తఫ్సీర్ ఇక్బాల్‌ను బదిలీ చేసి సౌత్ జోన్(శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్, చార్మినార్ జోన్లు) అదనపు కమిషనర్‌గా నియమించారు. నగరంలో డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న ఎన్.స్వేతను బదిలీ చేసినార్త జోన్(జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్స్) జాయింట్ కమిషనర్‌గా నియమించారు. మెడ్చేల్ జోన్ డిసిపిగా ఉన్న ఎన్.కోటీ రెడ్డిని బదిలీ చేసి కుత్బుల్లాపూర్ డిసిపిగా నియమించారు. మహేశ్వరం జోన్ డిసిపిగా ఉన్న కె.నారాయణరెడ్డి బదిలీ చేసి ఫ్యూచర్ సిటీలో డిసిసిగా నియమించారు. బాలానగర్ డిసిపిగా ఉన్న కె.సురేశ్‌కుమార్‌ను ఉప్పల్ జోన్ డిసిపిగా నియించారు. సౌత్ జోన్‌లో ఉన్న కెకె ప్రభాకర్‌ను చార్మినాల్ డిసిపిగా బదిలీ చేశారు. మాదాపూర్ డిసిపిగా ఉన్న రితీరాజ్‌ను బదిలీ చేసి కూకట్‌పల్లి డిసిపిగా నియమించారు. డిసిపి శిల్పవల్లి సెంట్రల్ జోన్ నుంచి ఖైరతాబాద్‌కు బదిలీ అయ్యారు. ట్రాన్స్‌కోలో ఎస్పీగా ఉన్న ఎస్.శ్రీనివాస్ రాజేంద్రనగర్ డిసిపిగా బదిలీ అయ్యారు. సౌత్ వెస్ట్ డిసిపిగా ఉన్న జి.చంద్రమోహన్ గోల్కొండ జోన్‌కు బదిలీ అయ్యారు. రాచకొండలో ఉన్న డిసిపి ఎ.రమణారెడ్డి శంషాబాద్ జోన్‌కు బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ ఎస్పీగా సిహెచ్. సిరిశ శాద్‌నగర్‌కు డిసిపిగా బదిలీ అయ్యారు.

### పోక్సో కేసులో నిందితుడికి

## 20 యేళ్ల జైలు

**బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 7 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని మహిళలు !! పిల్లలపై నేరాల (శివీదిళీవీ) ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి తమన్ రాజ రాజేశ్వరి బుధవారం కీలక తీర్పు వెలువరించారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన చిట్ల పల్లి సతయ్య, తండ్రి రాములు, వయస్సు 47 సంవత్సరాలు, వృత్తి - వ్యవసాయం అనే నిందితుడు, గత ఏడాది మే 23న మైనర్ బాలికపై లైంగిక >>2

### ముగ్గురు మంత్రులున్నా

## యూరియా లేదు

### రైతు కన్నీళ్లకు బాధ్యత ఎవరిది?

### కాంగ్రెస్ హామీలకు కాలం చెల్లింది!

### ఖమ్మంలో కాంగ్రెస్‌పై కెటిఆర్ ఎటాక్



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఖమ్మం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ సభ రాజకీయ వేడి రేపింది. నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అపూర్వ విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. స్వల్ప తేడాతో ఓడిన వారిపట్ల కూడా సంఘీభావం ప్రకటించారు. కాంగ్రెస్ తొండి చర్యల వల్ల, రీకౌంటింగ్ పేరుతో బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడగొట్టారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం కనిపిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నామమాత్రంగా సర్పంచ్‌లు గెలిస్తే, ఈసారి బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని స్పష్టం చేశారు. ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో యూరియా బస్తాలు దొరకడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. >>2

### ఫిబ్రవరి 1నే

## కేంద్ర బడ్జెట్!




### తేదీని మార్చకూడదని కేబినెట్‌కమిటీ నిర్ణయం

**న్యూఢిల్లీ, జనవరి 7:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 28నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు విడతలుగా ఈసమావేశాలు జరుగుతాయి. ఏటా జరిగినట్లుగానే ఈసారి కూడా ఫిబ్రవరి ఒకటవ తేదీ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ప్రవేశపెట్టాలనినిర్ణయించింది. దీనిపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆధ్వర్యంలోని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్‌కమిటీ నిర్ణయం తీసుకోవాలి. ఫిబ్రవరినెల చివరిరోజు బడ్జెట్‌ప్రవేశపెట్టే సాంప్రదాయం నుంచి 2017నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీకి మార్చారు.

ఈ సారి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ తేదీపై ఆసక్తి నెలకొంది. స్టాక్‌మార్కెట్‌సహా ఇతర ఆర్థిక కార్యకలాపాలేవీ కూడా ఆరోజు జరగవు. అయితేఈ తేదీని మార్చకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. 28న ప్రారంభించి ఆరోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థికసర్వే ప్రవేజపెట్టే అవకాశం ఉంది. జనవరి 30,31 తేదీల్లో సెలవులున్నాయి. రెండోదశ సమావేశాలు మార్చి 9 నుంచి ఏప్రిల్ రెండువరకూ జరుగుతాయనిచెపుతున్నారు.

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌నుప్రవేశపెట్టానున్నారు. అత్యధిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా మోరార్జీదేశాయ్‌రికార్డు ఉంది. రెండు దఫాల్లో ఆయన పదిసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు పార్లమెంటు రికార్డు ఉంది.

### ముషీరాబాద్ స్క్రాప్ గోదాంలో

## భారీ అగ్నిప్రమాదం

### భయం గుప్పిట్లో భోలక్‌పూర్, గుల్షన్ నగర్ ప్రజలు



మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్ (చిక్కడపల్లి) జనవరి 7 ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలో భోలక్ పూర్, గుల్షన్ నగర్‌లో బుధవారం రాత్రి ఒక స్క్రాప్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్క్రాప్ గోదాంలో మొదలైన మంటలు వేగంగా పక్కనే ఉన్న ప్లాస్టిక్ , వైట్ల గోదాములకు విస్తరించడంతో ప్రజలు, చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు ఒక్కరి భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న వెంటనే ముషీరాబాద్ ఫైర్ ఆఫీసర్ పి.దత్తు నేతృత్వంలో ఎగిసిపడుతున్న మంటలను తీవ్రంగా కృషి చేసి అదుపులోకి తీసుకువచ్చారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎగిసిపడుతున్న మంటల ఆర్పివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది హైడ్రా సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాగా అగ్నిప్రమాదం వల్ల కలిగే నష్టం అంచనా వేయాల్సి ఉంది. కాగా మంటలు భారీగా ఎగిసిపడుతుండటంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ కమ్మేసింది. పూర్తి వివరాలు, నష్టపరిహారం అంచనా ఇంకా తెలియాల్సి ఉంది. ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లకుండా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## భావోద్వేగాలతో ఆటలొద్దు

**నదీజలాలపై రాజకీయాలు చేయొద్దు**


### వృధా జలాలను సద్వినియోగం చేసుకుందాం..

**రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందాలి**

**నదుల అనుసంధానంతో తెలంగాణకూ లబ్ధి**

**తెలంగాణకు ఏపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి**

2





జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న మెహబూబా ముఫ్తీ

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

>> బుధవారం ఉదయం మొదట కూకట్‌పల్లి బిఆర్ఎస్ ఎంఎల్ఎ మాధవరం కృష్ణారావు తనయుడు సందీప్ రావు, సోమవారం విచారణకు హాజరైన బిఆర్ఎస్ ఎం ఎల్‌సి నవీన్ రావు తండ్రి కొండల్ రావులను మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో సిట్ బృందం ఎదుట విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒకే రోజు ఐదుగురికి నోటీసులు ఇచ్చి ఇద్దరిని విచారణకు రమ్మనడంతో ఒక్కసారిగా వేడి పెరి గింది. వీరిద్దరు వెంటనే వస్తారా...? రారా...? అనే విషయమై ఉత్కంఠ నెలకొంది. ఇదే సమయంలో తాను వయో భారంతో అనారోగ్యంతో బాధ పడుతున్నానని, సిట్ కార్యాలయంలో విచారణకు రాలేనని, అధికారులు తన ఇంటికి వస్తే విచారణకు సహకరిస్తానని ఎంఎల్‌సి నవీన్ రావు తండ్రి కొండల్ రావు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పాటు బుధవారం విచారణకు తాను కూడా రాలేనని గురువారం నాడు హాజరవుతానని ఎంఎల్ఎ మాధవరం కృష్ణారావు తనయుడు సందీప్ రావు సైతం పోలీసులకు సమాచారం అందించారు. వీరి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న పోలీ సులు దీని తరువాత సిఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎలు జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) చిరుమర్తి లిం గయ్య (నకిరేకల్)లకు కూడా నోటీసులు జారీ చేశారు. వీరిని గురువారం నాడు విచారణకు రావాలని కోరారు. కాగా బుధవారం నాడు సిట్ బృందం ఐదుగురికి నోటీసులు జారీ చేయడం వెనుక ఎంఎల్‌సి నవీన్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రధాన కారణంగా తెలుస్తోంది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు లో గురువారం నాడు ఒకే రోజు ఐదుగురిని సిట్ అధికారులు విచారించేందుకు ఏర్పాట్లు చేశారు. వీరిని ఒకేసారి విచారిస్తారా...? లేదా వేరు వేరు గా విచారిస్తారా...? కలిపి విచారిస్తారా...? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ప్రధానికి నెతన్యాహు ఫోన్

>> చర్చించాం. తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని కచ్చితమైన నిర్ణయంతో ఉన్నాం' అని మోడీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఇప్పటికే ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలు, వివిధ అంశాల్లో సహకారం, ప్రగతిపై ఇరు దేశాల ప్రధానులు హర్షం వ్యక్తం చేశారు. రక్షణ, భద్రతా సంబంధాలను మరింత బలోపేతం చేయడం, తీవ్రవాదాన్ని అణచివేయడం వంటి అంశాలపై మాట్లాడారు. అలాగే మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని తాజా పరిస్థితులపై చర్చించారు. శాంతి, స్థిరత్వం కోసం పాటుపడాలని నిర్ణయించారు. గత నెలలోనే నెతన్యాహు.. మోడీకి ఫోన్ చేశారు. గాజాతో కాల్పుల విరమణ అంశంపై చర్చించారు. నెతన్యాహు గత నెలలోనే ఇండియాలో పర్యటించాల్సి ఉంది. అయితే, వివిధ కారణాలతో వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల ప్రధానులు పలు అంశాలపై చర్చించడం ఆసక్తికరంగా మారింది.

## ట్రిలియన్ లీడ్ ఎండిల అరెస్టు

>> కుమార్ ట్రావెల్స్ సంస్థని ర్వాహకుడే కాకుండా రాజకీయ నాయకుడు కూడా. గత అసెంబ్లీ ఎన్నికల్లో బాల్కొండ సెగ్మెంట్ నుంచి ఎంఎల్ఎగా పోటీచేసి ఓడిపోయారు. కొంత కాలంగా జిఎస్‌టి సవ్యంగా చెల్లించక పోవడంతో ఆరంజ్ ట్రావెల్స్‌పై నిఘా వుంచిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు బుధవారం ఉదయం పక్కా గా వ్యవహారించి అన్ని ఆధారాలతో ఆయన కార్యాలయంతో పాటు ఇంటిపై దాడిచేశారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దాడుల సందర్భంగా సునీల్ కుమార్ ఇంటితో పాటు కార్యాలయం లో కీలక పత్రాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు జప్తు చేశారు. అనంతర ం సునీల్ కుమార్‌ను అరెస్టు చేసిన అధికారులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించి, నేరుగా నాంపల్లి కోర్టులో హా జరు పరిచారు. అనంతరం ఆయనను న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండుకు తరలించారు. సునీల్ కుమార్‌తో పాటు ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి చేతన్‌ను కూడా జిఎస్‌టి ఎగవేత కేసులో అరెస్టు చేశారు. దాడుల సందర్భంగా కంపెనీ నుంచి కీలక పత్రాలను జప్తు చేశారు . ఆయనను కూడా రిమాండుకు తరలించారు. వీరిద్దరిపై సిజిఎస్‌టి చట్టం 2027 నిబంధనల కింద కేసులు నమోదు చేశారు. సంఘటితంగా జ రుగుతున్న పన్ను ఎగవేత నేరాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ దాడులు చేబట్టినట్లు డిజిజిఐ హైదరాబాద్ యూనిట్ పేర్కొంది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని ఆ విభాగం తెలిపింది.

## మున్సి 'పోల్స్'

>> ఆదేశం. రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది.

## బైక్, ఆటో ఢీ : ఇద్దరి మృతి

**కౌతాళం రూరల్, జనవరి 07, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని ఎరిగేరి-కౌతాళం రహదారిలోని ఎల్ఎల్‌సీ కాలువ సమీపంలో బుధవారం సాయంత్రం మోటార్‌సైకిల్‌ను ఆటో ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. మరొకరికి గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆటో డ్రైవర్ శేఖర్ ఆటోలో మద్యం బాటిళ్లను లోడు చేసుకుని ఎరిగేరి వైపు వస్తుండగా ఎరిగేరి-కౌతాళం వద్ద తల్లి మహాదేవి, కుమారుడు నాగిరెడ్డి, మనవడు అభిలు ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తల్లి మహాదేవి, కుమారుడు నాగిరెడ్డి ప్రమాద స్థలంలోనే మృతిచెందారు. అభి గాయాలతో బయటపడ్డాడు. ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఆటో నడుపుతున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. కౌతాళం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కౌతాళం పోలీసులు తెలిపారు.

## రైతన్నలకు సబ్సిడీపై ట్రాక్టర్లు

>> అధికారుల వివరాల ప్రకారం ఈ యంత్రీకరణ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేయనున్నాయి. ఇందుకు కేంద్రం వాటాగా 60 శాతం ఇవ్వనుండగా, 40 శాతం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. ఈ పథకం ద్వారా రైతులకు సబ్సిడీకి వ్యవసాయ పనిముట్లు అందించనున్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు గరిష్టంగా వ్యవసాయ పనిముట్లపై 50 శాతం, ఇతర వర్గాలవారు 40 శాతం రాయితీ ఇవ్వనుంది. ఎస్సీ, ఎస్టీ రైతులు యంత్రం ఖరీదులో 50 శాతం వాటాను భరించాలి. మిగిలిన 50 శాతాన్ని ప్రభుత్వం రాయితీగా నేరుగా కంపెనీ ఖాతాలో జమ చేస్తుంది. ఇతర రైతులు యంత్రం ధరలో 60 శాతం వాటాను భరించాల్సి ఉండగా, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో భరిస్తుంది. ఐదు ఎకరాల్లోపు సాగు భూమి ఉన్న చిన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు. 15 రకాల పనిముట్లు సబ్సిడీ జాబితాలో పొందుపర్చారు. ప్రస్తుతం 16 కంపెనీలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆయా కంపెనీల నుంచి కొనుగోలు చేస్తే రైతు వాటా మినహాయించి మిగతాది ప్రభుత్వం కంపెనీల అకౌంట్లోను జమ చేస్తుంది. కాగా రూ.లక్షకు మించి కొనుగోలు చేసిన పరికరాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇవ్వనుంది. అలాగే చిన్న పరికరాలకు ఏఐ ఆధారిత టెలిమాటిక్స్ కిట్‌లను అమర్చుతారు. యంత్రాలు దుర్వినియోగం కాకుండా చేసేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులు ఈ పథకం కోసం తమకు కావలసిన యంత్రం వివరాలతో స్థానిక వ్యవసాయ విస్తరణాధికారికి దరఖాస్తు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఇందులో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏఓలతో కూడిన మండల స్థాయి కమిటీ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా అధికారులకు సిఫార్సు చేస్తుంది. జిల్లా అధికారులు ఆమోద ముద్ర వేయగానే యంత్రాలను సరఫరా చేసే కంపెనీల పేరిట రైతులు తమ వాటా సొమ్మును డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

### వారం - వర్జ్యం

08-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, కృష్ణపక్షం, పూర్వాషాఢ రాత్రి
షష్ఠి పూర్తి
పూర్వఫల్గుణి ప.12.28
వర్జ్యం : రా.8.04-9.44
దు.ఉ.10.23-11.08, 2) మ.2.52-3.37
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. కొత్త పెట్టుబడులు అనుకూలంగా వుంటాయి.

**వృషభం:** భూములకు సంబంధించి వివాదాలు తొలగుతాయి. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** వ్యాపారస్తులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. ఉద్యోగస్తులకు ఇబ్బందులు.

**కర్కాటకం:** రాజకీయ రంగప్రవేశం చేయాలనుకునే మీ ఆలోచనలు ఫలిస్తాయి. క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:** మీకు రావలసిన ప్రయోజనాలను పోరాడి సాధించుకోవలసి వస్తుంది. స్థలాలు కొనుగోలు యత్నాలు.

**కన్య :** ఇతరత్రా విషయాల ప్రభావం వృత్తి, వ్యాపారాలు పైన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోగలుగుతారు.

**తుల :** సహోదర వర్గం వలన చిక్కులు ఏర్పడతాయి. రవాణా వ్యాపారంగాలను సాగిస్తారు. కోర్టు కేసులు వాయిదాపడతాయి.

**వృశ్చికం:** స్వార్థ బుద్ధితో మీతో స్నేహం నటిస్తున్న వారిని గుర్తించి, వారిని దూరంగా ఉంచుతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**ధనస్సు:** కాంట్రాక్టు పనులలో ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరమవుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ముఖ్యులతో చర్చలు, సంఘాలకు భవిష్య కార్యక్రమాలకు సంబంధించిన అంశాలు సున్నితమైన అంశాలతో ముడిపడ్డాయి.

**కుంభం:** విజ్ఞాన సంబంధిత అంశాల వల్ల ఆకర్షితులవుతారు. రహస్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు.

**మీనం :** దాన, ధర్మాలు చేస్తారు. నేటి వృత్తి పనివారికి అనుకూలంగా ఉంటుంది. రాజకీయ పదవియోగం.

-శ్రీమతి ముడుంబ శేషశ్రీ, ఎంఏ, హైదరాబాద్

# ముగ్గురు మంత్రులున్నా యూరియా లేదు

>> యాప్‌లో ఉందంటూ షాపుల్లో లేదని చెబుతున్నారని, యూరియా కార్డు పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శించారు. ఈ దౌర్భాగ్య ప్రభుత్వంతో రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు.
ఏ పని అయినా 30 శాతం కమిషన్ అడుగుతున్న పరిస్థితి నెలకొందని కేటీఆర్ ఆరోపించారు. భూమి సమస్యలకూ, రెవెన్యూ పనులకూ కమిషన్ దందా నడుస్తోందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ కమిషన్ రాజకీయాల్లో మునిగిపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**గ్యారెంటీ కార్డు ఎక్కడ పెట్టాలి?**

గ్యారెంటీ కార్డును భద్రంగా పెట్టుకోమన్న భట్టి విక్రమార్క ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రెండేళ్లలో కాంగ్రెస్ హామీలు ఎక్కడికి పోయాయన్నారు. రెండు దీపావళులు గడిచినా హామీల బాంబులు పేలలేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రికి వ్యవసాయం, నదీ జలాలు, బేసిన్లపై కనీస అవగాహన లేదని కేటీఆర్ అన్నారు. బాక్రానంగల్ ప్రాజెక్ట్ తెలంగాణలో ఉందని చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణకు రూ.72 వేల కోట్ల అప్పు వచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్ పాలన ముగిసే నాటికి మొత్తం అప్పు రూ.3.50 లక్షల కోట్లు మాత్రమేనని, అందులో సమైక్య అప్పు కూడా ఉందన్నారు. 9 ఏళ్లలో కేసీఆర్ చేసిన అప్పు రూ.2.80 లక్షల కోట్లు మాత్రమేనని, అవన్నీ రైతులు, భవిష్యత్ తరాల కోసం పెట్టిన పెట్టుబడులేనన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ నేతల మాదిరిగా దోచుకోలేదని, తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణను దోచుకొని ఢిల్లీకి కప్పం కడుతున్నది కాంగ్రెస్ నేతలేనన్నారు.

**ఢిల్లీకి కప్పం రాజకీయాలు**

రాహుల్ గాంధీకి కప్పం కట్టకపోతే పదవి ఊడుతుందనే భయంతో నెల నెలా ఢిల్లీకి కప్పం కడుతున్నారని ఆరోపించారు. అదాని, అంబానీ, మోడీ కాళ్ల మీద పడుతూ ఈడీ కేసుల మాఫీ కోసం తిరుగుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జనం అనుకుంటే ఏది ఆగదు**

మా కార్పొరేటర్లు పోయినా పార్టీకి నష్టం లేదని, జనం అనుకుంటే ఏదైనా జరుగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 2014లో ఓడిపోయిన తుమ్మల నాగేశ్వరరావుకు కేసీఆర్ మిత్రుడిగా భావించి మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. జిల్లాలో నిజమైన అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు.

**ప్రముఖుల హాజరు**

ఈ సభకు కేటీఆర్‌తో పాటు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



సిక్కు గురువు తేజ్ బహదూర్‌ను అవమానించినందుకు బుధవారం ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న బిజెపి ఎమ్మెల్యేలు

## కెటిఆర్ ర్యాలీలో జగన్ ఫొటోలు
### ఖమ్మంలో రాజకీయ చర్చకు దారి!
### బిఆర్ఎస్ వేదికపై వైసిపి జెండాలు..
### రెండు రాష్ట్రాల స్నేహానికి సంకేతమా?
### 'జగన్‌కు జై - కెటిఆర్‌కు జై' నినాదాలు..
### కూసుమంచి ర్యాలీలో అనూహ్య దృశ్యాలు

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త :** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకులు గూడెంలో నిర్వహించిన ర్యాలీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ర్యాలీలో అనూహ్యంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫొటోలు, వైసీపీ జెండాలు దర్శనమివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వైసీపీకి చెందిన కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని 'జగన్‌కు జై', 'కేటీఆర్‌కు జై' అంటూ నినాదాలు చేయడం స్థానికంగా రాజకీయ చర్చలకు దారి తీసింది. ఈ దృశ్యాలు రెండు పార్టీల మధ్య ఉన్న స్నేహబంధాన్ని మరోసారి గుర్తు చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్-జగన్ మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిన విషయం తెలిసిందే. రాజకీయ అంశాలకే కాకుండా ఎన్నికల వేళల్లో పరస్పర మద్దతు ఉన్నట్టు అప్పట్లో ప్రచారం సాగింది. అదేవిధంగా గతంలో జగన్ జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణలో కేసీఆర్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కూడా ఈ రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. తాజాగా ఖమ్మంలో చోటుచేసుకున్న పరిణామం ఈ స్నేహబంధంపై మరోసారి చర్చను తెరపైకి తెచ్చింది.

## పోక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలు

>> దాడి చేసినట్లు నేరం రుజువుకావడంతో, న్యాయస్థానం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/ జరిమానా విధించింది. అలాగే బాధిత బాలికకు రూ.5,00,000/ (ఐదు లక్షల రూపాయలు) పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో మొత్తం 8 మంది సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా, అప్పటి భూత్పూర్ ఎస్ఐ బాస్కర్ రెడ్డి కేసు నమోదు చేయగా, భూత్పూర్ సీఐ రజిత రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం భూత్పూర్ సీఐగా ఉన్న రామకృష్ణ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్, పీసీ అరవింద్, ఏఎస్ఐ బాలకృష్ణ లు సాక్షులను కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా కేసు విజయవంతంగా ముగియడానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని మరియు న్యాయశాఖ అధికారులను జిల్లా ఎస్పీ డి.జానకి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తప్పవని, మహిళలు బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# భావోద్వేగాలతో ఆటలొద్దు

### నదీజలాలపై రాజకీయాలు చేయొద్దు
### వృథా జలాలను సద్వినియోగం చేసుకుందాం
### రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందాలి..
### నదుల అనుసంధానంతో తెలంగాణకూ లబ్ధి
### ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి

**ఏలూరు /పోలవరం, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును ఏదో ప్రాంతానికి పరిమితమైన ప్రాజెక్టుగా చూడకూడదని... ఈ ప్రాజెక్టు తెలుగు జాతికి నెర్వ్ సెంటర్ లాంటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం సిఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సైట్ మొత్తం పర్యటించారు.. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న టన్నెళ్లను.. డయాఫ్రం వాల్, ఇసిఆర్ఎఫ్ డ్యాం పనులను పరిశీలించారు. ప్రాజెక్టు సైటులో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయోననే అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించిన అనంతరం ముఖ్యమంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు, కాంట్రాక్టు సంస్థకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో వివిధ సూచనలు చేశారు. అనుకున్న సమయానికంటే ముందుగానే పోలవరం నిర్మాణ పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం సిఎం చంద్రబాబు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "వీలైనంత త్వరగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. గతంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తై ఉంటే... రూ.440 కోట్లతోనే నిర్మాణం జరిగేది. ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తి అయ్యేది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు చాలా నష్టం జరిగింది. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కూడా నాటి ప్రభుత్వం దానిని గుర్తించడానికి చాలా సమయం తీసుకుంది. గత ప్రభుత్వ నిరక్ష ్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి ఆరేడేళ్లు జాప్యం అయింది. జాప్యం కావడం వల్ల ఖర్చులు పెరిగాయి. డయాఫ్రం వాల్ నిర్మాణానికి అదనంగా రూ.1000 కోట్ల భారం పడింది. వచ్చే ఫిబ్రవరి 15 నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం మెయిన్ డ్యాం దాదాపు పూర్తి అయింది. ఎంబాంక్‌మెంట్ పనులు ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించాం. ఇక పోలవరం ప్రాజెక్టులో ప్రధాన పనులను అన్నింటినీ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకువస్తాం. వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**పునరావాస పనులకు యాక్షన్ ప్లాన్**

"పునరావాసం, ఆర్ అండ్ ఆర్ పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ పెట్టుకుని... దానికి అనుగుణంగా పనులు చేపడతారు. పునరావాసం కోసం అవసరమైన భూ సేకరణ కూడా త్వరితగతిన చేపట్టాలని సూచించాం. పోలవరం ప్రాజెక్టు కేంద్రంగా అతిపెద్ద ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఏర్పాటు చేయబోతున్నాం. పోలవరం కుడి, ఎడమ కాలువలు... టన్నెళ్ల ద్వారా కనెక్టివిటీ పెంచుతాం. ఎడమ కాలువ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ వరకు పోలవరం నీళ్లను తీసుకెళ్తాం. విశాఖ, అనకాపల్లి జిల్లాలను సస్యశ్యామలం చేస్తాం. అలాగే పోలవరం కాలువల ద్వారా పారే గోదావరి జలాలతో దారి పొడుగునా ఉన్న మైనర్ ఇరిగేషన్, చెక్ డ్యాంలను నింపుతూ వెళ్తాం. ఇక పోలవరం కుడి కాల్వ ద్వారా గోదావరి జలాలను కొల్లేరు వరకు తీసుకెళ్లేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం కేవలం 2 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. 201419 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం 72 శాతం పనులు పూర్తి చేసింది. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం గోదావరిలో ముంచేసింది... నిద్రలేని రాత్రులు గడిపా. అంతగా పోలవరం ప్రాజెక్టు నా మనస్సుకు దగ్గరగా ఉంది. పట్టిసీమ ప్రాజెక్టుపై విమర్శలు చేశారు. పట్టిసీమ లేకుంటే రాయలసీమకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. నాటి ప్రభుత్వంలో పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేయగలిగాం. కృష్ణా డెల్టాకు నీరు అందించగలిగాం. గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకు తీసుకువెళ్లాం. అక్కడ నీటిని పొదుపు చేసి సీమకు కృష్ణా జలాలు వెళ్లేలా చేశాం. దీని వల్ల రాయలసీమకు నీటిని తరలించడం సాధ్యమైంది. రాయలసీమలో రిజర్వాయర్లు అన్నింటినీ నింపాం. ఉద్యాన రంగం అభివృద్ధి చెందుతోంది. పోలవరం పూర్తి కావాలి... నదులు అనుసంధానం చేయాలి... కరువు రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి... ఇది నా కల." అని సిఎం వివరించారు.

**ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు తగదు**

"2014-19 మధ్య కాలంలో ఇరిగేషన్ కోసం రూ.65 వేల కోట్లు ఖర్చు పెట్టాం... వైసిపి కేవలం రూ. 12 వేల కోట్లు ఖర్చుపెట్టింది. రాయలసీమలో 2014-19 మధ్య కాలంలో రూ.12 వేల కోట్లు ఖర్చుపెట్టాం... వాళ్లు కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నారని ప్రతిపక్షంలో ఉండగా తాను పర్యటనలు చేస్తుంటే... నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం నలుమూలలకు నీటిని అందించేలా ప్రణాళిక చేసుకోవచ్చు. సమర్థ నీటి నిర్వహణతో 368 టిఎంసిల నీళ్లు రాయలసీమ రిజర్వాయర్లల్లో ఉన్నాయి... చాలా సంతోషంగా ఉంది. ఒక పంటకు నీళ్లవ్వలేని నెల్లూరు జిల్లాలో రెండు పంటలకు నీరు ఇచ్చే పరిస్థితి వచ్చింది. రెండు రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు. తెలంగాణలో దేవాదుల, కల్వకుర్తి, మాధవరెడ్డి లిఫ్ట్ స్టార్ట్ చేశాను. కృష్ణా డెల్టా ఆధునీకరణతో 20 టిఎంసిల నీటిని పొదుపు చేసి... బీమా లిఫ్ట్ పూర్తి చేశాం. ఆర్డీఎస్‌కు నీళ్లు రాకపోతే... జూరాల నుంచి లింక్ కెనాల్ ద్వారా మహబూబ్ నగర్ జిల్లాలో 40 వేల ఎకరాలకు నీళ్లందించాం. గోదావరి పైనా తెలంగాణలో అలీసాగర్, గుత్ప ప్రాజెక్టులు చేపట్టాం. హైదరాబాద్ నగరానికి సాగర్ జలాలు అందించాం. తెలుగుజాతి కోసం హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశాం. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి... దేవాదుల ప్రాజెక్టు విస్తరించుకుంటే ఇబ్బంది లేదు. పోలవరం నీళ్లను మేం వాడుకుంటే అభ్యంతరం వ్యక్తం చేయడం సబబేనా..? పోలవరం నీళ్లను వినియోగించుకుని కృష్ణా జలాలను పొదుపు చేసుకుంటున్నాం. ఈ పొదుపు చేసిన నీటిని సీమకు మళ్లిస్తున్నాం... అన్నీ కలిసి వస్తే... అవసరమైతే తెలంగాణ కూడా నీళ్లు ఇవ్వవచ్చు." అని చంద్రబాబు వెల్లడించారు.

**అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమవుతుందా...?**

"రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుపై కొందరు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఓ అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందా.? రూ.3825 కోట్లను రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు మంజూరు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజక్టు పనులను ప్రారంభించారు. సరైన అనుమతులు లేకుండా పనులు ప్రారంభించారని జరిమానా కూడా పడింది. ఆ పనులను ఆపేయాలని ఎన్జీటీ ఆదేశించింది. రూ.900 కోట్లు కాంట్రాక్టరుకు చెల్లించారు. అనుమతుల్లేని ప్రాజెక్టులు మొదలు పెట్టి రూ.2500 కోట్లు చెల్లింపులు జరిపారు. విచ్చలవిడిగా, అడ్డగోలుగా పనులు చేశారు. మచ్చుమర్రి ప్రాజెక్టు ద్వారా సీమకు నీటిని తరలించే అవకాశం ఉన్నా... 34 టిఎంసిల నీటిని తరలిస్తామంటూ మరో ప్రాజెక్టు చేపట్టారు. వ్యవస్థలను ట్రాక్‌లో పెట్టే చేస్తే బురద జల్లుతున్నారు. హంద్రీ-నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చాం... కుప్పం వరకు నీళ్లు పారించాం. సీమలో ప్రాజెక్టులన్నింటికీ నీళ్లతో నింపాం. ఎప్పుడూ నీళ్లు చేరని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ కూ నీళ్లను పంపించాం. నాపై బురద జల్లితే..వారికే నష్టం. దేశంలో నదుల అనుసంధానం జరగాలనేది నా కోరిక. సముద్రంలోకి వృధాగా పోయే నీళ్లను వాడుకోగలిగితే.. మేలు జరుగుతుంది. తెలంగాణలో వరదలు వస్తే ఎపిని ముంచెత్తుతాయి. సముద్రంలోకి పోయే నీళ్లను వినియోగించుకుంటే ఆటో పైలెట్ విధానంలో అభివృద్ధి జరుగుతుంది. నా రాజకీయ జీవితంలో చాలా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి.. పూర్తి చేశాను.

## మైనర్లతో బూతు కంటెంట్ల వీడియోల తయారీ
### వైజాగ్‌కు చెందిన యూట్యూబర్ సత్యమూర్తి అరెస్టు


సత్యమూర్తి (ఫైల్)

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** యూట్యూబ్‌లో వ్యూస్ కోసం కొందరు యూ ట్యూబర్లు బరి తెగిస్తుండడంపై సైబర్ క్రైం పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే అశ్లీల కంటెంట్లను వీడియోలుగా మార్చి యూ ట్యూబ్‌లలో అప్‌లోడ్ చేస్తున్న కొందరు యూట్యూబర్లను అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు తాజాగా వైజాగ్‌కు చెందిన మరో యూట్యూబర్ కంబేటి సత్యమూర్తిని అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సి టీ సైబర్ క్రైం డిసిపి అరవింద్ బాబు బుధవారం మీడియాకు వెల్లడించారు. వైజాగ్‌లోని విశాలాక్షి నగర్‌కు చెందిన సత్యమూర్తి (39) వైరల్ హబ్ అనే యూ ట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నాడు. ఇతను తాను ఏర్పాటు చేసిన యూ ట్యూబ్ పాపులర్ అయ్యేందుకు 14 ఏళ్ల నుంచి 17 ఏళ్ల బాల బాలికలతో బూతు మాటాలు మాట్లాడుతూ వారి చేత అశ్లీల పదాలతో మాట్లాడిస్తున్నాడు. వారి శరీరాకృతి గురించి అసభ్యంగా మాట్లాడుతూ వారి చేత లైంగిక దాడుల గురించి, లైంగిక వేధింపుల గురించి మాట్లాడించి. అసభ్యంగా ప్రవర్తిస్తూ వీడియోలు తయారు చేస్తూ యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తున్నాడు. దీనివల్ల ఇతని యూ ట్యూబ్ ఛానల్‌కు వ్యూవర్స్ బాగానే రావడం జరుగుతోంది. అయితే ఇలాంటి కంటెంట్లు సమాజంపై చెడు ప్రభావం చూపుతుండడంతో దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. అనంతరం యూ ట్యూబర్ సత్యమూర్తిని బుధవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ తరహా వ్యవహారాలు చేసే యూ ట్యూబర్లు తమ వైఖరి మార్చుకోవాలని సైబర్ క్రైం డిసిపి అ రవింద్ బాబు కోరారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

## చిరంజీవి, ప్రభాస్ సినిమాలకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** మెగాస్టార్ చిరంజీవి, రెబల్‌స్టార్ ప్రభాస్ సినిమాలకు హైకోర్టులో ఊరట లభించింది. దీంతో ఈ ఇరువురు నటించిన వేర్వేరు సినిమాలు మనశంకర వరప్రసాద్ గారు, రాజాసాబ్ చిత్రాలకు సంబంధించి బుధవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. టికెట్ ధరలు పెంచకుండా, అదనపు షోలు కల్పించకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ తాజాగా మన శంకర వరప్రసాద్ గారు, రాజాసాబ్ చిత్ర నిర్మాతలు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. బుధవారం విచారణకు స్వీకరించిన ధర్మాసనం సింగిల్ బెంచ్ తీర్పును గేమ్ ఛేంజర్, పుష్ప-2, ఒజి, అఖండ-2 చిత్రాలకు మాత్రమే పరిమితం చేసినట్లు స్పష్టం చేసింది. చిరంజీవి, ప్రభాస్ చిత్రాలకు ఆ ఉత్తర్వులు వర్తించవని పేర్కొంది. దీంతో నిర్మాతలు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా ప్రభాస్ నటించిన రాజాసాబ్ చిత్రం ఈ నెల 9న, చిరంజీవి నటించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమా ఈ నెల 12న విడుదలై ప్రేక్షకుల ముందుకు రానుంది.

## భూగర్భ విద్యుత్తు కేబుల్ పనులకు ఆర్ఇసి రూ.4 వేల కోట్ల రుణం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ విద్యుత్తు కేబుల్ పనులు త్వరలో ప్రారంభించనున్నారు. ఈ పనులకు అవసరమైన నిధులకు తాజాగా గ్రీన్ సిగ్నల్ లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిమిత్తం కేబుల్ విస్తరణ పనుల నిమిత్తం అయ్యే వ్యయానికి సంబంధించి రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) 4 వేల కోట్ల రూపాయల మేర రుణం ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేసింది. తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణంగా ఈ సొమ్మును అందజేయడానికి రాష్ట్ర విద్యుత్తు శాఖకు అంగీకారాన్ని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేబుల్ నెట్‌వర్క్‌పై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సైతం తుది దశకు చేరుకుంది. దీనికి సంబంధించి రాష్ట్ర విద్యుత్ శాఖ త్వరలో టెండర్లను ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. బిడ్లు దాఖలైన తదుపరి టెండర్లను ఎంపిక చేసి 3 నెలల్లో పనులను ప్రారంభించనుంది. ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ కేబుల్ వేయడానికి విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, గోల్కొండ విద్యుత్తు జోన్లుగా పనులను చేపట్టనుంది. కేబుల్ విస్తరణ కేవలం జీహెచ్ఎంసీకే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలు, పట్టణాలకు కూడా విస్తరింప చేయనుంది.

## పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవి బెయిల్ పిటిషన్ డిస్మిస్


ఐ బొమ్మ రవి(ఫైల్)

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** పైరసీ కేటుగాడు ఐ బొమ్మ, బప్పం టివి నిర్వాహకుడు ఇమంది రవి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి కోర్టు బు ధవారం డిస్మిస్ చేసింది. రవిపై నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని అతని తరపున దాఖలైన పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో సుధీర్ఘంగా విచార ణ జరిగింది. తన క్లయింట్ అమాయకుడని రవి తరపున వాదించిన న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇప్పటికే రెండు నెలల పాటు జైల్లో వున్నందు న వెంటనే బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది కోరారు. రవి తరపున వాదించిన న్యాయవాది వాదనలతో పోలీసు తరపు న్యాయవాది తీవ్రం గా విభేధించారు. రవి సాధారణ నేరగాడు కాదని, కేవలం సిని పైరసీయే కాకుండా ఓటిటి కంటెంట్లను పైరసీ చేసినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. రవి భారత్‌లో నేరాలు చేసి కోట్ల రూపాయలు గడించి, ఈ డబ్బులతో విదేశీ పౌరసత్వం పొందాడ ని, ఈ తరుణంలో అతనికి బెయిల్ ఇస్తే వెంట నే విదేశాలకు పారిపోయి పత్తా లేకుం డా పోతాడని ఆయన వాదించారు. పైరసీ నేరాలు కాకుండా ఇతరుల సర్టిఫికేట్లు దొంగిలించి వాటి సహాయంతో వారి పేర్లతో ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లను రవి పొందాడని, వీటిని ఉపయోగించి విదేశాల్లో పైరసీ నేర సామ్రాజ్యాన్ని విస్తరించాడని, ఇవన్నీ పెద్ద నేరాలని పోలీసు తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. గోల్‌మాల్ దందాతో రవి సంపాదించిన కోట్లాది రూపాయల్లో తన సోదరికి 80 లక్షల రూపాయల వరకు ఇచ్చి నట్లు తేలిందని, అతను 13 కోట్ల రూపాయలు ఆర్జించగా మూడు కోట్ల రూపాయలు బ్యాంకుల్లో వుండగా జప్తు చేశామని తెలిపారు. అతనికి స్థిర చరాస్తులు కూడా వున్నాయని ఆయన వెల్లడిం చారు. కేసు విచారణ దశలో వుందని, ఈ తరు ణంలో బెయిల్ ఇవ్వడం సరైంది కాదని ఆయన వాదించగా బెయిల్ పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మిస్ చేశారు.

## సిఎం కప్-2025 పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి
### 17 నుంచి 44 రకాల క్రీడల్లో శాట్స్ పోటీల నిర్వహణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ నెలలో జరగనున్న క్రీడా పోటీలకు సంబంధించి సిఎం కప్-2025 2వ ఎడిషన్ 2025 పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ క్రీడాపోటీలకు సంబంధించి అవగాహన కల్పించడానికి ఈ నెల 8వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు పది రోజుల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది.ఆ తర్వాత ఈ నెల 17 వ తేదీ నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వ తేదీ వరకు వరకు మండల స్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో శాట్స్ పోటీలను నిర్వహించనుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్,, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఎస్ఏటిజి ఎండీ సోనీబాల పాల్గొన్నారు.

## రైతు రుణ మాఫీ వివరాలివ్వండి
### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు పంట రుణాల మాఫీకి సంబంధించి హైకోర్టులో కేసు నమోదైంది. రుణ మాఫీ అమలు చేసిన వివరాలను నివేదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీచేసింది. రేషన్‌కార్డు లేకున్నా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ తనకు రైతు రుణ మాఫీ వర్తింపజేయలేదని పేర్కొంటూ రాష్ట్రంలోని జంగారెడ్డిపల్లె గ్రామస్తుడు బద్దం నర్సింహారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ టీ మాధవీదేవి ధర్మాసనం వ్యవసాయ, సహకార శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్, భువనగిరి జిల్లా వ్యవసాయశాఖాధికారి, జిల్లా కలెక్టర్‌తోపాటు కెనరా బ్యాంక్ అరూర్ బ్రాంచ్ మేనేజర్‌లకు నోటీసులిచ్చారు. బ్యాంకు నుంచి వ్యవసాయ రుణంగా రూ.1.5 లక్షలు తీసుకున్నానని, వడ్డీతో కలిపి రూ.1.56 లక్షలు అయ్యిందని, అయినప్పటికీ మాఫీ చేయలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేదని చెప్పారు. కుటుంబసభ్యుల వివరాలు నిర్ధారణ కాలేదని చెప్పి రుణ మాఫీ అమలు చేయడం లేదని అధికారులు చెప్తున్నారని పేర్కొన్నారు. దీనిపై వాదనలు విన్న ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీచేస్తూ, విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## డోనాల్డ్ ట్రంప్ బెదరింపులు సామ్రాజ్యవాద అహంకారానికి పరాకాష్ట: సిపిఐ నేత నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** క్యూబాపై అమెరికా బెదిరింపులకు వ్యతిరేకంగా ప్రకటన డోనాల్డ్ ట్రంప్ క్యూబాపై చేస్తున్న బెదిరింపులు సామ్రాజ్యవాద అహంకారానికి పరాకాష్ట అని సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ బుధవారం సాయంత్రం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 300 సంవత్సరాలకు పైగా ఎన్నో శక్తివంతమైన పాలకులు క్యూబాను కబళించేందుకు ప్రయత్నించారు - ఎవ్వరూ విజయం సాధించలేకపోయారు. చిన్న దేశంగా ఉన్న రోజుల్లోనే వలస పాలకులు క్యూబాను వశపరచలేకపోయారు అని ఆయన వెల్లడించారు. ఫీడల్ కాస్ట్రో వంటి నాయకుల నేతృత్వంలో క్యూబా అమెరికా దాడులను తిప్పికొట్టి, నేడు విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధిలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు క్యూబాను బెదిరించడం అంటే మంటల్లో తల పెట్టినట్లే, అది బెదిరించే వారికే ప్రమాదం అన్నారు. ట్రంప్ దౌర్జన్యం క్యూబాతోనే ఆగడం లేదు. సార్వభౌమ దేశాలను బెదిరించడం, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చడం, అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను ప్రపంచంపై రుద్దడం ఇది ప్రజాస్వామ్యం కాదు అని పేర్కొన్నారు. గ్లోబల్ రౌడీయిజం. వెనుజులా వంటి దేశాలు తమ సహజ వనరుల కారణంగా లక్ష్యంగా మారాయి. నేడు వెనిజులాలో చమురు కోసం అమెరికా కంపెనీలను పంపిస్తున్నారు. ప్రపంచం ఎందుకు అమెరికా కార్పొరేట్ లోభానికి లోబడి ఉండాలి?అని ప్రశ్నించారు.

## 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి
### లేదంటే కాంగ్రెస్‌కు ఇవే చివరి ఎన్నికలు: ఎంపి ఆర్.కృష్ణయ్య


అభివాదం చేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, మధుసూదనాచారి, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, దేవయ్య తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 7, ప్రభాతవార్త:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే జెడ్‌పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీకి ఇవే చివరి ఎన్నికలవుతాయని రాజ్యసభ సభ్యుడు, రాష్ట్ర బిసి జెఎసి చైర్మన్ ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఇందుకు యావత్ బిసి సమాజం, బిసి సంఘాలు, కుల సంఘాలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిల రిజర్వేషన్‌లే కాకుండా ఆనేక సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దీంతో బిసిలు తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్ధానాలు చేసి తీరని అన్యాయం, ద్రోహం, దగా, మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించక పోగా ఉన్న 23 శాతం రిజర్వేషన్‌లను 15 శాతంకు తగ్గించిందని ఆరోపించారు. కాగా బిసి లంతా ప్రతిష్టాత్మకంగా ఎన్నికలను తీసుకుని 52 శాతానికిపైగా సీట్లు సాధించడం జరిగిందన్నా రు. 64సార్లు ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి బిసిల గురించి ఒక్కసారి కూడా ప్రధాన మంత్రిని కలువలేదని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లలేక పోయారని, ప్రభుత్వం జారీ చేసిన జివో చట్ట బద్ధంగా, న్యాయంగా ఉందని సీనియర్ అడ్వ కేట్లతో కోర్టులో కేసును వాదించాలని, అప్పటికి కాకపోతే రాజ్యాంగ సవరణ కోసం పోరాడాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ప్రసంగిస్తూ ప్రభుత్వానికి మనసు, మాన వత్వం లేదని, రెండేళ్ల నుంచి ప్రజలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉందని, చలనం లేదని, సిఎంని అంకుశంతో పొడిస్తేగాని చలనం రాదని ధ్వజమె త్తారు. ప్రభుత్వానికి చెవులు, కళ్లు లేవని దీంతో రైతులు రోడ్డెక్కుతున్నారని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్, నాయకులు దేవయ్య, నీల వెంకటేశ్, అనంతయ్య, పగిళ్ల సతీష్, నిఖిల్, సతీష్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) విభాగం

ఫారం-C
ప్రకటన
(10ఎ మినిహాయింపు ఇవ్వబడినదాని చట్టం యొక్క సెక్షన్ 11 క్రింద)
(6/12 నిబంధన చూడండి)

కలెక్టరు కార్యాలయం ఫైల్ నెం: G2/3036/2025 తేది: 07.01.2026
RDO కార్యాలయం ఫైల్ నెం: I/5528/2025 తేది: 06.01.2026
గెజిట్ నెం. 11 తేది: 07.01.2026

ఇదిఇలా ఉండగా రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం యొక్క మాచనపల్లి గ్రామంలోని భూమి 18.2650 యొక్క మొత్తం ప్రజాప్రయోజనం నిమిత్తం 81 కిమీ యొక్క పొడవు కొరకు NH-167N పై బద్వేలు నుండి నాచారం దగ్గర ఔటర్ రింగ్ రోడ్ (ORR) నుండి రేడియల్ రోడ్-2 యొక్క నిర్మాణానికి ప్రజా ప్రయోజనం కొరకు అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ వారు భావించారు.
అందువలన పైన పేర్కొనబడిన ప్రాజెక్ట్ కొరకు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం యొక్క మాచనపల్లి గ్రామంలోనిన ప్రామాణిక కొలత యొక్క ఎక. 18.2650 గుంటలు ఎక్కువ లేదా తక్కువ కొలత భూమి ఫేజ్-I నుండి CH: 0+000 TO CH: 25+000 కొరకు సేకరణ ప్లాన్ ప్రకటించబడింది. సేకరణ కొరకు ప్రతిపాదించబడిన దాని సవివర వివరణ ఈ క్రింద విధంగా ఉంది.

షెడ్యూలు
మాచనపల్లి గ్రామం — షాబాద్ మండలము — రంగారెడ్డి జిల్లా

| క్ర. సం. | సర్వే నెం. | టైటిల్ యొక్క రకం | భూమి యొక్క రకం | సేకరణ క్రింద ఏరియా (ఎకరల్లో) | ఆసక్తి గల వ్యక్తి యొక్క పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు రకం | సంఖ్య | నిర్మాణములు రకం | ప్లింత్ ఏరియా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 176 | పట్టా | మెట్ట | 0.275 | 1. పొన్న వెంకటరెడ్డి తండ్రి : రాం రెడ్డి 2. పొన్నం నారాయణ రెడ్డి తండ్రి : మల్లారెడ్డి 3. పి.శేఖర్ రెడ్డి తండ్రి: మల్లారెడ్డి 4. పెండ్యల హరినాథ్‌బాబు తండ్రి: పి.రామారావు 5. కేసిరెడ్డి రాజా శేఖర్ రెడ్డి తండ్రి: ఉపేందర్‌రెడ్డి కేసిరెడ్డి 6. పొన్న జంగారెడ్డి తండ్రి: పొన్న బుచ్చిరెడ్డి 7. పొన్న సరిత తండ్రి: పొన్న జంగారెడ్డి 8. M/s శాంతి దేవన కుటీర్ ప్రైవేట్ లిమిటెడ్, | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | | | - | - |
| 2 | 177 | పట్టా | మెట్ట | 2.38 | 1. పొన్న నారాయణరెడ్డి తండ్రి : మల్లారెడ్డి 2. పి. శేఖర్‌రెడ్డి తండ్రి : మల్లారెడ్డి 3. పెండ్యాల శ్రీలక్ష్మి భర్త: పెండ్యాల హరినాథ్‌బాబు 4. పెండ్యల హరినాథ్‌బాబు తండ్రి: పి. రామారావు 5. కేసిరెడ్డి రాజా శేఖర్ రెడ్డి తండ్రి: ఉపేందర్‌రెడ్డి కేసిరెడ్డి 6. పొన్న జంగారెడ్డి తండ్రి: పొన్న బుచ్చిరెడ్డి 7. పొన్న సరిత భర్త: పొన్న జంగారెడ్డి 8. M/s శాంతి దేవన కుటీర్ ప్రైవేట్ లిమిటెడ్, | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 3 | 178 | పట్టా | మెట్ట | 2.075 | 1. పెండ్యాల శ్రీలక్ష్మి భర్త: పెండ్యాల హరినాథ్‌బాబు 2. కేసిరెడ్డి రాజ శేఖర్ రెడ్డి తండ్రి: ఉపేందర్‌రెడ్డి కేసిరెడ్డి | ఇతరులు | ఇతరులు | ఇతరులు | ఇతరులు | - | - | - | - |
| 4 | 179 | పట్టా | మెట్ట | 1.13 | 1. పెంటయ్య మేకల తండ్రి : సాదయ్య 2. మేకల శ్రీశైలం తండ్రి : సాదయ్య 3. చంద్రయ్య మేకల తండ్రి : పెంటయ్య 4. సత్తయ్య మేకల తండ్రి: పెంటయ్య 5. మేకల జంగయ్య తండ్రి: లక్ష్మయ్య 6. మేకల హనుమయ్య తండ్రి: పెద్దమల్లయ్య 7. మేకల ముత్యాలు తండ్రి: లక్ష్మయ్య 8. అముతల్ మైమోన బేగ్ తండ్రి: మీర్జా హమీద్ అలీబేగ్ 9. దేవానోష్ బి.త్రివేది తండ్రి: బాలకృష్ణ బి.త్రివేది 10. బాలసుబ్రమణ్యన్ గురుమూర్తి తండ్రి: ఎం.గురుమూర్తి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 5 | 181 | పట్టా | మెట్ట | 5.01 | 1. కొండురు బిక్షపతి తండ్రి : హనుమయ్య 2. పెండ్యాల హరినాథ్ బాబు తండ్రి: పి.రామారావు 3. సుమన్లతాగర్వాల్ తండ్రి: సునీల్ కుమార్ అగర్వాల్ 4. రాఘల మహేష్ తండ్రి: యాదయ్య 5. M/s శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 6 | 182 | పట్టా | మెట్ట | 0.015 | 1. పెండ్యాల హరినాథ్ బాబు తండ్రి: పి.రామారావు 2. శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ | ఇతరులు | ఇతరులు | ఇతరులు | ఇతరులు | - | - | - | - |
| 7 | 189 | పట్టా | మెట్ట | 0.005 | 1. పుష్ప భర్త: మహేందర్ 2. ముద్దెం అంజిరెడ్డి తండ్రి: గోపిరెడ్డి 3. రాళ్లగూడెం సిద్దులరెడ్డి తండ్రి: పెంటరెడ్డి 4. పెండ్యాల శ్రీలక్ష్మి భర్త: పెండ్యాల హరినాథ్‌బాబు 5. బూసా అనిల్ కుమార్ తండ్రి: బూసా కొమురయ్య 6. సాలకం రేణుక భర్త: డి.రామకృష్ణారావు 7. శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 8. బొలిశెట్టి పూర్ణచంద్ర శేఖర్ తండ్రి: బొలిశెట్టి నరసింహారావు | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 8 | 190 | పట్టా | మెట్ట | 5.095 | 1. కృష్ణయ్య ఇమిడి తండ్రి : వీరయ్య 2. ఇమిడి లింగం తండ్రి: వీరయ్య 3. మెముల ప్రమీల భర్త: సత్తిరెడ్డి 4. ముద్దం సత్యనారాయణ రెడ్డి తండ్రి: జంగారెడ్డి 5. ముద్దం అంజిరెడ్డి తండ్రి: లేట్ ముద్దం జంగారెడ్డి 6. మల్‌రెడ్డి నర్సింహారెడ్డి తండ్రి: గోపిరెడ్డి 7. మెముల జగన్‌మోహన్ రెడ్డి తండ్రి: సంజీవరెడ్డి 8. మెముల సుధాకర్‌రెడ్డి తండ్రి: సంజీవరెడ్డి 9. ముద్దం సంజీవరెడ్డి తండ్రి: జంగారెడ్డి 10. ముద్దం సత్యనారాయణ రెడ్డి తండ్రి: జంగారెడ్డి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 9 | 192 | పట్టా | మెట్ట | 0.02 | 1. మెముల ప్రమీల భర్త: సత్తిరెడ్డి 2. నాగిరిగూడెం శోభ భర్త: పాండురంగారెడ్డి 3. ముద్దం సత్యనారాయణ రెడ్డి తండ్రి: జంగారెడ్డి 4. ముద్దం అంజిరెడ్డి తండ్రి: లేట్ ముద్దం జంగారెడ్డి 5. మల్‌రెడ్డి నర్సింహారెడ్డి తండ్రి: గోపిరెడ్డి 6. మెముల జగన్‌మోహన్ రెడ్డి తండ్రి: సంజీవరెడ్డి 7. మెముల సుధాకర్‌రెడ్డి తండ్రి: సంజీవరెడ్డి 8. ముద్దం సంజీవరెడ్డి తండ్రి: జంగారెడ్డి 9. ముద్దం మల్లారెడ్డి తండ్రి: జంగారెడ్డి 10. ముదుగొండ మదన్‌మోహన్ తండ్రి: విద్యాసాగర్ 11. ముద్దెము సత్యనారాయణ తండ్రి: జంగారెడ్డి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 10 | 194 | పట్టా | మెట్ట | 0.02 | 1. మెముల ప్రమీల భర్త: సత్తిరెడ్డి 2. మెముల సత్తిరెడ్డి తండ్రి: రంగారెడ్డి 3. నాగిరిగూడెం శోభ భర్త: పాండురంగారెడ్డి 4. ముద్దం అంజిరెడ్డి తండ్రి: లేట్ ముద్దంజంగారెడ్డి 5. మల్‌రెడ్డి నర్సింహారెడ్డి తండ్రి: గోపిరెడ్డి 6. మెముల జగన్‌మోహన్ రెడ్డి తండ్రి: సంజీవరెడ్డి 7. మెముల సుధాకర్‌రెడ్డి తండ్రి: సంజీవరెడ్డి 8. ముద్దం సత్యనారాయణ రెడ్డి తండ్రి: జంగారెడ్డి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | ఇతరుల భూమి | - | - | - | - |
| 11 | 188 | పట్టా | మెట్ట | 1.04 | 1. శ్రీనిధి రియల్ లివింగ్ ఎల్ఎల్‌పి 2. శ్రీనిధి ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ | ఇతరులు | ఇతరులు | ఇతరులు | ఇతరులు | - | - | - | - |
| | | | మొత్తం | 18.2650 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం, 2016 (తెలంగాణ సవరణ) (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహారం హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం, 2013 (సెంట్రల్ యాక్ట్ నం.30/2013)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహార హక్కు యొక్క సెక్షన్-11 (1) యొక్క ఏర్పాట్ల క్రింద దీనికి సంబంధించిన వారందరికీ ఈ నోటిఫికేషన్ ఇవ్వబడినది.
భూమి ప్లాన్స్ జిల్లా కలెక్టర్ & రంగారెడ్డి జిల్లా వారి కార్యాలయంలో ఏదైనా పని రోజున కార్యాలయ వేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో నిర్దిష్టపరచిన మరియు ఏర్పాటు చేసిన విధంగా తమ పనిని తగిన విధంగా నిర్వర్తించుట కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు & సబ్-సాయిల్ లోనికి బోరు వేయుట లేదా త్రవ్వుట, ఏదైనా ఎత్తు వల్లాలు సరిచేయుట, భూమి సర్వే మరియు దానిలోనికి ప్రవేశించుటకు చేవెళ్ల డివిజన్ రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి మరియు వారి సిబ్బందికి అనగా ఆధీకృత అధికారులకు తెలంగాణ ప్రభుత్వం/కలెక్టరు కు అప్రాప్రియేట్ వారు తగిన అధికారాలను ఇచ్చి ఉన్నారు.
చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద, స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్, GHMC, యొక్క ముందస్తు ఆమోదం లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏదైనా చిక్కులను సృష్టించుటు లేదా భూమి లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు వగైరాలను కారణమగుట లేదా ఏదైనా లావాదేవీలను ఏ వ్యక్తి చేయరాదు.
స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్/అధీకృత అధికారి సమక్షమునను సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 (అరవై రోజులు)లోగా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంటు కొరకు ప్రభావిత/ఆసక్తి గల వ్యక్తులనుండి ఏదైనా క్లెయిములు మరియు ఏదైనా భూమి విషయంలో అభ్యంతరాలను ఫైల్ చేయవచ్చును.

సం/-. తహసీల్దార్ షాబాద్ మండలం | సం/-. LAO-CO-RDO చేవెళ్ళ-డివిజన్ | సం/-.అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)రంగారెడ్డి జిల్లా | సం/-.కలెక్టర్ రంగారెడ్డి జిల్లా

DIPR RO.NO: 1003/LA/PP/Advt/Agency/2025-26



తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (LA) విభాగం

ఫారం C
ప్రకటన
(సెక్షన్ 11 ప్రకారం, ఇక్కడ 10ఎ మినహాయింపు ఇవ్వబడింది) (నియమం 6/12 చూడండి)
[తెలం]గాణ ప్రభుత్వం రెవెన్యూ (ఎల్ఏ) శాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, షాద్‌నగర్ డివిజన్, రంగారెడ్డి జిల్లా

[illegible]2109/2025 తేది: 28.11.2025

[రంగారెడ్డి] జిల్లా, కొందుర్గ్ మండలం, చుక్కమెట్ గ్రామంలో జాతీయ రహదారి 167ఎన్‌పై చైన్[illegible] నుండి చైన్ 81+100 వరకు బద్వేల్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుండి నాచారం [రేడియ]ల్ రోడ్డు నెం. 2 నిర్మాణానికి భూసేకరణ అనే ప్రజా ప్రయోజనం కోసం మొత్తం ఎ.8.527 [భూ]మి అవసరమని తెలంగాణ ప్రభుత్వానికి/రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అన్పించినందున,
[ఈ] ప్రాజెక్టు కోసం రంగారెడ్డి జిల్లా, కొందుర్గ్ మండలం, చుక్కమెట్ గ్రామంలో సుమారుగా ఎ.8.527 [లే]దా 3.450 హెక్టార్ల ప్రామాణిక కొలత గల భూమిని సేకరించడానికి ప్రతిపాదించబడినట్లు దీని [ద్వారా ప్రకట]జేయడమైనది, దాని వివరణాత్మక వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

షెడ్యూల్
రంగారెడ్డి — మండలం : కొందుర్గ్ — గ్రామం : చుక్కామెట్

| [illegible] | [illegible] | టైటిల్ రకం | భూమి రకం | సేకరణ క్రింద ఏరియా (ఎక గుంటల్లో) | ఆసక్తిగల వ్యక్తి యొక్క పేరు & చిరునామా | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు రకం | సం.లు | నిర్మాణాలు నిర్మాణ | ప్లింత్ ఏరియా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పట్టా | మెట్టా/ | 4.075 | కనక మామిడి మల్లయ్య; చించు బాలయ్య కనక మామిడి బాలయ్య; వడ్డాల రాఘవే చారి; షాబాద్ అనసూయ; కాసు మారెడ్డి; పైలా జగన్ మోహన్ రెడ్డి | 24 | 21 | VB of షాబాద్ | 22 | - | - | - | - |
| | | పట్టా | మెట్టా | 0.568 | గాలి బుగ్గా రాములు; రాజేశ్వర గౌడ్; గాలి యాదయ్య; గాలి బుగ్గయ్య; [illegible] | 17 | 19 | 21 | 19 | - | - | - | - |
| | | పట్టా | మెట్టా | 2.146 | [illegible] | 23 | 20 | VB of షాబాద్ | 18 | - | - | - | - |
| | | పట్టా | మెట్టా | 2.951 | [illegible] | 18 | VB of షాబాద్ | 20 | 16 | - | - | - | - |
| | | పట్టా | మెట్టా | 0.691 | [illegible] | 28 | 23 | VB of షాబాద్ | 26, 27 | - | - | - | - |

[illegible]
... వ్యక్తి కూడా భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు చేయకూడదు లేదా చెయించకూడదు, [అమ్మకా]లు/కొనుగోలు మొదలైనవి, లేదా అటువంటి భూమిపై ఎలాంటి భారాలను సృష్టించకూడదు.
[భూమి]పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, మరియు పరిహారం యొక్క చర్చల ద్వారా పరిష్కారం [కోసం ఆసక్తి] ఉన్న/ప్రభావితమైన వ్యక్తులందరి నుండి వచ్చే క్లెయిమ్‌లను, చట్టంలోని సెక్షన్ 15 [ప్రకారం ఈ] నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి (60) రోజులలోపు జిల్లా కలెక్టర్/అధికార అధికారి [ముందు భూ]మిపై ఆసక్తి ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చు.

[తహసీ]ల్దార్ [illegible] మండలం | రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, షాద్‌నగర్ డివిజన్ | అడిషనల్ కలెక్టర్ రంగారెడ్డి | కలెక్టర్ రంగారెడ్డి

DIPR.RO.NO: 1011/LA/PP/Agency/2025-26



ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Rayapudi, Amaravati- 522 237 (A.P.)
NIT No. MAU61-USI0HB(OTH)/513/2025-HB/01 Dated: 07.01.2026
E PROCUREMENT SHORT TENDER NOTICE
Name of Work: APCRDA-"Preparation of Parade ground, Parking area & formation of approach roads to venue for Republic Day celebrations-2026 in Amaravati Capital City, Amaravati, APCRDA"- Estimate Cost:Rs.7.80 Crores.
The bid can be downloaded on AP e-procurement portal from 08.01.2026 to 12.01.2026 up to 14.00 Hrs. Due date for submission of Bid is 12.01.2026 up to 15.00 Hrs, Technical bid opening 12.01.2026 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Chief Engineer,
H & B Offices, APCRDA, Amaravati.



hmda హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్
HMDA చట్టం 2008 యొక్క 15(4) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(G.O.Ms.No.287 MA & UD విభాగం, తేది: 23.12.2025)
G.O.Ms.No.33, MA, తేది: 24.01.2013 సదరు సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1)చే కావలసినట్టు ప్రకారం ప్రభుత్వంచే అనుమతించబడి MDP-2031లో సూచించబడిన భూమి వినియోగానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2008 (చట్టం నం.8 ఆఫ్ 2008) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రభుత్వం ఇందుమూలముగా ఈ క్రింది మార్పు చేసింది.
రంగారెడ్డి జిల్లా, నందిగామ (మం), చందెనపల్లి (గ్రా) యొక్క సర్వే నం.లు 183/1/1/2 మరియు మరియు 183/1/1/1/1లోని స్థలం 6069.35 చ.మీ. యొక్క విస్తీర్ణానికి, G.O.Ms.No.33, MA & UD, తేది 24.01.2013 ప్రకారం ప్రకటించబడిన MDP-2031 మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో కన్సర్వేషన్ వినియోగ జోన్ కొరకు ప్రస్తుతం నిర్దేశించబడిందో అది ఇప్పుడు 'RED' కేటగిరీ క్రింద సిలికాన్ మెటల్, కాపర్ మెటల్, అల్యూమినియం మెటల్ & సిల్వర్ మెటల్ ఉత్పత్తి యొక్క లైన్ కొరకు యూనిట్ నెలకొల్పటానికి ఉత్పత్తి చేసే వినియోగ జోన్‌గా అధికారయుతంగా నిర్దేశించబడింది.
పై సంబంధిత వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి.
సం/- ప్లానింగ్ ఆఫీసర్, (RC), HMDA
DIPR.No.13245-PP/CL/Advt/1/2025-26, తేది: 07.01.2026

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# కోనసీమలో చమురు కుంపటి!

పచ్చని కోనసీమను మరో బ్లోఅవుట్ భయపెడుతోంది. భూగర్భంలో దాగిన సహజవాయు పెల్లుబికినప్పుడు ఎక్కడ ఏమాత్రం లీకయినా మంటలే మంటలు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయాల్సిందే. ఆ ప్రాంతంలో జనజీవనం స్తంభించిపోతుంది. చమురు సహజవాయువుల సంస్థ ఆప్రాంతంలో చమురు నిక్షేపాలను వెలికి తీసిన తర్వాత ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ గ్యాస్ లీకై మంటలు వెదజల్లడం సహజం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి 5 డ్రిలింగ్ సైటులో సోమవారం ఉదయం భీకర ధ్వనితో పేలుళ్ల వెంటవెంటనే ఎగసిన మంటలతో జనం చెల్లాచెదురయ్యారు. అగ్నిజ్వాలలు 30మీటర్ల ఎత్తుకు చేరాయి. వాటినదుపులోకి తేవడానికి పడే కష్టం ఇంతా అంతా కాదు. పట్టపగలు పదకొండున్నర గంటల సమయంలో ఈఉత్పాతం జరిగింది కనుక జనం జాగ్రత్త పడ్డారు కానీ లేకుంటే వారు ఆదమరచి నిద్రిస్తున్న వేళ జరిగి ఉంటే ఏమయ్యేదో ఊహించుకుంటేనే భయమేస్తోంది. కోనసీమ గర్భాన చమురు సహజవాయువులు కొన్ని తరాల వరకు సరిపడే సహజసంపద ఉంది. దీనికోసం కన్నేయని అంతర్జాతీయ సంస్థలు లేవంటే నమ్మాలి. కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా అమాంతం కోనసీమను కబళించాలని చూసాయి. అక్కడ భూగర్భంలో నిక్షిప్తమైన సహజ వనరుల కోసమే. గతంలో ఇదే ప్రాంతంలోని కొమరాడ బావి నుంచి బ్లో అవుట్‌లు జరిగినప్పుడల్లా కోనసీమ ప్రాంత ప్రజానీకం నిద్రలేని రాత్రులు గడిపేది. 1993లో ఆ తర్వాత 1995లో పాశర్లపూడి 19ఎ బావిలో డ్రిల్లింగ్ చేస్తుండగా బ్లో అవుట్ సంభవించింది. మూడోసారి జరిగిన బ్లో అవుట్ పర్యవసానం ప్రాణాలను బలితీసుకొంది. పాశర్లపూడి బ్లోఅవుట్‌లో 65 రోజుల పాటు దేశ విదేశాల్లోని నైపుణ్య సంస్థలన్నీ అక్కడే ఉండి బ్లో అవుట్‌ను లొంగదీసుకునేందుకు విశ్వప్రయత్నం చేశాయి. ఎప్పటికో కానీ లొంగిరాలేదు. ఆ తర్వాత 2014లో మామిడి కుదురు మండలం 'నగరం' గ్రామంలో గెయిల్ కంపెనీపైపు పగిలింది. గ్యాస్ లీకైంది. 22మంది కాలిబుగ్గిపాలయ్యారు. తరచు జరిగే బ్లో అవుట్‌లకు కోనసీమ అలవాటు పడిపోయింది. అయినా చమురు సహజవాయువులసంస్థ గుణపాఠాలు నేర్వలేదు. బ్లో అవుట్‌లు వల్ల జరిగే ఆర్థిక నష్టం ఎంతో చెప్పనలవికాదు. ప్రస్తుతం జరిగిన బ్లో అవుట్ వలన నష్టపోయిన మొత్తం వందల కోట్లలోనే ఉంటుంది. అగ్నికీలలకు ఎన్నో కొబ్బరిచెట్లు మాడి మసైపోయాయి. ఒక్కసారిగా బయటికొచ్చిన మంటలు కార్చిచ్చులా వ్యాపించడం వల్ల ఇరుసుమండ, లక్కవరం గ్రామస్తులు తీవ్ర భయభ్రాంతులైనారు. కొన్ని రిగ్‌లు, లాగింగ్ టూల్స్, భారీ వాహనాలు కాలిపోయాయి. పరిసరాల్లోని పంటలు, ఆక్వా సాగుకు భారీగానే నష్టం వాటిల్లింది.


గ్యాస్ బావి నుంచి ఉధృతంగా బయటికొచ్చిన మంటలు అర్థరాత్రి కూడా కొనసాగాయి. వీటన్నిటిని అదుపు చేసేందుకు స్థానిక సాంకేతికత ఏమాత్రం సరిపోదు. ఒకప్పుడు 'బాంబేహై'గా ప్రసిద్ధి చెందిన ఆ ప్రాంతంలో బ్లో అవుట్‌లు జరగకుండా సన్నద్ధమయ్యే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయలేకపోయింది. బ్లో అవుట్ జరిగిన ప్రాంతంలో అరకిలోమీటరు వరకు '50'డిగ్రీల ఉష్ణోగ్రత వ్యాపించి ఉంది. ఈ సందర్భంగా విద్యుత్‌వైర్లు మాడిపోయి విద్యుత్ ఘాతాల వంటి ప్రమాదాలు జరుగకుండా కరెంటు ఆపారు. బావిలో గ్యాస్ పీడనస్థాయి తగ్గి, మంటలు అదుపులోకి వచ్చే వరకు నియంత్రణ చర్యలు జరుగుతూనే ఉంటాయి. ఆపై బావుల శుద్ధి పునరుద్ధరణ వంటి పనులు పూర్తయ్యేసరికి కనీసం వారం రోజులు పట్టే అవకాశముంది. 1993లో గ్యాస్ నిల్వలు ఏ మేరకు నిక్షిప్తమయ్యాయో తెలుసుకునేందుకు మోరి 5 వెల్‌ని తవ్వారు. 2024లోనే ఈ బావిని డీప్ ఇండస్ట్రీస్‌కు సబ్‌లీజ్‌కు ఇచ్చారు. ఘటన జరిగిన రోజున ఇదే బావిలో 2500మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్ (వర్క్ ఓవర్ రిగ్)కు ప్రయత్నించారు. దాంతో బావిలో పీడనం పెరిగిపోయింది. ఆ సమయం లోనే పీడనం ఎక్కువై క్రూడాయిల్‌తో కలిసి ఒక్కసారిగా గ్యాస్ ఎగజిమ్మింది. బ్లో అవుట్‌లో కనీసం 500,600 కొబ్బరిచెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రస్తుతం మంటల విస్తరణ ఆగింది. డ్రిలింగ్ నిలిపివేశారు. ప్రస్తుతం ఈ బావిలో 20వేల నుంచి 40వేల క్యూబిక్ వరకు గ్యాస్ ఉందని అంచనా వేస్తున్నారు. ఏ మేరకు మండిపోయిందో తెలిస్తే తప్ప నష్టాన్ని అంచనా వేయలేరు. 1995లో జరిగిన మామిడి కుదురు మండలం పాశర్లపూడిలో అతి పెద్ద బ్లోఅవుట్ జరిగింది. దేశచరిత్రలో ఇదే పెద్ద బ్లో అవుట్. ఎలా అదుపు చేయాలో తెలియక నిపుణులు సైతం తలలు పట్టుకుకూర్చున్నారు. ఎన్నో కోట్ల వ్యయమయ్యింది కూడా. నాలుగైదు దశాబ్దాల క్రితం కోనసీమ అంతర్భాగంలో బావులున్నాయని తెలుసుకోగానే ఆ ప్రాంతం విశ్వవ్యాప్త ఖ్యాతి పొందింది. అప్పట్లో ఎన్నో బావులు తవ్వినా నిరుపయోగంగా ఉన్న వాటిని తర్వాత తర్వాత వినియోగంలో లేని బావులను మూసివేయలేదు. అవి కూడా ప్రమాదమేనని భావించినా అలాంటి రక్షణ చర్యలేవీ ఓఎన్‌జిసి చేపట్టలేదు. ఆనాటి పైప్‌లైన్లే ఇప్పటికీ వినియోగిస్తున్న సందర్భాల్లో వాటిని ఏ సందర్భంలోనూ క్లీన్ చేయలేదు. అలా కాల దోషం పట్టిన బావుల్లోంచి లీకయిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. అయినా ఖర్చుకు భయపడి వాటి మరమ్మతులు చేయించలేదు. వాటి తాలూకు ఆ లీకులే ఇప్పుడు ఎన్నో కోట్ల నష్టాలను తెచ్చిపెడుతున్నాయి. ముందు జాగ్రత్తగా పురాతన పైప్‌లైన్‌లను మారిస్తే కోనసీమ కార్చిచ్చు దావానంలా వ్యాపించి ఉండేది కాదు.

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### కొబ్బరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కోనసీమ జిల్లాలోని మలికిపురం మండలం సమీపంలోని ఇరుసుమండ మోరీఫిల్డ్5వద్ద డ్రిల్లింగ్ చేస్తున్న సమయంలో జరిగినబ్లోఅవుట్ మంటల వల్ల ప్రాణాపాయం లేకపోయినా వందల కొబ్బరిచెట్లు మాడిపోయాయి. కొడుకు ఆసరా లేకపోయినా కొబ్బరి చెట్టును నమ్ముకుని బ్రతకవచ్చని కోనసీమ వారు అంటుంటారు. కొన్నేళ్ళ క్రితం ఇదేకోనసీమలో పాశర్లపుడి బ్లోఅవుట్‌నుగుర్తుకు తెస్తోంది. అప్పుడు విదేశాల నుండి నిపుణులను మంటలు ఆర్పే పరికరాలనుతీసుకువచ్చారు. గ్యాస్ లీకేజీలుసరైన రక్షణ చర్యలుముందుగా తీసుకోకపోవడమే కారణమనిపిస్తోంది. కొన్నివందల కోట్ల రూపాయలు నష్టం జరిగిందని ఇప్పటికేఅంచనావేశారు. కొబ్బరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. అక్కడి ప్రజలకు సరైన పునరావాసం కల్పించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నకిలీ రూపాలతో మోసాలు

డిజిటల్ యుగంలోసాంకేతికత జీవితంసులభతరం చేస్తున్న కొద్దీ, అదే సాంకేతికతను ఆయుధంగా మలచుకుని మోసాలకు పాల్పడేశక్తులు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలికాలంలో అత్యంతప్రమాదకరంగా మారుతున్న సైబర్ నేరాలలో కృత్రిమ మేధ ఆధారిత నకిలీ రూపకల్పన మోసాలు ముఖ్యమైనవిగా నిలుస్తున్నాయి. మనిషి ముఖం, స్వరం, మాటతీరు, భావప్రకటనలను అసలైనట్లే అనుకరించి నకిలీ దృశ్యాలు, ధ్వనులు సృష్టించడం ఇప్పుడు నేరగాళ్లకు సులభమైంది. వినోదం, పరిశోధన కోసం ఉపయో గించాల్సిన ఈ సాంకేతికత, ప్రజల నమ్మకాన్ని దోచుకునే సాధనంగా మారడం ఆందోళనకరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అమెరికా ఆధిపత్యం

బ్రిటిష్ వలస కాలం మళ్లీ వచ్చిందా అంటే అవుననే అనిపిస్తుంది. అమెరికా ఆధిపత్యంతో వివిధ దేశాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవాలి. వెనిజులాకు పట్టిన గతే రేపు క్యూబా కొలంబియా మెక్సికో దేశాలకు పడుతుందని చెపుతున్న ఆ ట్రంపరికి అడ్డు ఆపు లేకుండా పోతోంది. వలస కాలంలో మూడు దశలున్నాయి. ఒకటి వ్యాపార పెట్టుబడి దారి దశ , పారిశ్రామిక పెట్టుబడి దారి దశ లాంటి పోకడలు మనం ట్రంప్ కాలంలో చూస్తున్నాం.

- భారత అవినాష్, జనగామ

### ఇంధన స్వేచ్ఛ - తెలంగాణ ప్రయోజనం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మోడీకి నేను అసంతృప్తిగా ఉన్నానని తెలుసు అన్నవ్యాఖ్యలు, భారత్‌పై టారిఫ్‌ల హెచ్చరికలతో కలిసి అంతర్జాతీయ వాణిజ్య రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. రష్యానుంచి భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించాలన్న ఒత్తిడే ఈవ్యాఖ్యల వెనుక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అయితే ఈ అంశాన్ని కేవలం విదేశాంగ కోణంలోనే కాకుండా, రాష్ట్రాల ఆర్థిక ప్రయోజనాల పరంగా కూడా చూడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి ఇంధన ధరలు అత్యంత కీలక అంశం. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు, ఐటీ రంగం, రవాణావ్యవస్థలు పెద్దఎత్తున ఇంధనంపై ఆధారపడి ఉన్నాయి. చమురు ధరలు పెరిగితే నేరుగా ప్రభావం పడేది రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలపైనే. అలాంటి సమయంలో తక్కువ ధరకు లభించే రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకోవడం తెలంగాణకు కూడా ప్రయోజనకరం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దుష్ట రాజకీయాలు

ముడుచుకుని మూలన కూర్చుంటె పదవులు రావు అధికారం అందదు. వీటికోసం వ్యూహాలు రచించాలి. ఎత్తులు, పైఎత్తులు, కుట్రలు, కుతంత్రాలు చేయాలి. అధికార పదవిలో కూర్చోవాలనుకునేవారు మిత్రుడు, హితుడు చుట్టం అని చూడకూడదు. ఎవరినైనా ముంచేయాలి. వంచించాలి. వ్యతిరేకించేవారిని తన వైపుతిప్పుకోవాలి. ప్రతికూలపరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలి. సినీరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్‌కి ఇవేమీ తెలియవు. మంచి వారిలాగా నమ్మకస్తుల్లాగా నటిస్తూ తన వెనుక గోతులు తవ్విన వారిని కనిపెట్టలేకపోయారు. అందుకే రెండుసార్లు వెన్నుపోట్లకి గురై పదవిని కోల్పోయారు.

- మిథునం, హైదరాబాద్

### దివంగత ప్రధానులపై విమర్శలు

నెహ్రూ కుటుంబ సభ్యులు స్వార్థపరులే అయితే దేశం ఎలా పోతే మాకేంటి? బ్రిటిషువాళ్లు పాలిస్తేమాకేంటి మరో దేశంవాళ్లు పాలిస్తే మాకేంటి. మేమ్ బాగానే ఉన్నాం. మాకు అంతులేని సంపద ఉంది. దాన్ని అనుభవిస్తూ సుఖంగా ఉంటాం అనుకునే వాళ్లు దేశ స్వాతంత్ర్య పోరాటాల్లో వారి కుటుంబం ఎందుకు పాలుపంచుకుంటుంది. వ్యవసాయ పారిశ్రామిక రంగాల అభివృద్ధి కోసం ఎందుకు పాటుపడుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆదివాసీ సాంస్కృతిక వైభవం.. మేడారం జాతర

**ఈ మహాజాతరను 'తెలంగాణా కుంభ మేళా'గా పేర్కొంటారు. కోరిక కోర్కెలు తీర్చే అమ్మవార్లకు ఘనమైన పూజలు చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఈసారి మేడారం పున:నిర్మాణం పనుల వలన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగు జాతి చరిత్రలో కాకతీయ సామ్రా జాన్ని స్వర్ణయుగంగా, మహోజ్వల ఘట్టంగా పేర్కొంటారు. చరిత్ర పరిశీలిస్తే కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పరిపాలించిన కాలంలో ఆదివాసీలు తమ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కొరకు పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆదివాసీ హక్కులను కాపాడిన వీరవనితలుగా సమ్మక్కసారలమ్మలు చరిత్రలో ప్రసిద్ధిపొందారు. వారి బలిదానాలనే నేడు 'మేడారం మహా జాతరగా'నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.**



జి. లక్ష్మణ్ కుమార్

ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతరగా 'సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర' ప్రతి రెండేళ్లకోసారి మాఘ పౌర్ణమి రోజుల్లో జరిగే క్రతువు. దశాబ్దాల కాలం నుండి బుధ, గురు, శుక్ర, శనివారాలలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ మహా జాతరను 'తెలంగాణా కుంభ మేళా'గా పేర్కొంటారు. కోరిక కోర్కెలు తీర్చే అమ్మవార్లకు ఘనమైన పూజలు చేస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఈ సారి మేడారం పున:నిర్మాణం పనుల వలన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలుగు జాతి చరిత్రలో కాకతీయ సామ్రాజాన్ని స్వర్ణ యుగంగా, మహోజ్వల ఘట్టంగా పేర్కొంటారు. చరిత్ర పరిశీలిస్తే కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ఓరుగల్లును రాజధానిగా చేసుకొని పరిపాలించిన కాలంలో ఆదివాసీలు తమ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కొరకు పోరాటం చేసి తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆదివాసీ హక్కులను కాపాడిన వీరవనితలుగా సమ్మక్కసారలమ్మలు చరిత్రలో ప్రసిద్ధిపొందారు. వారి బలిదానాలనే నేడు 'మేడారం మహా జాతరగా'నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. నేడు మేడారం స్వరూపం పూర్తిగా మారిపోయింది. భక్తులు మెచ్చేలా ఈ చారిత్రిక ప్రదేశ వైభవాన్ని చాటి చెప్పేలా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జాతర నిర్వహణకు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చారు. మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు విస్తృత ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పుడు చూస్తే కొత్త సొబగులు, కాంతులు వారిని కట్టిపడేస్తున్నాయి. ఎన్ని కోట్లు వెచ్చించినా తాత్కాలికమే అనే స్థాయి నుండి ఈసారి చిరస్థాయిగా ఉండేటట్లు తరతరాలుగా వస్తున్న ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సాంప్రదాయాలు కలగలిపి అపురూప జాతరగా తీర్చిదిద్దడం చెప్పుకోదగినది. వందల ఏళ్లపాటు చెక్కుచెదర కుండా నిలిచేలా గద్దెల శాశ్వత పున: నిర్మాణం పనులు చేపట్టింది. గద్దెల విస్తరణ, ఆలయ ప్రాంగణం చుట్టూ గ్రానైట్ రాతి ప్రాకార నిర్మాణం, స్వాగత తోరణాల ఏర్పాటు అద్భుత సౌందర్యానికి ఆలవాలంగా ఉన్నాయి. మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, చరిత్రను తీర్చిదిద్దారు. మార్బుల్ శిలలతో గద్దెలూ జంపన్న వాగు సుందరీకరణ, డ్రైనేజీ వ్యవస్థలు, ఫ్లడ్ మేనేజ్ మెంట్, 60అడుగుల నుంచినాలుగు లైన్లకు రోడ్ల విస్తరణ, క్యూలైన్లు, సత్రాలు, వాచ్ టవర్లు, గ్రీసరీ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మరోవైపు జాతర సజావుగా సాగేందుకు మహా కుంభమేళాలో భాగస్వాములైన నిపుణుల బృందం మేడారానికి చేరుకుంది. జాతర జరిగే ప్రాంతం, అక్కడికి దారి తీసే మార్గాలు, జాతర రద్దీ ఉండే ఉప ఆలయాలను సందర్శించి, అధికారులకు సూచనలు, సలహాలు చేసింది. ఈసారి జాతరకొచ్చే భక్తులకు ఏర్పాటైన పార్కింగ్ గద్దెల సమీపంలోనే ఏకకాలంలో వేల వాహనాల పార్కింగ్కు దోహదపడుతుంది. ఆ నాలుగు రోజులూ డ్రోన్‌షో ప్రత్యేక ఆకర్షణ కానున్నది. జాతరపై సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు డాక్యుమెంటరీ కూడా రూపొందిస్తున్నారు. మేడారంసమ్మక్క సారలమ్మ మహా జాతరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం రూ.251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం



చుట్టింది. గద్దెల విస్తరణకే రూ.101 కోట్లు కేటాయించింది. 4,000టన్నుల గ్రానైట్తో గద్దెల ప్రాంగణ నిర్మాణ పనులు చేపట్టారు. 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7,000కి పైగా శిల్పాలు, 930 ఏళ్ల కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా శిల్ప రూపకల్పన చేశారు. ప్రస్తుతం ఉన్న చెట్లను తొలగించకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బండారి, మర్రి, వెదురు, వేప, ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు ఇక్కడ ఉన్నాయి. 140 రకాల ఆయుర్వేద మొక్కల నాటనున్నారు. శాస్త్రానుసారం సలహాలతో సకల ఏర్పాట్లు జరుగుతున్నాయి. గద్దెల ప్రాంగణాన్ని రాతిచారిత్రక కట్టడాలమధ్య పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉంటుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం నిర్మిస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నారు. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్ద పీట వేశారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణంలో కుడ్య చిత్రాలుగా గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా చెక్కించారు. ఇందుకోసం తెలుపు రంగు రాళ్లను ఆంధ్రప్రదేశ్లోని అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి నంద్యాల జిల్లా ఆళ్ల గడ్డకు తరలించి శిల్పులతో చెక్కించాక మేడారానికి తీసుకొచ్చారు. మేడారంలో కోయల ఆచార సంప్రదాయాలకు తగ్గట్టుగా సమ్మక్క సారక్క తల్లుల చరిత్ర అందరికీ తెలిసేలా శిలలపై చెక్కించారు. కోయల వద్ద దొరికిన 930ఏండ్ల నాటి తాళపత్ర గ్రంథాల ఆధారంగా చెక్కించిన శిల్పాలు, చిహ్నాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్కసారక్క పగిడిద్దరాజు, గోవిందరాజు, కోయల ఇష్టదైవాలకు ప్రతిరూపంగా భావించే పులి, జింక, దుప్పి, పావురం, ఏనుగు, నెమలి, మొసలి, పశుపక్ష్యాదులతోపాటు కోయల జీవనశైలికి, ఆచార సంప్రదాయాలకు, గొట్టుగోత్రాలకు ప్రతిరూపంగా భావించే సూర్య చంద్రులు, త్రిశూలం, నెలవంక, బండిచక్రాలు, అడ్డ, నిలువు గీతలకు స్తంభాలపై చోటు దక్కింది. అలాగే సమ్మక్క సారలమ్మ వంశస్తులైన దాదాపు 250 కోయల ఇంటి పేర్లు, వారి మూలాలను శిలలపై చెక్కి వారి చరిత్రను భావితరాల కోసం నిక్షిప్తం చేశారు. గద్దెల ముందు తెల్లనిగ్రానైట్ స్తంభాలతో ఏర్పాటు చేస్తున్న ప్రధానద్వారం, ఆయా శిలలపై సమ్మక్కసారలమ్మ పూర్వీకులతోపాటు, కోయల జీవనశైలిని తెలిపేలా చెక్కిన ఏడు వేల బొమ్మలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క సారలమ్మతో పాటు 3,4,5,6,7 గొట్టుగోత్రాలను బొమ్మలుగా చెక్కారు. గద్దెల చుట్టూ బయటి వైపు శిలలపై ఆదివాసీల జీవన విధానం, వారి దేవతల బొమ్మలు, ఇంకా 750 కోయ ఇంటి పేర్లకు సంబంధించిన జీవన చిత్రాలను గీశారు. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరించిన సమ యంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. ఆ సమయంలో ప్రజలు, ఆదివాసీలు మేడారంలో అభివృద్ధి పనులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలనీ, జాతరకు అన్నిహంగులు కల్పించాలని కోరారు. తాము అధికారంలోకి రాగానే తప్పకుండా మేడారంలో పునర్నిర్మాణ పనులు చేసి తీరుతామన్న హామీ నేడు నిజమైంది. నేడు మేడారం అభివృద్ధికి అడుగులు పడ్డాయి. మేడారం ఆలయంలో పునః నిర్మాణం పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతి రోజూ సమీక్షించడం విశేషం. మన దేశంలో లెక్కలేనన్ని జాతర్లు ఉన్నప్పటికిని మేడారం జాతర ప్రత్యేకతనే వేరు. చరిత్ర ప్రసిద్ధి చెందింది. 2026 జనవరి 28వ తేదీ బుధ వారం సారలమ్మ రాకతో మేడారం మహాజాతర ప్రారంభమ వుతుంది. 29న గురువారంసమ్మక్క దేవత గద్దెకు రావడం, 30న శుక్రవారం భక్తులు మొక్కులు సమర్పించుకోవడం, 31వ తేదీ దేవతల వనప్రవేశంతో జాతర ముగియనుంది. సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి సైతం భక్తులు వస్తుంటారు. తాము మారుతున్నా ఈ జాతర తీరు మారలేదు. ఇదొక ఆధ్యాత్మిక శోభాయాత్రంగా రూపుదిద్దుకొంది. ●

(అసిస్టెంట్ డైరెక్టర్ సమాచార, పౌర సంబంధాల శాఖ కరీంనగర్)

# కొత్త సుంకాలు 'పొగాకు'ను ఆపగలవా?

డా : చిట్యాల రవీందర్

దేశవ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకాలు భారీగా పెరగనున్నాయి. ఇది కేవలం పన్నుల పెంపు మాత్రమే కాదు, ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభు త్వం సంధించిన ఒక శక్తివంతమైన అస్త్రం. ముఖ్యంగా యువతను, సామాన్యులను ఈ ప్రాణాంతక వ్యసనంనుండి దూరం చేయడమే లక్ష్యంగా ఈ నూతన పన్ను విధానం రూపొందించబడింది. ఈ మార్పుల వల్ల సిగరెట్లు, గుట్కా, నశ్యం వంటి ఉత్పత్తుల ధరలు సామాన్యుడికి భారంగా మారనున్నాయి, తద్వారా వినియోగం తగ్గుతుందని నిపు ణులు భావిస్తున్నారు. రానున్న పన్నుల నూతన ముఖచిత్రం ఆలోచింపజేసేదిలా వుంది. ప్రస్తుత జీఎస్టీ పరిహార సెస్ స్థానంలో కేంద్రం నేరుగా ఎక్సైజ్ సుంకాలనుప్రవేశపెట్టింది. సిగరెట్ల పొడవు, వాటి నాణ్యత ఆధారంగా పన్ను రేట్లలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. ఉదాహరణకు, 65 మిల్లీమీటర్ల లోపు ఉండే ఫిల్టర్ సిగరెట్లపై వేయి స్టిక్కులకు సుమారు 2,100 రూపాయల సుంకం విధిస్తుండగా, ప్రీమియంరకం సిగరెట్లపై అది 8,500 రూపాయల వరకు పెరిగింది. అంటే ఒక్కో సిగరెట్ ధరపై కనీసం రెండు నుండి ఐదు రూపా యల వరకు భారం పడే అవకాశం ఉంది. అదేవిధంగా గుట్కా వంటి ప్రమాదకర పదార్థాలపై 91శాతం, నమలడం ద్వారా తీసుకునే పొగాకుపై 82 శాతం సుంకం విధించడం గమనార్హం. దీనివల్ల మార్కెట్‌లో వీటి ధరలు ఆకాశాన్ని తాకనున్నాయి. ఇది ఒక రకంగా పొగాకు వినియోగదారుల కు ప్రభుత్వం ఇస్తున్న హెచ్చరిక వంటిదే. ప్రభుత్వ ప్రయత్నమల్లా వ్యసనం నుండి విముక్తి కోసమే అనేది గమనించాల్సి న సంగతి.

పొగాకు వినియోగం అనేది కేవలం వ్యక్తిగత అలవాటు కాదు, అది ఒక సామాజిక జాడ్యం. భారతదేశంలో ఏటా లక్షలాది మంది క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలతో మరణి స్తున్నారు. ఒక ఇంట్లో సంపాదించే వ్యక్తి పొగాకు బారిన పడి అనారోగ్యానికి గురైతే, ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, మానసికంగా



చితికిపోతుంది. ప్రభుత్వం విధిస్తున్న ఈ అధిక పన్నులు ముఖ్యంగా విద్యార్థులు, యువతను దృష్టిలో పెట్టుకుని చేసినవి. తక్కువ ధరలో దొరికే ఉత్ప త్తులకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసు కుంటున్న వేళ, ఈధరల పెంపు వారిని నియంత్రించగల దు. ధర పెరిగినప్పుడు కొనుగోలు శక్తి తగ్గుతుంది. తద్వారా కొత్తగా వ్యసనానికి లోబడే వారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజారోగ్య రక్షణ కోసం, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సా లయాల ఏర్పాటుకు, అవగాహన కార్యక్రమాలకు వినియోగించనుంది. పొగాకు వల్ల కలిగే నష్టాలను చికిత్స చేయడం కంటే, దాని వినియోగాన్ని నిరోధించడమే మేలని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోంది. 'హెల్త్ అండ్ నేషనల్‌సెక్యూరిటీ సెస్' పేరుతో వసూలు చేసే ఈ నిధులు దేశ ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తోడ్పడతాయి. ఇది దీర్ఘకాలంలో దేశ ఉత్పాదకతను పెంచుతుంది. ఆరోగ్యవంతమైన పౌరులే దేశానికి నిజమైన సంపద అనేసూత్రాన్ని ప్రభుత్వం ఈ రూపంలో ఆచరణలో పెడుతోంది. ఈ పన్నుల పెంపు వల్ల పొగాకు దిగ్గజ సంస్థల లాభాలపై ప్రభావం పడవచ్చు. కానీ ప్రభుత్వ ఉద్దేశం లాభాల కంటే ప్రజల ప్రాణాలకే ప్రాధాన్యత ఇవ్వడం. పన్నుల ఎగవేతను అరికట్టడానికి యంత్రాల సామర్థ్యం ఆధారంగా పన్ను లెక్కించే విధానాన్ని తీసుకురావడం ఒక విప్లవాత్మక మార్పు. ఇది అక్రమ తయారీని అరికట్టడమే కాకుండా, మార్కెట్‌లో పారదర్శకతను పెంచుతుంది. గిరిజన, పేద కార్మికులు ఆధారపడి ఉన్న బీడీ పరిశ్రమపై సుంకాలను కనిష్టంగా ఉంచడం ద్వారా ప్రభుత్వం సామాజిక సమతుల్యతను కూడా కాపాడింది. పొగాకు మహమ్మారిని దేశం నుండి తరిమికొట్టే ప్రయాణంలో ఫిబ్రవరి 1 నుండి అమలులోకి వచ్చే ఈ ఎక్సైజ్ సుంకాలు కీలక పాత్ర పోషించనున్నాయి. పౌరులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఈ ధరల పెరుగుదల ఒక మంచి సాకుగా మారుతుందని ఆశిద్దాం. పొగాకురహిత భారతమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రస్థానంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. డబ్బు కంటే ప్రాణం విలువైనదని గుర్తించి, ఈ విషపూరిత అలవాట్లకు స్వస్తి పలకడమే మనం దేశానికి ఇచ్చే నిజమైన గౌరవం. ●

# ఉరిశిక్షలతో మసకబారుతున్న సౌదీ ప్రతిష్ట

జి.సత్యనారాయణరాజు

తెలుగు సినిమా అభిలాషలో అమాయకుడికి శిక్ష పడకూడదనే సందేశం ఇస్తారు మెగాస్టార్ చిరంజీవి. స్టాప్ అనే అరుపుతో ఉరిశిక్ష ఆగిపోవడం అనేది మనం సినిమాల్లోనే చూస్తుంటాం. కానీ పెద్ద పెద్ద నేరాలకు ఇస్లామిక్ దేశాల్లో ఉరిశిక్షలు సర్వసాధారణం. సౌదీ అరేబియా లాంటి దేశాల్లో వందలాది ఉరిశిక్షలు అమలవుతుంటాయి. 2025లో సౌదీ రికార్డు స్థాయిలో 356 మందికి ఉరిశిక్షల్ని అమలు చేసింది. ఒకే ఏడాదిలో మరణశిక్షలకు గురైనఖైదీల విషయంలో సౌదీ రికార్డ్ సృష్టించింది. ఉరిశిక్షల పెరుగుదలకు ప్రధాన కారణం మాదకద్రవ్యాలపై యుద్ధం అనిఅక్కడి నిపుణులు చెబుతున్నారు. మొదటిసారిగా అరెస్టయిన వారిలో కూడా చాలామంది ఇప్పుడు ఉరిశిక్షలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక డేటా ప్రకారం, 2025లో కేవలం డ్రగ్స్ సంబంధిత కేసుల్లోనే 243 మందికి ఉరిశిక్ష విధించారు. 2024లో సౌదీ338 మందికి ఉరిశిక్ష విధించింది. సుమారు మూడు సంవత్సరాల పాటు మాదకద్రవ్యాల కేసులలో మరణశిక్షను నిలిపివేసిన తర్వాత, సౌదీ అరేబియా 2022లో మాదకద్రవ్యాల నేరాలకు ఉరిశిక్షలను తిరిగి ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం అరబ్ ప్రపంచంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయిన సౌదీ అరేబియాలోకి క్యాప్టగాన్ అనే అక్రమ ఉత్ప్రేరకానికిఅతిపెద్ద మార్కెట్ ఉంది. ముఖ్యంగా సిరియా నుంచి ఇది సరఫరా అవుతుంది. మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రారంభించినప్పటి నుండి, దేశం హైవేలు, సరిహద్దు క్రాసింగ్‌ల వద్ద పోలీసు తనిఖీ కేంద్రాలను పెంచింది. ఈ తనిఖీల్లో మిలియన్ల కొద్దీ మాదక ద్రవ్యాల మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి డజన్ల కొద్దీ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఇలా పట్టుబడుతున్నవారిలో విదేశీయులే ఎక్కువగా ఉన్నారు. ఖైదీల్లో ప్రవర్తన మార్చడానికి బదులు ఇలా విచ్చలవిడిగా ఉరిశిక్షలు అమలు చేయడం సౌదీ ప్రతిష్టను దెబ్బతీస్తుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆధునిక దేశంగా మారాలని భావిస్తున్న సౌదీ అరేబియాకి ఇది విరుద్ధమని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉరిశిక్షల అమలు క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ విజన్ 2030 సంస్కరణల ఇమేజ్‌ను దెబ్బతీస్తుందని విదేశీ నిపుణులు అంటున్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి మరణశిక్షలు అవశ్యం అని అక్కడి పాలకులు చెబుతున్నారు. భారతదేశంలో అత్యాచారం చేసినవారికి కూడా మరణశిక్షలు విధించడం చాలా అరుదు. అత్యాచారం చేస్తే మహా అయితే జైలు శిక్ష వేస్తారు అనే చులకన భావంతో కొంతమంది మూర్ఖులు



రెచ్చిపోతున్నారు. అలా కాకుండా అత్యాచారానికి కూడా మరణశిక్ష లాంటి వాటిని అమలు చేస్తే తప్ప సమాజంలో విప్లవాత్మకమయిన మార్పు రాదంటున్నారు. కొన్ని దేశాలు అత్యాచారాన్ని తీవ్ర నేరంగా పరిగణించి ఉరి శిక్షను అమలు చేస్తున్నాయి. అమెరికాలో అయితే అత్యాచార నిందితులకు గరిష్టంగా 30 ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. చిన్నపిల్లలపై అత్యాచారం చేస్తే మాత్రం మరణశిక్ష విధిస్తారు. రష్యాలో అయితే నిందితులకు 4 నుంచి 20 ఏళ్ల జైలు శిక్ష విధించే అవకాశముంది. ఇటు వంటికేసులలో అరెస్టయిన వారికి 20సంవత్సరాల వరకూ ఎటువంటి ఉద్యోగమూ ఇవ్వరు. ఈ విధమైన శిక్షల వల్ల నేరం చేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతుంది. టెక్నాలజీలో ఎంతో ముందున్న జపాన్‌లో అయితే అత్యాచారం చేస్తే 20ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు. అత్యాచారంతో పాటు దోపిడీ కూడా చేస్తే మాత్రం మరణ శిక్ష ఖాయం. నార్వేలో మరణశిక్షలుండవు. ఇక్కడ నిందితులకు 4 నుంచి 15 ఏళ్ల కఠినశిక్ష విధిస్తారు. నెదర్లాండ్స్‌లో బహిరంగంగా కిస్ చేస్తే కఠిన శిక్షలు అమలుచేస్తారు. నిబంధనల్ని ఉల్లఘించి ప్రవర్తిస్తే అత్యాచారంగా భావించి 4 నుంచి 15 ఏళ్ల శిక్ష విధిస్తారు. బంగ్లాదేశ్‌లో అయితే నిందితులకు జీవిత ఖైదు విధిస్తారు. కొన్ని అసాధారణ, అరుదైన పరిస్థితు ల్లో మాత్రమే మరణశిక్ష విధిస్తారు. యూఏఈ లో నిందితుడికి 7 రోజుల్లోనే మరణశిక్షను అమలు చేస్తారు. బాధితులు అంగీకరిస్తే తప్ప శిక్ష నుంచి తప్పించుకోవడం కష్టం. మన పొరుగున ఉన్న పాకిస్థాన్ గ్యాంగ్ రేప్, పిల్లలపై అత్యాచారం కేసులకు మరణశిక్ష విధిస్తారు. ఫ్రాన్స్ దేశంలో బాధితురాలు మరణిస్తే 30 ఏళ్ల జైలు శిక్ష నుంచి జీవిత ఖైదు విధిస్తారు. తక్కువలో తక్కువగా 15ఏళ్ల శిక్షవిధించడం ఖాయం. ఇజ్రాయిల్ దేశంలో అయితే ఏవిధమైన లైంగిక నేరంచేసినా 16ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. క్యూబా దేశంలో శిక్షలు ఘోరాతిఘోరంగా ఉంటాయి. అత్యాచారం కేసులో ఇరుక్కొని మరోసారి అత్యాచారం చేసినా లేదా 12 ఏళ్లలోపు పిల్లలపై అత్యాచారం చేసినా ఉరిశిక్ష వేస్తారు. అయితే ప్రపంచంలో అనేక దేశాలు ఉరిశిక్షను రద్దుచేశాయి. ఆ జాబితాలో పోర్చుగల్, నెదర్లాండ్స్, డెన్మార్క్, బెల్జియం, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్, హంగేరీ, రొమేనియా, వెనిజులా, అర్జెంటీనా, పరాగ్వే, కెనడా, కోస్టారికా, డొమినికన్ రిపబ్లిక్, ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిజి, మొజాంబిక్, అంగ్‌లా, కంబోడియా, సైప్రస్, జింబాబ్వేలు ఉరి శిక్షకు చరమగీతం పాడాయి. అన్నినేరాలకు మరణశిక్షను రద్దు చేసిన మొదటి దేశం వెనిజులా. 1863లో ఉరిశిక్ష రద్దుచేస్తూ వెనిజులా ప్రభుత్వం నిర్ణయించింది. బ్రెజిల్, ఫిజీ, పెరు, కెన్యా వంటి దేశాలు సాధారణ నేరాలకు మాత్రమే మరణ శిక్షను రద్దుచేశాయి, సైనిక నేరాలకు ఉరిశిక్షను అమలుచేస్తున్నాయి. కొన్నిదేశాలు చట్టంలో మరణశిక్ష ఉన్నప్పటికీ, కనీసం 10 సంవత్సరాలుగా అమలు చేయడంలేదు. 2021 చివరి నాటికి 108 దేశాలు మరణశిక్షను పూర్తిగా రద్దు చేశాయి. ఇది ప్రపంచ దేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ●

# మధ్యంతర ఎన్నికల్లో గెలవాలి..



## లేకుంటే డెమొక్రాట్లు అభిశంసన

### రిపబ్లికన్లతో చిట్‌చాట్‌లో అధ్యక్షుడు ట్రంప్ ఆందోళన

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు పదవీ భయం పట్టుకుంది. ఈ ఏడాది నవంబర్ లో జరిగే మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ గెలవకపోతే తాను అభిశంసనకు గురి అవుతానని భావిస్తున్నారు. ఇదే విషయాన్ని రిపబ్లికన్లతో నిర్వహించిన సమావేశంలోనూ స్పష్టం చేశారు. మిడ్ టర్మ్ ఎన్నికల్లో గెలవకపోతే తన అభిశంసన తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, యూఎస్ కాంగ్రెస్ కు జరిగే ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా మెజారిటీ స్థానాలను దక్కించుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. వాషింగ్టన్‌లో జరిగిన హౌస్ రిపబ్లికన్ ఎంపీల రిట్రీట్ కార్యక్రమంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. నవంబర్ లో జరగబోయే మధ్యంతర ఎన్నికల్లో తప్పక గెలవాలని, అలా జరక్కపోతే డెమొక్రాట్లు ఏదో ఒక కారణాన్ని వెతికి తనను అభిశంసిస్తారని తేల్చి చెప్పారు. యూఎస్ కాంగ్రెస్‌పై రిపబ్లికన్ల పట్టు బలహీనపడకూడదని, ఈ అవకాశం కోసమే డెమొక్రాట్లు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. మిడ్ టర్మ్ ఎన్నికల్లో గెలవకపోతే కొన్ని అజెండాలు అర్థాంతరంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. డెమొక్రాట్లకు కాంగ్రెస్‌లో ఆధిక్యం దక్కితే, తనను అభిశంసన ప్రక్రియను ప్రారంభించే అధికారం వారికిలభిస్తుందని కుండబద్దలు కొట్టారు ట్రంప్. ఈ నవంబర్‌లో యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో మొత్తం 435 సీట్లకు, సెనేట్‌లో 100లో మూడింట ఒక వంతు సీట్లకు వచ్చే నవంబర్‌లో పోలింగ్ జరగనుంది. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, కాంగ్రెస్‌పై పట్టు నిలుపుకోవడం పార్టీకి అత్యంత ముఖ్య మని ట్రంప్ స్పష్టం చేశారు. ప్రస్తుతం హౌస్ లో రిపబ్లికన్లకు ఉన్న మెజారిటీ స్వల్పమే. అమెరికా చట్టం ప్రకారం దేశద్రోహం, లంచం, లేదా ఇతర తీవ్రమైన నేరాలు, దుష్ప్రవర్తన వంటి ఆరో పణలపై అధ్యక్షుడిని అభిశంసించే సర్వాధికా రాలు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ కు ఉంది. మూడింట రెండు వంతుల ఓట్లతో ఆయన్ను దోషిగానిర్ధారించి, పదవి నుంచి తొలగించవచ్చు.

నవంబర్‌లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలు, సెనేట్‌లోని 33 స్థానాలకు పోలింగ్ జరగనుంది. జనాభా ఆధారంగా విభజించిన నియోజకవర్గాల నుండి సభ్యులు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఎన్నికవుతారు. సెనేటర్లు రాష్ట్రవ్యాప్త ఎన్నికల ద్వారా ఎంపికవుతారు. రిపబ్లికన్లకు అనుకూలమైన కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ మ్యాపులను ఆమోదించాలని ట్రంప్, రిపబ్లికన్ పాలిత రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారు. దీన్ని గెరి మాండరింగ్ అంటారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. క్సాస్, మిస్సోరి, నార్త్ కరోలినా వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి పునర్విభజనలు చేశాయి.



## బంగ్లా అల్లరిమూకల దాడిలో మరో హిందువు మృతి

**ఢాకా,జనవరి 12**బంగ్లాదేశ్ లో హిందూమైనార్టీలపై దాడులకు అంతూ పొంతూ లేకుండా ఉంది. కేర్‌టేకర్ యూనస్ ప్రభుత్వం కనుసన్నల్లోనే ఈ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా అల్లరిమూకల దాడిలో మరో హిందువు మరణించాడు. స్థానికుల దాడికి ప్రయత్నిస్తుండగా పారిపోతూ ఒక కాలువలో దూకి, ప్రాణాలు కోల్పోయాడు. నౌగావ్ జిల్లాలోని, మొహదేవపూర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతుడిని 25 ఏళ్ల మిథున్ సర్కార్ గా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం మిథున్ సర్కార్‌ను దొంగతనం చేసాడనే నెపంతో స్థానికులు గుంపుగా వెంబడి పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మిథున్ పారిపోతూ పక్కనే ఉన్న కాలువలో దూకి రక్షించుకోవాలనుకున్నాడు. కానీ, కాలువలో దూకి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆతడి మృతదేహాన్ని ఫైర్ సిబ్బంది సహాయంతో బయటకు తీసి, పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు. ఇటీవలి కాలంలో బంగ్లాలో హిందువుల సహా మైనారిటీలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. 2024 నుంచి ఈ దాడులు జరుగుతుండగా గత నెల నుంచి తీవ్రస్థాయికి చేరాయి. 2022 లెక్కల ప్రకారం బంగ్లాదేశ్ లో 13.1 మిలియన్ల హిందువులున్నారు. అంటే అక్కడి జనాభాలో 7.9 శాతం. మరో హిందూమహిళపై సామూహిక లైంగిక దాడిచేసి అనంతరం ఆమెను చెట్టుకు కట్టివేసి జుట్టుక త్తిరించి పైశాచికానందం పొందారు బంగ్లా ముస్లింఆందోళనకారులు. దీనితో అక్కడ హిందువులకు భద్రతకొరవడి. ఏరోజు ఏముప్పు వచ్చిపడుతుందోనని హిందూ మైనార్టీలు భయంతో జీవిస్తున్నారు.

## అఫ్ఘాన్, పాక్ సరిహద్దుల్లో ఐసిస్ నేత మెహ్‌మెట్‌గోర్ అరెస్ట్

**వాషింగ్టన్, జనవరి 7:** ఆఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ సరిహద్దుల్లో టర్కీ నేషనల్ ఇంటెలిజెన్స్ సంస్థ నిర్వహించిన కోవర్ట్ ఆపరేషన్‌లో ఇస్లామిక్‌స్టేట్ ఖొరాసన్‌ప్రావిన్స్‌కు చెందిన సీనియర్ ఐసిస్ నాయకుడిని అరెస్టుచేయడంతో పాకిస్తాన్‌లో ఐసిస్ కార్యకలాపాలున్నాయని మరోసారి రుజువు అయింది. మెహ్‌మెట్‌గోరెన్ అనే ఐసిస్ నాయకుడిని టర్కీ దళాలు పట్టుకున్నాయి. ఐసిస్‌కె ప్రావిన్స్‌లో ఆత్మాహుతి దాడులకు కుట్రలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. తాలిబన్ ప్రతినిధి జబియుల్లా ముజాహిద్ ఒక ఆడియో సందేశం విడుదలచేస్తూ పాకిస్తాన్ ఐసిస్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని, తాలిబన్ దీర్ఘకాలికంగా పాక్ కార్యకలాపాలను పరిశీలించిందని, నిఘా సమాచారం కూడా అందించిందని వెల్లడించారు. ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, బలూచిస్తాన్ వంటి ప్రావిన్సుల్లో శిక్షణ నియామకాలకు సంబంధించి స్థావరాలు కల్పించిందని బలూచి ఆరోపించారు.పాకిస్తాన్‌లోని పలు కేంద్రాలు, బలూచ్‌లోని క్వెట్టాల్లో శిక్షణ కేంద్రాలు కూడా నిర్వహిస్తున్నారని బలూచ్ ఆరోపించారు. తాలిబన్ విదేశీగమంత్రి మైలావి అమీర్‌ఖాన్ ముత్తాకి మాట్లాడుతూ మూడు పొరుగుదేశాలు ఐసిస్‌కెకు ఆశ్రయం కల్పిస్తున్నా యని, యువకులను రిక్రూట్‌చేసుకుంటున్నా యని,మరోదేశంలో శిక్షణఇస్తూ మూడోదేశంలో కుట్రలకు పథక రచనచేస్తున్నాయని, మూడుదేశాలనుంచి వాటికి నిధులు కూడా అందు తున్నట్లు ఆరోపించారు. పాకిస్తాన్ ఆర్మీ పర్యవేక్షణలోనే బలోచిస్తాన్‌లో ఐసిస్ శిబిరాలు నడుస్తున్నాయని అన్నారు. పాకిస్తాన్ ఐఎస్ఐ అధికారులు పాక్‌లోనే ఉన్న హాఫీజ్‌సయీద్ ఖాన్‌కు నిధులు అందిస్తున్నారన్నారు. ఐసిస్‌కెకు ఎమిర్‌గా వ్యవహరించినట్లు కూడా చెపు తున్నారు.

# ఆ దేశాలతో సంబంధాలు తెంచుకోవాలి

## వెనిజులా కొత్త ప్రభుత్వానికి ట్రంప్ హుకుం

**వాషింగ్టన్, జనవరి 7:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనిజువెలా దేశంపై తన ఆధిపత్యాన్ని చూపించాలని పట్టుదలతో ఉన్నారు. వెనిజువెలాలో ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించి తీసుకువెళ్లాయి. ఆ తర్వాత డెల్సీ రోడ్రిగెజ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజువెలాను తానే నియంత్రిస్తున్నానని ప్రకటిస్తున్నారు. ఇప్పుడు ఆ దేశానికి చెందిన చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే కొన్ని షరతులు పాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోందని నిపుణులు అంచనాలువేస్తున్నారు. వెనిజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలి, ముఖ్యంగా హెవీక్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరోవైపు, వెనిజువెలా దేశం చైనాతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగి ఉంది. చైనా ఆ దేశం నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేస్తుంది. ఇప్పుడు అమెరికా తన షరతులను ఎలా రుద్దుతుందనేది కీలకం. యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఒక ప్రైవేట్ మీటింగ్‌లో ఎంపీలతో మాట్లాడుతూ, వెనిజులా చమురు ట్యాంకర్లు పూర్తిగా నిండిపోయాయని, అందుకే వారు తమ డిమాండ్లకు లొంగక తప్పదని చెప్పారు. బ్లూంబర్గ్ రిపోర్ట్ ప్రకారం, డిసెంబర్ చివరి నుంచి వెనిజువెలా చమురు బావులను మూసేస్తోంది. ఎందుకంటే అమెరికా ఆంక్షల వల్ల స్టోరేజ్ స్పేస్ లేకుండా పోయింది. మరిన్ని బావులు మూసేస్తే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మరింత కుదేలవుతుంది, తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగెజ్ అధికారం కూడా ప్రమాదంలో పడుతుంది. అమెరికా అంచనాల ప్రకారం, వెనిజువెలా రాజధాని కారకాస్‌కు కేవలం కొన్ని వారాల్లోనే ఆర్థికంగా నిర్వీర్యమైపోయే పరిస్థితి వస్తుంది. చమురు విక్రయాలు లేకుండా దేశం తట్టుకోలేదని చెబుతున్నారు. సెనేట్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ రోజర్ వికర్ ఏబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ, అమెరికా ప్రభుత్వం వెనిజువెలా చమురును తమ నియంత్రణలోకి తీసుకోవాలని భావిస్తోందని, ఆ ట్యాంకర్లు హవానా వంటి చోట్లకు వెళ్లకుండా చూసుకుంటామని అన్నారు. ఓపెన్ మార్కెట్‌లోకి వెళ్లకుండా ఉంటే మరిన్ని ట్యాంకర్లు నింపే అవకాశం లేదని అన్నీ పూర్తిగా నిండిపోయాయని ఆయన వివరించారు. అమెరికా ఆధిపత్యం వల్ల ఆ దేశం ఆర్థికంగా ఎలాంటి పరిణామాలు ఎదుర్కొంటుందోనని దేశప్రజలు ఆందోళనల్లో ఉన్నారు. ఇటువంటి ఒత్తిళ్లు ఇతర దేశాలతో సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తాయనేది కూడా చర్చనీయాంశంగా మారింది.

## ఉస్మాన్ హాదీ హత్యకు సింగపూర్‌లో ప్రణాళిక

### ఛార్జిషీట్ దాఖలు చేసిన ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు



**ఢాకా, జనవరి 7:** రాజకీయ ప్రతీకారంతో విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీని హత్య చేశారని, దానిని సింగపూర్‌లో ప్లాన్ చేశారని బంగ్లాదేశ్ పోలీసులు తాజాగా వెల్లడించారు. ఈ కేసులో 17 మందిని నిందితులుగా చేర్చుతూ ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. 'అవామీలీగ్‌తోపాటు దాని విద్యార్థి విభాగం ఛత్రా లీగ్‌పై ఉస్మాన్ హాదీ సోషల్ మీడి యా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఛత్రా లీగ్‌తోపాటు దానితో సంబంధం ఉన్న ఇతర గ్రూప్‌ల సభ్యులకు ఆ వ్యాఖ్యలు ఆగ్రహాన్ని తెప్పించాయి. రాజకీయ ప్రతీకారం వల్లే ఈ హత్య జరిగిందని దర్యాప్తులో వెల్లడైంది' అని పోలీసులు వెల్లడించారు. మిర్‌పూర్ మాజీ కౌన్సిలర్ తైజుల్ ఇస్లాం చౌధురీ అలియాస్ బప్పి ఆదేశాల మేరకే హాదీని హత్య చేసినట్లు చెప్పారు. హత్య ప్రణాళిక కోసం జరిగిన సమావేశంలో తైజుల్‌తోపాటు మాజీ ఎంపి ఎలియాస్ మొల్లా, జహంగీర్ కబీర్ నాయక్, షూటర్ ఫైజల్ కరీం మసూద్ పాల్గొన్నారని పేర్కొన్నారు. మసూద్.. విద్యార్థి విభాగం మాజీ నాయ కుడు. కాల్పులు జరిపిన వారిలో ఫిలిప్ అనే వ్యక్తి కూడా ఉన్నాడని చెప్పారు. వీరిద్దరితో పాటు ప్రధాన నిందితుడు ఆలంగీర్ షేక్ పరారీలో ఉన్నారనన్నారు. కాగా.. చిన్నప్పటి నుంచే ఉద్యమ భావజాలం కలిగిన హాదీ (32), 2024 జూలైలో అవామీలీగ్ నేత, నాటి ప్రధాని షేక్‌హసీనాకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో కీలక పాత్ర పోషించాడు.

## హీరోయిన్ కోసం భార్యను చిత్రహింసలు పెట్టిన డైరెక్టర్: పూనమ్‌కౌర్

**ముంబయి, జనవరి 7:** టాలీవుడ్ నటి పూనమ్ కౌర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పూనమ్ మాట్లాడుతూ, టాలీవుడ్‌లోని ఓ ప్రముఖ డైరెక్టర్ ఓ హీరోయిన్ కోసం తన భార్యను తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశాడని ఆరోపించింది. అతడు తన భార్యను దారుణంగా కొట్టడంతో ఆమె కోమాలోకి వెళ్లిపోయిందని, ఆసుపత్రిలో వారం రోజుల పాటు చికిత్స పొందాల్సి వచ్చిందని చెప్పింది. ఇలాంటి దారుణం జరిగినా ఆ భార్య ఎవరికీ చెప్పకుండా మౌనంగా ఉండిపోయిందని, అన్యాయం జరిగినా బయటకు రాలేదని పూనమ్ విచారం వ్యక్తం చేసింది. ఆ హీరోయిన్ సినిమా ఈవెంట్లకు కూడా హాజరవుతూ ఉండేదని, ఈ విషయం తెలిసినప్పుడు తాను చాలా షాక్ అయ్యానని, మనుషులు ఇలా కూడా ఉంటారా అనిపించిందని చెప్పింది. అయితే, పూనమ్ ఆ డైరెక్టర్ పేరును మాత్రం బహిరంగంగా చెప్పలేదు. హీరోయిన్ ఎవరన్నది కూడా రివీల్ చేయలేదు. దీంతో సోషల్ మీడియాలో ఈ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# చట్టాలు ఉల్లంఘిస్తే వీసాలను రద్దుచేస్తాం

## అమెరికా కాన్సులేట్ తీవ్రస్థాయి హెచ్చరికలు



**వాషింగ్టన్, జనవరి 7:**భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం విద్యార్థులకు కీలక హెచ్చరిక జారీచేసింది. అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే వీసాలు రద్దు, దేశ బహిష్కరణ, భవిష్యత్తు ప్రయాణాలపై దీర్ఘకాలిక నిషేధం వంటి తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చింది. అమెరికా వీసా హక్కుకాదని, అది కేవలం ఒకప్రత్యేకమైన వెసులుబాటు మాత్రమేనని, దేశంలోకి ప్రవేశం అక్కడ నిబంధనలకు పాటించడంపైనే ఆధారపడి ఉంటుందని కార్యాలయం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా అమెరికా రాయబార కార్యాలయం పోస్టు పెట్టింది. అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే మీ విద్యార్థి వీసాకు తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి. మిమ్మల్ని అరెస్టు చేసినా లేదా ఏదైనా చట్టాన్ని ఉల్లంఘించినా, మీ వీసా రద్దు కావొచ్చు. మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే భవిష్యత్తులో అమెరికా వీసాలకు మీరు అనర్హులు అయ్యే ప్రమాదం ఉంది. అందుకే ఈ నిబంధనలను పాటించండి, మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేసుకోకండి. అమెరికా వీసా హక్కు కాదు, అది ఒక విశేషాధికారం మాత్రమేనని స్పష్టం చేసింది. అమెరికాలో వలస నిబంధనల అమలుపై పర్యవేక్షణ పెరిగిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి. విదేశీయులు చట్టపరంగా మాత్రమే అమెరికాలో నివాసం కొనసాగించాలని అధికారులు తరచుగా హెచ్చరిస్తున్నారు. దీనికి తోడు డిసెంబర్ 26 నుండి నాన్‌యూస్ పౌరులు (గ్రీన్ కార్డ్ హోల్డర్లతో సహా) అందరికీ సరిహద్దు పాయింట్ల వద్ద తప్పనిసరి బయోమెట్రిక్ తనిఖీలు అమల్లోకి వచ్చాయి. కొత్త నిబంధన ప్రకారం, అమెరికన్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సిబిపి) అధికారులు విమానాశ్రయాలు, సరిహద్దులు, సముద్ర మార్గాల ప్రవేశ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద నాన్‌యూఎస్ పౌరులందరి ఫోటోలు తీసుకుంటారు. 14 ఏళ్ల లోపు పిల్లల నుండి 79 ఏళ్లు పైబడిన వృద్ధుల వరకు, దేశంలోకి వచ్చేవారు లేదా బయలుదేరే వారందరికీ ఈ విధానం వర్తిస్తుంది. భద్రత, వీసా గడువుకు మించి నివాసం ఉండటం వంటి ఆందోళనలను పరిష్కరించడమే ఈ బయోమెట్రిక్ వ్యవస్థ లక్ష్యం అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్ఎస్) తెలి పింది. గతంలో పైలట్ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమైన నిష్క్రమణ బయోమెట్రిక్ సేకరణ ఇప్పుడు తప్పనిసరి చేసింది.

## సంక్షిప్తంగా..

### వీధికుక్కలను షెల్టర్‌కు తరలించండి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 7:** వీధి కుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కుక్క కరిచే మూడ్‌లో ఉన్నప్పుడు దాని మనసును చదవలేరని, చికిత్స కంటే నివారణే ఉత్తమం అని ధర్మాసనం వ్యాఖ్యానిం చింది. గతేడాది నవంబర్ 7న సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లలో కుక్క కాటులపై ఆందోళన వ్యక్తం చేసింది. ఆ ప్రాంతాల్లో కుక్కల బెడద లేకుండా చూడాలని ఆదేశించింది. స్టెరిలైజేషన్, టీకాల తర్వాత షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. తిరిగి పట్టుకున్న స్థలాల్లో విడిచి పెట్టొద్దని ముగ్గురు న్యాయమూర్తుల ప్రత్యేక ధర్మాసనం పేర్కొంది.

### భార్య కొడుతోందంటూ కన్నడ నటుడు పోలీసులకు ఫిర్యాదు



**బెంగళూరు, జనవరి 7:** కన్నడ చిత్రపరిశ్రమలో నటుడిగా, టివి సీరియళ్ల ద్వారా గుర్తింపు పొందిన ధను శ్‌రాజ్, తన భార్య అర్షితపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.తన భార్య తనపై శారీరకంగా దాడి చేసిందని, వేధింపులకు గురిచేస్తోందని, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బెంగ ళూరులోని గిరినగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ధనుశ్ తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలప్రకారం అర్షిత తనకు సరిగా చెప్పకుండా విదేశాలకు వెళ్లింది. ఈ విషయంపై తాను ప్రశ్నించినందుకు ఆమె తనపై దాడి చేసిందని తెలిపారు. అంతేకాకుండా రౌడీలను పంపి కొట్టిస్తానని, అవసరమైతే చంపేస్తానని కూడా బెదిరించినట్లు ఆయన ఆరోపించారు.

### పాకిస్థాన్‌లో ఏకమవుతున్న ఉగ్రసంస్థలు



**ఇస్లామాబాద్, జనవరి 7:** ఉగ్రవాద మద్దతు సంస్థలకు ఆశ్రయం కల్పించడంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన పాకిస్థాన్ తాజాగా ఉగ్ర ముఠా లష్కరే తయ్యిబా (ఎల్ఇటి), హమాస్ నేతల సమావేశానికి వేదికగా మారింది.ఇటీవల పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలో పాకిస్థాన్ మర్కజే ముస్లింలీగ్ (పిఎంఎంఎల్) నిర్వహించిన కార్యక్రమంలో హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్ పాల్గొన్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అతడు లష్కరే తయ్యిబా కమాండర్ రషీద్ అలీ సంధుతో భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాన్ని మరింత పెంచుకోవడానికి ఈ సమావేశంలో చర్చలు జరిపినట్లు సమాచారం. వీరి సమావేశానికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాగా ఈ కార్యక్రమంలో పాక్ ఆర్మీ అధికారులు కూడా పాల్గొనడం గమనార్హం.



## మిలిటరీ శిక్షణలో చేరేందుకు సింగపూర్ వెళుతున్న లాలూ మనవడు

**పాట్నా, జనవరి 7:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ మనవడు ఆదిత్య సింగపూర్‌లో సైనిక శిక్షణకు వెళుతున్నాడు. రెండేళ్ల పాటు ఆయుధ శిక్షణతో పాటు యుద్ధ సన్నద్ధతకు సంబంధించిన ట్రెనింగ్ పొందనున్నాడు. ఈ విషయాన్ని ఆదిత్య తల్లి, లాలూ ప్రసాద్ యాదవ్ కూతురు రోహిణి ఆచార్య ఎక్స్‌లో వెల్లడించారు. రోహిణి ఆచార్య కుటుంబం సింగపూర్‌లో స్థిరపడిన విషయం తెలిసిందే. రోహిణితో పాటు ఆమె కుటుంబంలో అందరికీ భారత పౌరసత్వమే ఉంది. అయితే, వారంతా సింగపూర్ లో పర్మనెంట్ రెసిడెన్సీ స్టేటస్ పొందారు. సింగపూర్ చట్టాల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు రెండేళ్ల పాటు సైనిక శిక్షణ పొందాల్సి ఉంటుంది. సింగపూర్ పౌరులతో పాటు సింగపూర్ పర్మనెంట్ రెసిడెన్సీ పొందిన రెండో తరం పౌరులకు ఈ నిబంధన వర్తిస్తుంది. ఆదిత్యకు ఇటీవలే 18 సంవత్సరాలు నిండడంతో సైనిక శిక్షణకు హాజరవుతున్నాడు. రెండేళ్ల పాటు సాగే ఈ శిక్షణలో ఫిజికల్ ట్రెనింగ్ తో పాటు వివిధ ఆయుధాల వినియోగంపై ప్రాథమిక శిక్షణ అందిస్తారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారిని రిజర్వ్ దళాలుగా వ్యవహరిస్తారు. భవిష్యత్తులో యుద్ధం సంభవిస్తే ఈ రిజర్వ్ దళాల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది.

## అంబర్‌నాథ్ స్థానంకోసం ఒక్కటైన బిజెపి, కాంగ్రెస్



**అబర్‌నాథ్(మహారాష్ట్ర), జనవరి 7:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో విస్తుపోయే సమీకరణాలు నెలకొన్నాయి. అంబర్‌నాథ్ మున్సిపల్ మేయర్ ఎన్నిక కోసం కమలం, హస్తం ఒక్కటై డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేకు ఝలక్ ఇచ్చాయి. షిండే నేతృత్వంలోని శివసేనకు మేయర్ పదవి దక్కకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ సహకారం బీజేపీ తీసుకుంది. బీజేపీ, కాంగ్రెస్, ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) కలిసి అంబర్‌నాథ్ వికాస్ అఘాడి పేరుతో కొత్త కూటమిని ఏర్పాటు చేశాయి. ఈ కూటమి నుంచి బీజేపీ కౌన్సిలర్ తేజశ్రీ కరంజులే మేయర్‌గా ఎన్నికయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో సేన (షిండే వర్గం) అతిపెద్ద పార్టీగా అవతరించినా బీజేపీ రాజకీయ ఎత్తుగడతో అధికారం దక్కకుండా పోయింది. ఈ అనూహ్య పరిణామం మహారాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. బీజేపీ నుంచి 14 మంది, 12 మంది కాంగ్రెస్, నలుగురు ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), ఒక స్వతంత్ర కౌన్సిలర్ కలిపి కొత్త కూటమి బలం 32కు చేరింది. దీంతో బీజేపీకి కౌన్సిల్‌లో స్పష్టమైన మెజారిటీ లభించింది. ఈ పొత్తును మహారాష్ట్ర కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు అంబర్‌నాథ్ బ్లాక్ చీఫ్ ప్రదీప్ పాటిల్‌తో పాటు, కాంగ్రెస్ తరపున గెలిచిన కార్పొరేటర్లందరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇది పూర్తిగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కల్ అన్నారు. బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ పొత్తు ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఎవరైనా స్థానిక నేత సొంతంగా అలాంటి నిర్ణయం తీసుకుంటే, అది క్రమశిక్షణకు విరుద్ధం. అలాంటి పొత్తు ఏర్పడితే, దానిని రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశాం అని ఆయన తెలిపారు. ఈ పరిణామాలపై షిండే సేన తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాన్ని బలంగా నిపించే బీజేపీ, ఆ పార్టీతో చేతులు కలపడం అనైతికమని మండిపడింది. బీజేపీ సిద్ధాంతాలకు విరుద్ధమైన, అనైతిక కూటమిగా శివసేన నాయకులు విమర్శించారు. అధికారం కోసం బీజేపీ తన సిద్ధాంతాలను పక్కన పెట్టిందని ఆరోపించారు.ఇది పూర్తిగా వెన్నుపోటు రాజకీయమేనని శివసేన ఎమ్మెల్యేబాలాజీ కినికార్ దుయ్యబట్టారు.స్థానిక బీజేపీ నేతలు మాత్రం అభివృద్ధి, సుపరిపాలన కోసమే ఈ పొత్తు పెట్టుకున్నామని సమర్థించుకోవడం గమనార్హం.

## సచిన్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ నిశ్చితార్థం



**ముంబయి, జనవరి 7:** భారత క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ఇంట్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలైన సానియా చంధోక్ తో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా వీరి పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చిలోనే అర్జున్ సానియా వివాహం అంగరంగ వైభవంగా జరిపించేందుకు ఇరు కుటుంబ సభ్యులు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు టాక్. మార్చి 3, 4, 5 తేదీల్లో పెళ్లి వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకను అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు, కొద్దిమంది క్రికెటర్ల సమక్షంలో జరిపించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. టెండూల్కర్ కుటుంబానికి కాబోయే కోడలు సానియాది వ్యాపార నేపథ్యమున్న కుటుంబం. తను సచిన్ తనయ సారాకు మంచి స్నేహితురాలు కూడా.

## బిజెపి మహిళా కార్యకర్తపై పోలీసుల దాష్టీకం

**బెంగళూరు, జనవరి 7:** కర్ణాటకలోని హుబ్లీ నగరంలో దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా సవరణ విషయంలో తలెత్తిన వివాదమే ఈ ఘటనకు దారితీసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబం ధించిన వీడియో బయటకు రావడంతో ఈ అమానుషం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే హుబ్లి కేశ్వాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బిజెపి కార్యకర్త సుజాత హుండి నివాసంలో ఉంటున్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్ర మంలో భాగంగా ఆమె ఓటర్ల మ్యాపింగ్ చేప ట్టారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్పొరేట్ సువర్ణ కల్యకుంట్ల, సుజాతపై పోలీ సులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధా రంగా పోలీసులు సుజాతను అరెస్ట్ చేసేందుకు వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. మగ పోలీసులు తనపై దాడి చేసి, అసభ్య పద జాలంతో దూషిస్తూ, వివస్త్రను చేశారని బాధితురాలు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను పోలీసులు తోసిపుచ్చుతున్నారు.

సుజాత హుండి తనంతటతానే దుస్తులు విప్పుకుందని వారు చెబుతున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర హోంమంత్రి చర్యలు తీసుకోవాలని, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళతామని బిజెపి నేతలు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## రెండోదశ సర్‌లో 6.5కోట్ల ఓటర్ల తొలగింపు

**న్యూఢిల్లీ, జనవరి 7:** దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలితప్రాంతాల్లో పూర్తిచేసిన ఓటర్ల ప్రత్యేక రివిజన్ ద్వారా మొత్తం 6.5కోట్లమంది ఓటర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. రెండోదశ సర్‌ను గత అక్టోబరు 27వ తేదీ ప్రారంభించారు. మొత్తం 50.90 కోట్లమంది ఓటర్ల జాబితాలను పరిశీలించారు.12రాష్ట్రాలు, తొమ్మిది కేంద్రపాలితప్రాంతాల్లో ఈ జాబితాలను పరిశీలించారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత మొత్తం ఓటర్లు 44.40 కోట్లకు చేరారు.ఎన్నికల అధికారుల వివరాలప్రకారం తొలగించిన పేర్లపరంగా ఎఎస్‌డి లేదా ఆబ్సెంట్, బదలీ, చనిపోవడం, డూప్లికేట్ ఓటర్ ఐడిలు కలిగి ఉన్నట్లు సర్వేలో గుర్తించారు. గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణప్రాంతాల్లోనే ఈ లెక్కింపు పత్రాలు తక్కువ ఉన్నాయి. ముసాయిదా జాబితాలప్రకారం యుపిలో ముందురోజు జాబితానుప్రకటించారు. 12.55 కోట్లు ఓటర్లుండగా2.89 కోట్ల మందిని తొలగిం చినట్లు ప్రకటించింది. రెండోదశ సర్ అండమాన్‌నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, ఛత్తీస్‌ఘర్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి,రాజస్థాన్,తమిళనాడు, యుపి, పశ్చిమబెంగాల్‌లలో నిర్వహించారు. చివరిసారి ఓటర్ల ప్రత్యేకరివిజన రాష్ట్రాల్లో 2003ను ప్రాతిపదికగా తీసుకున్నారు. ఎక్కువ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను 2002నుంచి 2004మధ్య ఉన్నజాబితాలనే స్వీకరించారు. అక్రమవలసజీవులు ఎక్కువగా బంగ్లాదేశ్, మైన్మార్‌లనుంచి వస్తున్న వారిని కట్టడిచేసేందుకే ఈ సవరణ చేపట్టినట్లు ఈసీ చెపుతోంది.

## గ్రీన్‌లాండ్ స్వాధీనం..పరిశీలనలో సైనిక ఆప్షన్: వైట్‌హౌస్



**వాషింగ్టన్, జనవరి 7:** గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని, అది తమ జాతీయ భద్రతకు అవసరమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పునరుద్ఘాటించింది. దానిపై నియంత్రణ సాధిం చేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని వాడే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్‌సెక్రటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణఅవసరమని భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్ల డానికి అందుబాటులో ఉన్న అని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు.

## హిందువులు కానివారిపై ఆంక్షలు విధించాలి



**డెహ్రాడూన్, జనవరి 7:** హిందువులు కాని వ్యక్తులపై ఆంక్షలు విధించాలని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) నాయకురాలు డిమాండ్ చేశారు. హిందువుల కాని వారు గంగా ఘాట్‌లలో పవిత్ర స్నాన మాచరించడంపై నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో 2027లో అర్ధ కుంభమేళా జరుగనున్నది. ఈ నేపథ్యంలో వీహెచ్‌పీ నాయకురాలు సాధ్వి ప్రాచి మీడియాతో మాట్లాడుతూ కుంభమేళా ప్రాంతాన్ని అమృత క్షేత్రంగా ప్రకటించాలని, హిందువులు కాని వారి ప్రవేశంపై కఠినమైన ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొంత మంది మహిళలు ఢిల్లీ నుంచి హరిద్వార్‌కు వచ్చి దురుద్దేశంతో పవిత్ర స్నానాలు చేశారని సాధ్వి ప్రాచి ఆరోపించారు. హిందువుల పవిత్ర స్థలాల్లో ఇలాంటి జిహాదీ కార్యకలాపాలు కుంభమేళా వంటి మతపరమైన సమ్మేళనాలకు ముప్పు కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## సంక్రాంతికి 6,431 ప్రత్యేక బస్సులు

### స్పెషల్స్‌కు అదనపు చార్జీలు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. పండుగకు 6,431 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 9, 10, 12, 13 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇదే సమయంలో ఈ నెల 18, 19 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించిన తగిన ఏర్పాట్లు చేసింది. కాగా సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయని సంస్థ వెల్లడించింది. ఈ నెల 9, 10, 12,13 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 18, 19 తేదీల్లో మాత్రమే సవరించిన ఛార్జీలు అమల్లో ఉంటాయని, స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ ఛార్జీలే అమల్లో ఉంటాయని వెల్లడించింది. కాగా రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని వివరించింది.

## ఒఇసిడి విత్తన ఎగుమతులు ప్రోత్సహించాలి

### వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్-2047కు అనుగుణంగా రాష్ట్రం నుంచి ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒఇసిడి) విత్తన ఎగుమతులతో పాటు, సేంద్రియ ధ్రువీకరణను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్ సూచించారు. హైదరాబాద్‌లో బుధవారం విత్తన ధ్రువీకరణ అధికారుల అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం విత్తన ఎగుమతుల ధ్రువీకరణ, సేంద్రియ ధృవీకరణ పై నిర్వహించిన సమీక్ష సమావేశలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులకు ధ్రువీకరణ సేవలు అందించాలన్నారు. ఇదే సమయంలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ పైన రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సర్టిఫైడ్ ఆర్గానిక్ ఉత్పత్తుల పైన వినియోగ దారులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదేవిధంగా, తెలంగాణ రైజింగ్ 2047 కు అనుగుణంగా రాష్ట్రంలో ఒఇసిడి విత్తన ఎగుమతులను మరింత పెంచాలని వెల్లడించారు. అందు కోసం తగిన ప్రణాళిక తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణలో విత్తన ఎగుమతులకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్య

### ప్రేమించిన యువతి బలవన్మరణం తట్టుకోలేకే..

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జనవరి 7, ప్రభాతవార్త:** ప్రేమించిన యువతి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడడంతో తట్టుకోలేక ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. యాచారం మండలం మేడిపల్లికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు మహేష్(21) ఆటో డ్రైవరుగా పనిచేస్తుంటాడు. అతను అదే గ్రామానికి చెందిన బంధువుల అమ్మాయి (17)ని కొంతకాలంగా ప్రేమిస్తున్నాడు. పెళ్లి కూడా చేసుకుందామని అనుకున్నారు. కానీ ఈ నెల 6న ఆ యువతి ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. దీంతో మనస్తాపానికి గురైన మహేష్ బుధవారం ఉదయం బ్రాహ్మణపల్లి గ్రామంలోని జనచైతన్య వెంచర్‌లో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న హాయత్‌నగర్ పోలీసులు పూర్తి వివరాలు సేకరించి మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## ఇక మనదే అధికారం.. బిజెపిలోకి తిరిగి రండి!

### ఎమ్మెల్యేలపై ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు

### బిఆర్ఎస్ సొంత కుటుంబానికే భారం

### మొక్కుబడిగా అసెంబ్లీ సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో పదేళ్ల బిఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఇక రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అందువల్ల బిజెపిని వీడిన వారు తిరిగి వెనక్కి రావాలని పార్టీ ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మావైపు నుంచి జరిగిన ఒకటి, అర సంఘటనల వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందేతప్ప ఇది కాంగ్రెస్ బలమో, రేవంత్‌రెడ్డి పోరాటం కాదన్నారు. బిజెపి అధికారానికి మరో 10 అడుగుల దూరంలో ఉందనగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి నాయకులు వేర్వేరు కారణాలతో పార్టీని వీడటంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. భవిష్యత్లో తెలంగాణ సమాజం కోసం నిలబడేది బీజేపీ మాత్రమేనని, అందువల్ల బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన వారు తిరిగి బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడారు. కుటంబంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామని, సిద్ధాంతాలు ఇష్టపడి పనిచేసేవారినందరినీ స్వాగతిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విశ్వాసం పోయిందని, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు భారం అయిందన్నారు. వాళ్ల సొంత కుటుంబ సభ్యులకే పార్టీ భారంగా మారిందన్నారు.

అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ అసెంబ్లీ ఎందుకు ఛాట్ చేశారో వారికైనా అర్థమైందా? అని ప్రశ్నించారు. బిఆర్ఎఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఐదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నూటికి నూరు శాతం విఫలమైందన్నారు. 5 రోజులు సభలో కృష్ణా జలాలు, హిల్ట్ భూములపై ప్రధానంగా చర్చ జరిగుతుంటే బీఆర్ఎస్ ఎందుకు తోకముడుచుకు పారిపోయిందని రఘునందన్ రావు ప్రశ్నించారు. సభలో బీజేపీ సభ్యుల సంఖ్య తక్కువగానే ఉన్నాం. ఉన్న ఎనిమిది నుంచి మా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ కార్నర్ చేసేందుకు గట్టిగా కొట్లాడారని, ఈ సందర్భంగా మా బీజేపీ శాసనసభా పక్ష నేతను, సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు.

**సిఎం మాట్లాడితే 20 మంది ఎమ్మెల్యేలు ఉండరా?**

ముఖ్యమంత్రి దేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే 20 నుంది ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఇది కాంగ్రె పరిస్థితి వ్యాఖ్యానించారు.కృష్ణజలాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై సభలో చర్చ జరుగుతుంటే రేవంత్ రెడ్డి పక్కన 65 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సిన చోట 20 మంది కూడా లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో భవిష్యత్‌లో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపీని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## పంపకాలు కాని కృష్ణా జలాలు

### ప్రాజెక్టుల డిపిఆర్‌ల పరిశీలనకు బ్రేక్

### కృష్ణానది యాజమాన్య బోర్డు స్పష్టీకరణ

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** కృష్ణా జలాల పంపకాలు కాకపోవడంతో ఇప్పుడు ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొత్త సాగు నీటి ప్రాజెక్టులను చేపట్టే ప్రక్రియకు బ్రేక్ పడింది. రాష్ట్రాలకు నీటి వంపకాలు కానందున కృష్ణా బేసిన్ పరిధిలోని ఏ ప్రాజెక్టు డీపీఆర్‌ను పరిశీలించేందుకు ఎటువంటి అవకాశాల్లేవని కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్రాలు, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై విచారణ జరుగుతున్నందున డీపీఆర్‌లను పరిశీలించలేమని వెల్లడించింది. కాగా తెలంగాణ రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాల నీటి వంపకాలు కానందున కృష్ణా నది జలాల కేటాయింపులు ఇంత వరకు జరపలేదని, అయితే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం -2014ను ఉల్లంఘించి ప్రాజెక్టుల సామర్థ్యాలను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం డీపీఆర్‌లు సిద్ధం చేసిందని కేంద్ర జలశక్తి శాఖలో పాటు, కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఫిర్యాదు చేసింది. తెలంగాణలో ఏర్పాటు చేయతలపెట్టిన సాగు నీటి ప్రాజెక్టుల పనుల ప్రక్రియను ముందుకెళ్లకుండా నిలుపుదల చేయాలని కోరింది. కాగా శ్రీశైలం ప్రాజెక్టు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ భారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతుండగా, దీనికి కౌంటర్‌గా జూరాల ప్రాజెక్టు కేంద్రంగా భారీ ప్రాజెక్టులను చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. జూరాల ప్రాజెక్టు కేంద్రంగా 247 టీఎంసీల ప్రాజెక్టులతోపాటు 16 ప్రాజెక్టుల డీపీఆర్‌లను సిద్ధం చేయడానికి వీలుగా గత ఏడాది సెప్టెంబరులో ఆయా ప్రాజెక్టుల సూక్ష్మ సమాచారాన్ని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో అందించింది. ఉమ్మడి ఏపీకి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీలు, పోలవరం ప్రాజెక్టు నుంచి కృష్ణా డెల్టాకు ఏపీ తరలించే 80 టీఎంసీలకు బదులుగా సాగర్‌కు ఎగువన ఉన్న రాష్ట్రాలు ఆ మేరకు నీటిని వినియోగించుకోవచ్చనే స్వేచ్ఛతో కేటాయించిన దానిలో 45 టీఎంసీలను కూడా కలుపుకొని 1050 టీఎంసీలపై ప్రస్తుతం వాదనలు జరుగుతున్నాయి. పాత ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, భవిష్యత్‌లో కట్టే ప్రాజెక్టులను కూడా కలుపుకొని 904 టీఎంసీలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇక, శ్రీశైలం కేంద్రంగా ప్రస్తుతం 40 టీఎంసీలతో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ (ఎస్ఎల్‌బీసీ), 90 టీఎంసీలతో పాలమూరురంగారెడ్డి, మరో 30 టీఎంసీలతో డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతుండగా.. జూరాల కేంద్రంగా 247 టీఎంసీల ప్రాజెక్టులను చేపట్టాలని తెలంగాణ నిర్ణయం తీసుకోవడం కలకలం సృష్టించింది. ఈ మొత్తం పరిణామాలపై కేంద్రానికి ఏపీ ఫిర్యాదు చేసింది.

## భవిష్యత్తు అంచనాలకు రియల్‌టైమ్ డేటా కీలకం

### మొక్కజొన్న పరిశోధన కోసం రియల్‌టైమ్ డేటా సముపార్జన, రికార్డింగ్‌పై ప్రారంభమైన వర్క్‌షాప్

### లూథియానా (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్.జాట్



సమావేశంలో మాట్లాడుతున్న లూథియానా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైజ్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. జాట్

**హైదరాబాద్ (అత్తాపూర్) జనవరి 7, ప్రభాతవార్త :** మొక్కజొన్న పరిశోధనను మార్చడంలో డేటా ఆధారిత విధానాల ప్రాముఖ్యతను లూధియానాలోని ఐసిఎఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైజ్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. జాట్ నొక్కి చెప్పారు. ఎఐసిఆర్‌పి 'మొక్కజొన్నలో రియల్‌టైమ్ డేటా సముపార్జన, డేటా రికార్డింగ్' అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్ బుధవారం రాజేంద్రనగర్ నార్మ్‌లో ప్రారంభమైంది. రియల్‌టైమ్ డేటా సేకరణ కోసం అత్యాధునిక సాధనాలు, పద్ధతులు, మొక్కజొన్న పంటల్లో బలమైన అధిక దిగుబడినిచ్చే వాతావరణ నిరోధక సంకరజాతుల ఆవిష్కరణ తదితర అంశాలపై వర్క్‌షాప్‌లో చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెచ్.ఎస్. జాట్ మాట్లా దుతూ పంటలపై అధికారం కలిగిన కేంద్ర విత్తన కమిటీ, జాతీయ విత్తన రకాల రిజిస్టర్ ఏర్పాటును అందించే ప్రతిపాదిత ముసాయిదా విత్తన బిల్లు నుండి ఈ వర్క్‌షాప్ ఉద్భవిం చిందని, ఈ నిబంధనలు కేంద్ర విత్తన కమిటీ పరీక్ష కోసం సమర్పించిన రకాల సంఖ్యను గణనీయంగా పెంచుతాయన్నారు. ఈ పెరుగుదలను ఊహించి, ఐఐఎంఆర్ చర్చలు ప్రారంభించిందని, రియల్ టైమ్ డేటా సముపార్జన, రికార్డింగ్ వ్యవస్థల వైపు చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ఇది సమయాన్ని ఆదా చేయడమే కాకుండా అధిక నాణ్యత డేటా ఉత్పత్తిని కూడా నిర్ధారిస్తుందన్నారు.

గౌరవఅతిథిగా హాజరైన ఐసిఎఆర్‌ఎన్ఎఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లా దుతూ, ఎఐ సాధనాలతో భవిష్యత్తును అంచనా వేయడానికి రియల్‌టైమ్ డేటా చాలా కీలకమని అన్నారు. డేటా నిర్వహణ, రిపోజిటరీలు, కమ్యూనికేషన్ నిర్వహణ మరియు వ్యూహాలు, ఆహార వ్యవస్థలు రాబోయే రోజుల్లో ఎక్కువ పాత్ర పోషిస్తాయని అందువల్ల, ఐసిఎఆర్ వీటిపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోం దని ఆయన పునరుద్ఘాటించారు. ఐసిఎఆర్ డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎన్. ఛటర్జీ మాట్లాడుతూ మొక్కజొన్న ఉత్పత్తి పెరిగినప్పటికీ, ఉత్పాదకత, నాణ్యత పౌల్ట్రీ పరిశ్రమను మరింత ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాలు అని అన్నారు.

దేశంలో 45 రకాల మొక్కజొన్నలను పండిస్తారన్నారు. పిజెటిఎయూ డైరెక్టర్ (విత్తనాలు) డాక్టర్ ఎం.వి. నాగేష్‌కుమార్ మాట్లాడుతూ, విత్తన రకాల వాణిజ్యీకరణ, లైసెన్సింగ్ కోసం అనేక విత్తన కంపెనీలు సానుకూలంగా ముందుకు వస్తున్నాయని అన్నారు. 100 మొక్కజొన్న రకాలు విడుదలయ్యాయి. ఈ వర్క్‌షాప్ ఆచరణాత్మక ప్రదర్శ నలు, ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలను కూడా లక్ష్యం గా పెట్టుకుంది. ఈ ఫలితాలు భవిష్యత్ ఎఐసిఆర్‌పి మార్గదర్శకాలు, సహకార ప్రాజెక్టులను రూపొందించడంలో సహాయ పడతాయని అన్నారు.

ఈ వర్క్‌షాప్‌ను లూథియా నాలోని ఐసిఎఆర్‌ఐఐఎంఆర్ నుండి డాక్టర్లు ఎన్ సునీల్, భూపేందర్ కుమార్, ఎస్‌ఎల్ జాట్, అభిజిత్ దాస్ సమన్వయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సునీల్, వివిధ ఐసిఎఆర్ సంస్థలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయాలు, ప్రైవేట్ రంగ భాగస్వాముల నుండి 50 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త పార్టీని నడపడం చాలాకష్టం

### మీడియా ప్రతినిధులతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయటం, ఆమె నూతన పార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించటంపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పందించారు. బుధవారం ఆయన శాసన మండలిలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. మొదట కవిత రాజీనామా పత్రాన్ని పిఎ ద్వారా పంపించారు. బయట ప్రెస్‌మీట్‌లో రాజీనామా లేఖ పంపించిన్నట్లు మాట్లాడారు..ఇలా చేస్తే రాజీనామా అమోదించలేం కదా..! రీసెంట్‌గా తనను చాంబర్‌లో కలిసి రాజీనామా అమోదించాలని కోరారు. సభలో ఒక్కసారి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. రిజైన్ చేసేవారు ఎవరికైనా మాట్లాడే అవకాశం ఇవ్వాలి, అందుకే అవకాశం ఇస్తే సభలో మాట్లాడుతూ ఆమె రాజీనామా ఎందుకు చేస్తున్నారో చెప్పారు. కవిత నూతన పార్టీ ఏర్పాటు ప్రకటనపై ఆయన స్పందిస్తూ ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో కొత్తగా పార్టీని స్థాపించి నడపడటం చాలా కష్టం, కొత్త పార్టీ వచ్చినా మనుగడ సాగించడం కష్టమని అభిప్రాయపడ్డారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఇది అంత సులువు కాదని తన అభిప్రాయమని పేర్కొన్నారు.ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడతారనే దానిపై స్పష్టత లేదని అన్నారు. కాలుష్యం నివారణకు పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయిం తీసుకుందని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని ఆయన తప్పుబట్టారు.

## ఈగల్ పోలీసులకు పట్టుబడిన రాజస్థాన్ డ్రగ్స్ స్మగ్లర్



రాజు భాస్కర్ (ఫైల్)

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** హైదరాబాద్‌తో పాటు శివార్లలో వుంటూ వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకుంటూ ఓపియంసహా ఇతర మా దకద్రవ్యాలకు అలవాటు పడిన ఉత్తరాది యువ కులను లక్ష్యం చేసుకుని డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన ఓ స్మగ్లర్‌ను ఈగల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లా రూపాథాయ్ ప్రాంతానికి చెందిన రాజేందర్ అలియాస్ రాజు భాస్కర్ (31) కొన్నేళ్లుగా రాజస్థాన్ నుంచి ఓపియంతోపాటు ఎండిఎంఎ రకం మాదక ద్రవ్యాలను హైదరాబాద్‌కు బస్సు, రైలులో తరలించి అమ్మసాగాడు. ఈ క్రమంలో ఇతను దండిగానే సంపాదించాడు. ఇతని కదలికలపై నిఘా వుంచిన ఈగల్ పోలీసులు బుధవారం ఉదయం పేట్‌బషీరాబాద్ వద్ద కాపు కాయగా దొరికిపోయాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద 200 గ్రాముల ఎండిఎంతోపాటు 60గ్రాముల ఓపియం, ఒక సెల్‌ఫోన్ పట్టుబడింది. నిందితుడిని అరెస్టుచేసిన ఈగల్ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం పేట్ బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో డ్రగ్స్ సరఫరాదారులుగా రాజస్థాన్‌కు చెందిన అనిల్ మోహన్‌రాం, ముఖేష్‌జాట్, పూనా రాం, మధ్యప్రదేశ్‌కు చెందిన ధన్‌రాజ్ అలియాస్ ఓంప్రకాష్ ఉండగా వారి కోసం గాలిస్తున్నారు. ఈ కేసులో రాజేందర్ నుంచి నగరానికి చెందిన 10 మంది రెగ్యులర్‌గా డ్రగ్స్ కొంటున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

## ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, పరిశీలకులను నియమించిన ఏఐసిసి

### తమిళనాడు, పుదుచ్చేరిలో పార్టీ పరిశీలకుడిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** ఐదు రాష్ట్రాల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరగనున్న వివిధ రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను నియమిస్తూ ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి వేణు గోపాల్ పార్టీ తరపున ఉత్తర్వులు జారీ చేశారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు,పుదుచ్చేరి రాష్ట్రలలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడిగా రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించారు.

తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలలో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించడంతో పాటు ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సమన్వయం జరిపి ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయడంలో పార్టీ పరిశీలకులది క్రియా శీలక పాత్ర ఉంటుంది.ఆ రెండు రాష్ట్రాలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ముఖుల్ వాస్నిక్,ఖాజీ మొహమ్మద్ నిజాముద్దీన్‌లను పరిశీలకులుగా నియమించారు. అస్సాంకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల పరిశీలకులుగా భూపేశ్ భగేల్, కర్ణాటక డిప్యూటీ సిఎం డికె. శివకుమార్, బందు తిర్కీ నియమితులయ్యారు. కేరళకు పార్టీ పరిశీలకులుగా సచిన్ పైలెట్, కె.జె.జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హీ, కన్హయ్యా కుమార్ నియమితులయ్యారు. పశ్చిమబెంగాల్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల పరిశీలకులుగా సుదీప్ రాయబర్మన్, షకీల్ అహ్మద్‌ఖాన్, ప్రకాశ్ జోషి నియమితులయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యూహాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక,ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేయడంలో పార్టీ పరిశీలకులకు కీలక పాత్ర పోషించనున్నారు.

## రాజీవ్‌గాంధీ అండర్-19 ఆల్‌ఇండియా క్రికెట్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ అండర్-19 ఆల్ ఇండియా క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభమయింది. బుధవారం అంబర్‌పేట వాటర్ వర్క్స్ గ్రౌండ్‌లో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు ఆది అవినాష్, ప్రధాన కార్యదర్శి శంబుల శ్రీకాంత్‌గౌడ్‌ల నిర్వహణలో రాష్ట్ర మైనరిటీ సంక్షేమశాఖ మంత్రి, భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ టోర్నమెంట్‌ను ప్రారంభించగా, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా టోర్నమెంట్‌ను నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ ఈనెల 10వ తేదీ సాయంత్ర ఎల్‌బీ స్టేడియంలో జరుగుతుందని, రాష్ట్ర క్రీడల శాఖమంత్రి వాకిటి శ్రీహరి ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తారని వివరించారు. త్వరలో సీఎం స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామని ప్రకటించటం అభినందనీయమని కొనియాడారు. మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీతో అత్యంత సన్నిహిత సంబంధం ఉన్న హనుమంతరావు గత 19 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించటం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, గణేష్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ కె.శివసేనరెడ్డి, ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోతా రోహిత్ ముది రాజ్, టీజీఎం ఈఆర్ఐ ఈఎస్ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, జాతీయ సీఎఫ్ఐ అధ్యక్షులు హైయెస్ట్ సాదిక్ పాషా, ప్రధాన కార్యదర్శి అమర జిత్‌కుమార్, టెక్నికల్ సెక్రటరీ రజనీకాంత్, మాజీ కార్పొరేటర్‌లు జ్ఞానేశ్వర్ గౌడ్, నారాయణస్వామి, దిడ్డి రాంబాబు, లకుపతి యాదగిరి, శ్రీధర్‌గౌడ్, మురళీకృష్ణ, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభిస్తున్న క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వి.హనుమంతరావు, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తదితరులు

## బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ డిజి జైతీర్థ్ జోషికి హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** బ్రహ్మోస్ ఏరోస్పేస్ డీజీ జైతీర్థ్ జోషికి హౌకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయన నియామకంపై క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ డీజీగా 2024 డిసెంబర్ 1న జై తీర్థ్‌ను రక్షణ శాఖ నియమించింది. ఆయన నియామకాన్ని సవాలు చేస్తూ డీఆర్డీవో సీనియర్ సైంటిస్టు శివ సుబ్రమణ్యం కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. దీంతో జైతీర్థ్ నియామకాన్ని క్యాట్ రద్దు చేసింది. క్యాట్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ జైతీర్థ్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం క్యాట్ ఆదేశాలపై స్టే విధిస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## కీసరలో మేకలు, గొర్రెల నుంచి రక్తం తీయడంపై తీవ్రంగా స్పందించిన కేంద్రం

### హర్యానాకు రక్తం తరలిస్తున్నట్లు వెల్లడి

### కీలక నిందితుడు నికేష్ కోసం గాలింపు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కీసరలో మటన్ షాపుకు వధించే నిమిత్తం తీసుకువచ్చిన మేకలు, గొర్రెలకు ఎలాంటి మత్తు ఇవ్వకుండానే, అవి బతికి వుండగానే నేరుగా సిరంజిలు గుచ్చి రక్తాన్ని తీస్తూ వాటిని ప్రైవేటు ల్యాబ్‌కు అమ్ముతున్న వైనంపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర సర్కారును ఆదేశించడంతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు రంగంలో దిగి నగరంలో ని కాచిగూడలో గల సిఎన్‌కె ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ అనే సంస్థపై దాడులు చేశారు. ఈ సందర్భంగా మేకలు, గొర్రెల నుంచి తీసిన వెయ్యి లీట ర్ల రక్తం బ్యాగులను డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు జప్తు చేశారు. దీంతో పాటు ఆ సంస్థలో వున్న ఇంకొన్ని వస్తువులను, పత్రాలను కూడా జ ప్తు చేశారు. మటన్ షాపు యజమాని సోను సుందర్‌తో పాటు నకిలీ వెటర్నరీ వైద్యుడు సంజయ్ కిరాతక చర్యలకు ఆ మూగ జీవాలు బతికి వుండ గానే జీవచ్ఛవాలుగా మారి రక్తహీనత కారణంగా గంటా రెండు గంటల్లోపే చనిపోవడం తెలిసిందే. ఈ ఘటనలో సోను సుందర్‌తో పాటు సంజయ్ ను అరెస్టు చేయగా సిఎన్‌కె ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ నిర్వాహకుడు నికేష్ కోసం గాలిస్తున్నారు. కాగా ఇక్కడకు వచ్చిన జంతు రక్తాన్ని హ రియాణాలోని పోలి మెడిక్యూర్ అనే ల్యాబ్‌కు పంపుతున్నట్లు తేలింది. దీనిని అక్కడ ఏం చేస్తారనేదానిపై డ్రగ్స్ కంట్రోల్ విభాగంతో పాటు పోలీ సులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనలో వీరితో పాటు ఇంకా ఎవరిదైనా పాత్ర వుందా...? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

## మార్చి 31 డెడ్‌లైన్‌కు మావోయిస్టు పార్టీ విరుగుడు వ్యూహం

### అబూజ్‌మడ్ నుంచి సురక్షిత ప్రాంతాలకు భారీగా మావోయిస్టులు వలస?

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** వచ్చే మార్చి నెలాఖరుకు దేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం అందుకు అనుగుణంగా ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ నిర్వహిస్తుండడం తెలిసిందే. వేల సంఖ్యలో భద్రతా బలగాలు నక్సలైట్ల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండడం విదితమే. ఈ క్రమంలోనే ఛత్తీస్‌ఘడ్ సహా పలుచోట్ల ఓవైపు ఎన్‌కౌంటర్లు, మరోవైపు భారీగా లొంగుబాట్లు జరుగుతున్నా యి. అయితే మావోయిస్టులు మాత్రం కేంద్రంతో అమీతుమీకి సిద్ధమవుతున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఇప్పటి వరకు నక్సలైట్లు తమ ఆయుధాలతో లొంగిపోతారని భావించిన కేంద్రానికి తాజాగా వెలుగు చూస్తున్న సమాచారం కొంత ఇబ్బందికరంగా వుందని తెలిసింది. ఆపరే షన్ కగార్ కారణంగా చెల్లా చెదురైన పార్టీ క్యాడర్‌ను మళ్లీ ఎలాగైనా ఒకచోటికి చేర్చేందుకు మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి కేంద్రానికి సమాచారం అందినట్లు తెలిసింది. మార్చి 31వ తేదీ సమీపిస్తుండడంతో నక్సలైట్లను ఏరివేసేందుకు భద్రతా బలగాలు ముందుకు కదలుతుండడంతో మావోయిస్టులు దీనికి విరుగుడుగా తమ క్యాడర్‌లో చాలా మందిని మైదాన ప్రాంతాలకు వెళ్లి అక్కడ తమ కు తెలిసిన వారి ఇళ్లలో, నమ్మకస్తులైన వారి ఇళ్లలో కొంతకాలం వుండాలని, వివరాలు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడాలని పురమాయిం చినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో అడవులను వదిలి బయటకు కావడం కష్టమే అయినా ఈ విషయంలో ఎలాగైనా రావాల్సిందేనని, పార్టీ బతకాలం టే ఈ సమయంలో కచ్చితంగా ధైర్యం చేయాలని అగ్ర నాయకత్వం పేర్కొనట్లు తెలిసింది. మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం ఆదేశాల దరిమి లా ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్ కోట అబూజ్‌మడ్ నుంచి వందల సంఖ్యలో మావోయిస్టులు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. ఇందులో కొందరు ఆయుధాలతో వెళ్లగా మరికొందరు తమ ఆయు ధాలను అబూజ్‌మడ్‌లోనే సురక్షిత స్థావరాలలో దాచివుంచారని సమాచారం. అ బూజ్‌మడ్‌ను వీడిన నక్సలైట్లు మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలకు వలస వెళ్లినట్లుగా నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలలో నక్సల్స్ సానుభూతిపరుల ఇళ్లలో సోదాలు చేయాలని ఆదేశాలు అం దాయి. ఇటీవల తెలంగాణకు వచ్చి దొరికిపోయిన పలువురు నక్సలైట్లు కూడా ఇదే కోవకు చెందిన వారుగా ప్రచారం జరుగుతోంది.



మక్కామసీదును సందర్శించిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్

# రంజాన్ సందర్భంగా మక్కామసీదులో అన్ని వసతులు కల్పిస్తాం

## మంత్రి మహ్మద్ అజారుద్దీన్

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 7, ప్రభాతవార్త :** రంజాన్ మాసం సందర్భంగా చారిత్రక మక్కామసీదులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండ ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజా రుద్దీన్ బుధవారం సాయంత్రం మక్కామసీదును సందర్శించారు. శానిటేషన్, భద్రత, విద్యుత్, మంచినీటి సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండ మక్కామసీదులో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. విద్యుత్, మంచి నీరు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందని ఆయన తెలియజేశారు. చారిత్రక మక్కామసీదుతో పాటు మంత్రి మహ్మద్ అజారుద్దీన్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని షాహి మసీదును సందర్శించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, టిఎంఆర్ ఈఐఎస్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీం ఖురేషీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి సఫియుల్లాతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ లెర్న్ 'ఇన్ఫినిటీ వన్' ప్రారంభం

## తరగతులు 4-12 కోసం ప్రీమియం వ్యక్తిగత 1:1 ఆన్‌లైన్ ట్యూషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫారమ్‌లలో ఒకటైన ఇన్ఫినిటీ లెర్న్, అలాగే శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఒక ముందడుగైన ఈ సంస్థ, నేడు 'ఇన్ఫినిటీ వన్' అనే ప్రీమియం వ్యక్తిగత 1:1 ఆన్లైన్ ట్యూషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం సిబిఎస్ఈ, ఫౌండేషన్, జెఈఈ, నీట్ వినినిగి విభాగాల్లో తరగతులు 4 నుంచి 12 వరకు చదువుతున్న విద్యార్థుల కోసం రూపొందించబడింది. నేటి విద్యా వ్యవస్థలో ఉన్న ఒక ప్రధాన సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో ఇన్ఫినిటీ వన్ రూపుదిద్దుకుంది. విద్యార్థులకు చదువు సంబంధిత కంటెంట్ అందుబాటులో ఎక్కువగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత శ్రద్ధ, సమయానుకూల ఫీడ్‌బ్యాక్, క్రమబద్ధమైన అకడమిక్ సపోర్ట్ లోపిస్తున్నాయి. ఈ ప్రోగ్రామ్ ద్వారా 100శాతం లైవ్ 1:1 క్లాసులు, ప్రత్యేకంగా కేటాయించిన ఉపాధ్యాయులతో నిర్వహించబడతాయి. దీని వల్ల ప్రతి విద్యార్థి వేగం, బలాలు, మెరుగుదల అవసరాలకు అనుగుణంగా బోధన జరుగుతుంది. ప్రతి విద్యార్థి ఒక సమగ్ర ఇండక్షన్ దయాగ్నోస్టిక్ ప్రక్రియతో ప్రారంభించి, స్కూల్ కరిక్యులమ్, పోటీ పరీక్షల లక్ష్యాలకు అనుసంధానమైన వ్యక్తిగత అకడమిక్ ప్లాన్‌ను పొందుతాడు. లైవ్ క్లాసులతో పాటు, నిరంతర మూల్యాంకనాలు, చేతివ్రాత జవాబు పత్రాల మూల్యాంకనం, రికార్డ్ చేసిన సెషన్లు, సమగ్ర లెర్నింగ్ రిసోర్సులు, 24 గంటల సందేహ నివృత్తి సపోర్ట్ అందించబడుతుంది. 11వ 12వ తరగతి విద్యార్థుల కోసం, ఈ ప్రోగ్రామ్‌లో క్రమబద్ధమైన టెస్ట్ ప్రిపరేషన్, పనితీరు విశ్లేషణ, మానసిక శ్రేయస్సు (వెల్ బీయింగ్) సపోర్ట్ కూడా ఉటుంది. ఇది పరీక్షల ఒత్తిడిని తగ్గించి మెరుగైన సంసిద్ధతకు సహాయపడుతుంది. ఈ కొత్త కార్యక్రమం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సీఈవో, డైరెక్టర్ సుష్మా బొప్పన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భిన్నమైన అభ్యాస అవసరాలు, బలాలు, ఆశయాలు ఉంటాయి. ఇన్ఫినిటీ వన్ ద్వారా అకడమిక్ కఠినత, వ్యక్తిగత మార్గదర్శకత్వం, నిరంతర ఫీడ్ బ్యాక్ ఒకటిగా కలుస్తాయి. ఇది విద్యార్థులు తమ లక్ష్మాలను మించి సాధించడానికి అవసరమైన నిజమైన సహాయాన్ని అందిస్తుంది. క్రమబద్ధమైన విద్య, వ్యక్తిగత మొంటారింగ్ నిరంతర అభిప్రాయాల ద్వారా ప్రతి దశలో విద్యార్థులకు మద్దతు ఇచ్చి బలమైన పునాదులు నిర్మించి ఉన్నత లక్ష్యాలను ప్రోత్సహించి, స్థిరమైన అభివృద్ధిని సాధిస్తుంది అని తెలిపారు. ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండింగ్ సీఈవో ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ ఇన్ఫినిటీ వన్‌లో సిలబస్ పూర్తయిందా అని మేము అడగం, విద్యార్థి ఆ సమస్యను పరిష్కరించగలడా లేదా అన్నదే మేము చేస్తాం అని పేర్కొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కెవి.రమణాచారి తదితరులు

# ప్రాంతీయ వివక్ష వల్ల గుర్తింపు నోచుకోని ఆచ్చి వేణుగోపాలాచార్యులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) జనవరి 7, ప్రభాతవార్త :** సంగీత సాహితీ ధార్మిక వరేణ్యుడు అచ్చి వేణుగోపాలాచాచార్యులు గుర్తింపు కు నోచుకోక పోవటం కు ప్రాంతీయ వివక్షత అని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రాసిన వందల పాటలలో ఘంటసాల గానం చేసిన నమో వెంకటేశ, వెంకటేశ్వర సుప్రభాతం వంటి ప్రసిద్ధ గీతలు ఉన్న తెలంగాణ వారు కనుక అంతగా పట్టించుకోలేదు అని చెప్పారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయగానసభలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం (ఘంటసాల) కర్త, సినీకవి, దర్శకుడు, పాంచరాత్రాగమ శాస్త్రప్రవీణ, సాహితీవేత్త ఆచ్చి వేణుగోపాలాచార్య శతజయంతి ప్రారంభోత్సవ వేడుకలు ఆచ్చి కుటుంబ పరివారం ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కెవి.రమణాచారి మాట్లాడుతూ సంగీత సాహిత్య ఆధ్యాత్మిక, ధార్మిక వరేణ్యులు అచ్చి వేణుగోపాల చార్యులు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వేణు గోపాల్ వంటి మహామహులు విస్మరించటం వల్ల నే అన్నారు దాశరథి సి నారాయణ రెడ్డి కన్నా సినిమా లో గొప్ప పాటలు రాసిన వేణు గోపాల్ ను మరచి పోయిన తెలంగాణ సమాజం కు ఆయన రచనలు పాటలు తెలియ చెప్పాలి అని శత జయంతి సంవత్సరం అంతా ఈ కార్యక్రమం చేపట్టాలి అని ఆకాంక్ష వ్యక్తం చేశారు వొక్క పాట చాలు పట్నం లో షాలి బండ నాడు ప్రజలను మై మరపించింది అన్నారు. అధ్యక్షత వహించిన డాక్టర్ ఏ వై చారి మాట్లాడుతూ ఆగమ శాస్త్రం లో దిట్ట వేణుగోపాచారులు అని ఆయన మంత్ర ఉచ్చారణ అద్భుతం అన్నారు యాదగిరి గుట్ట దేవాలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహా చార్యులు మాట్లాడుతూ యాదగిరి గుట్ట ప్రధాన అర్చకులు గా వేణు గోపాల్ తమకు మార్గ నిర్దేశనం చేశారని చెప్పారు ఆయన యజ్ఞ యాగాలు నిర్వాహణలో విశేష ప్రతిభా వంతుడు అని చెప్పారు వేదిక పై తిరుమల గ్రూపు చంద్ర శేఖర్ దైవజ్ఞ శర్మ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు వేణుగోపాలాచార్య కుమారుడు నరహరి కార్యక్రమ నిర్వహణ చేయగా తొలుత వి వి రామా రావు వ్యాఖ్యానం లో కన్నా రావు గాయత్రి నారాయణ లు వేణుగోపాలాచార్యులు రచించిన పాటలు మధురం గా గానం చేసి శ్రోతలను రంజింపజేశారు.

# వెనిజులా జలాల్లో రష్యానౌకను వెంబడించిన అమెరికా కోస్ట్‌గార్డ్!

**కారకాస్, జనవరి 7:** వెనిజులాకు అండగా నిలిచేందుకు వచ్చిన రష్యా జెండా ఉన్న నౌకను ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో అమెరికా దళాలు స్వాధీనంచేసుకునేందుకు యత్నించాయి. ఈ ట్యాంకర్‌ను పట్టుకునే ఆపరేషన్‌కకు మరినెరా అని పేరుపెట్టారు. ఈనౌక పేరు కూడా మెరినెరాయే కావడం గమనార్హం. అమెరికా కోస్ట్‌గార్డు, అమెరికా, యుకె నిఘా విమానాలు రష్యా జెండా ఉన్న నౌకవైపునకు దూసుకువచ్చాయి. ఎంహెచ్-6 లిటిల్‌బర్డ్ హెలికాప్టర్‌ను కూడా అమెరికా స్పెషల్ ఆపరేషన్స్ లో వినియోగించారు. ఐస్‌ల్యాండ్, స్కాట్‌ల్యాండ్‌మధ్య ఉత్తర అట్లాంటిక్‌ప్రాంత జలాల్లోకి వచ్చిన వెంటనే అమెరికా, బ్రిటన్ నావికా దళాలు అప్రమత్తం అయ్యాయి. బుధవారం ఈ జలాల్లోకి వచ్చినవెంటనే నౌక ప్రయాణ దిశను మార్చింది. వెంటనే పసిగట్టిన అమెరికా నేవీ బృందాలు ఈ నౌకను సీజ్‌చేసేందుకు దాడికి యత్నించాయి.

ఈశాన్యంవైపు పయనిస్తున్న ఈనౌక అకస్మాత్తుగా ఆగ్నేయం దిశగా వెళ్లడంపై అను మానాలు పెరగడంతో సమీపానికి వెళ్లేప్రయత్నాలు చేసాయి. అమెరికా సమీపిస్తున్నదన్న భయంతోనే ఇలా చేసిందన్న వాదన కూడా ఉంది. అమెరికా మిలిటరీ యూరోపియన్‌కమాండ్ ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు ధృవీకరించింది. అమెరికా ఆంక్షలను ఉల్లంఘించినందుకు గాను ఈ నౌకను సీజ్‌చేసినట్లు వెల్లడించింది. ఈ సంఘటనపై రష్యా అధికారిక టివి ఆర్టీ ఫోటోలను విడుదలచేసింది. మసకబారిన ఈ చిత్రాల్లోఒక హెలికాప్టర్ తమ ట్యాంకర్‌వైపు దూసుకువస్తున్నటు ప్రకటించింది. అమెరికా సైనికదళాలు ఈ నౌకపైకి వచ్చేందుకు ఆపరేషన్‌చేస్తున్నాయని కూడా ఆరోపించింది. వాస్తవానికి బెల్లావన్ అనే ఈ ట్యాంకర్‌పై అమెరికా 2024లో ఆంక్షలు విధించింది. ఆ తర్వాత మెరినెరాగా పేరు మార్చింది. ఇరాన్‌నుంచి వెనిజులాకు ఈ ట్యాంకర్ వెళుతోంది.

అమెరికా దాడికి వస్తుందని గుర్తించిన ఈనౌక తన దిశను మార్చుకని వెనక్కివచ్చి అట్లాంటిక్‌లోకి వచ్చేసింది. ఈ నౌకపై అనుమానాలు రావడంతో అమెరికాకు చెందిన అనేక నిఘా విమానాలు చుట్టుముట్టాయి. ఐస్‌ల్యాండ్‌లోని అమెరికా బేస్‌లనుంచి ఈ విమానాలు చక్కర్లుకొట్టాయి. అయితే ఈ ట్యాంకర్‌పై దాడిచేయడం ఇదేమీ కొత్తకాదు. గత డిసెంబరులో కూడా వెనిజులా



సమీపంలో బోర్డింగ్‌చేసే సమయంలో కూడా అమెరికా దళాలు దాడికి యత్నించాయి. వెనువెంటనే ఈ నౌకకు రష్యా జెండా తగిలించి రష్యా అధికారిక షిప్పింగ్‌రిజిస్ట్రీలోనమోదుచేసారు. మరోసంఘటనలో అమెరికా కోస్ట్‌గార్డ్‌కూడా మరో వెనిజులా లింక్ ఉన్న ట్యాంకర్‌ను లాటిన్ అమెరికా జలాల్లో వెంబడించింది.

# అంబేద్కర్ వర్సిటీలో అంతర్జాతీయ పరిశోధనా కేంద్రం 'బ్రిడ్జ్' ప్రారంభం

## సుప్రీంకోర్టు రిటైర్డ్‌జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 7, ప్రభాతవార్త:** దేశ పురోగతిలో అంబేద్కర్ కృషి అనిర్వచనీయమని సుప్రీమ్ కోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ డైలాగ్ ఆన్ గవర్నెన్స్ అండ్ ఈక్విటీ (బ్రిడ్జ్) పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లోతైన ఆలోచనలు, భావజాలాన్నీ ఈ సంస్థ ప్రతిధ్వనిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్త పర్చారు. విద్య, ఆర్థిక శాస్త్రం, పరిపాలన విధానంలో ప్రభావవంతమైన కృషి చేశారన్నారు. ఆర్టికల్ 70తో కుల వివక్షతను రద్దు చేయడం ఒక పెద్ద సంస్కరణ అన్నారు. బీఆర్ అంబేద్కర్ అన్వేషించని రచనలపై విద్యా కార్యక్రమాలను సవరించాలని సూచించారు. డాక్టర్ అంబేద్కర్ బౌద్ధమత పరివర్తనలను విస్తృతంగా చర్చించడానికి ఈ కేంద్రం ఉపయోగపడాలని ఆకాంక్షించారు. బీఆర్ అంబేద్కర్ ఇతర ఆలోచనల గురించి, ఆయన దూర దృష్టితో తీసుకున్న నిర్ణయాల గురించి విస్తృతంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అంబేద్కర్ త్యాగాలు కేవలం



సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, చిత్రంలో అతిథులు

సైద్ధాంతికమే కాకుండా సామాజిక అన్యాయాలకు, ముఖ్యంగా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అన్ని కులాలు సమానమేననే భావన వచ్చేలా నిరంతరం పోరాటం చేశారన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ సామాజిక న్యాయం, స్వేచ్ఛ, కులం, భాష, విద్య, సాధికారత వంటివి సమానత్వంలో అంతర్భాగమన్నారు. రానున్న రోజుల్లో ఈ అంతర్జాతీయ పరిశోధనా కేంద్రం అన్ని దేశాల పరిశోధకులకు మార్గదర్శిగా నిలువనుందని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన సామాజిక పరిశోధకులతో పలు కమిటీలను ఏర్పాటు చేసి బ్రిడ్జ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేలా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. మోలుగరమ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ చేపట్టే వివిధ విద్యా పరిశోధన కార్యక్రమాలు, ఫెలోషిప్లు, కార్యకలాపాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం, న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయంలోని అంబేద్కర్ ఇనిషియేటివ్స్ కన్వీనర్, చరిత్ర విభాగ అధ్యాపకురాలు ప్రొ. అనుపమ రావు ముఖ్య వక్తగా జూమ్ లో హాజరై ఏ డైలాగ్ ఆన్ అంబేద్కర్ ఇన్ హిస్ టైం అండ్ అవర్స్ అనే అంశంపై మాట్లాడారు. ఆచార్య ప్రొఫెసర్ అనుపమ రావు మాట్లాడుతూ బ్రిడ్జ్ కేవలం ఒక సంస్థ కాదని, జ్ఞాన భాగస్వామ్య వేదిక అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ వి.ఎస్. ప్రసాద్, ఉన్నత విద్య మండలి మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఓ యూ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్, మల్లెపల్లి లక్ష్మయ్య, శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మల్లేష్ సంకశాల, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ బాంగ్యా బుక్యా, ప్రొఫెసర్ వి. కృష్ణ, అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ గనుముల జ్ఞానేశ్వర్ తదితరులు ఈ సంభాషణలో పాల్గొని అంబేద్కర్ దార్శనికతను వివరించారు.

# కెసిఆర్ రాజకీయ సన్యాసం తీసుకునే సమయం ఆసన్నం

## కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రాజకీయ సన్యాసం తీసుకునే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి గేట్లు తెరిచారని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు కెసిఆర్ పార్టీ ఎమ్మెల్యేలతో, ఇతర ముఖ్య నేతలతో సమావేశమై తోలు తీస్తానంటూ బీరాలు తీశారని ఆయన తెలిపారు. 'కెసిఆర్ సార్ లేసిండు...ఇక తడాఖా చూపిస్తడు' అని బిఆర్ఎస్ నేతలు గొప్పగా చెప్పారని, చివరకు కెసిఆర్ అసెంబ్లీలో మూడు నిమిషాలు గడిపి ఫాం హౌస్‌కు వెళ్ళారని అన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యే టి.హరీష్ రావు సిక్స్ కొట్టబోయి చతికిలపడ్డారని ఆయన విమర్శించారు. కృష్ణా జలాల అంశంపై అసెంబ్లీలో చర్చించకుండా వాకౌట్ చేసి వెళ్ళిపోయారని ఆయన తెలిపారు. అసెంబ్లీలో చర్చించి, లోపాలు ఏవైనా ఉంటే ఎత్తి చూపించి, ప్రభుత్వానికి సరైన సలహాలు, సూచనలు చేసి ఉంటే బాగుండేదని ఎమ్మెల్యే యెన్నం అన్నారు.

# ఇకపై వారానికి రెండురోజులు ఫిర్యాదుల స్వీకరణ

## సోమ, శుక్రవారాల్లో రెండురోజులపాటు బీహార్‌లో గ్రీవెన్స్‌డే

**పాట్నా, జనవరి 7:** రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లోప్రజలనుంచి వినతులు స్వీకరించేందుకుగాను ఇకపై వారానికి రెండురోజులు తప్పనిసరిగా ఫిర్యాదులు స్వీకరించాలని బీహార్‌సీఎం నితీష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేసారు. సోమ, శుక్రవారాలు రెండురోజులు కూడా ఫిర్యాదులు స్వీకరణకే కేటాయించాలని, అధికారులు విధిగా హెడ్‌క్వార్టర్లలో ఉండాలని సూచించారు. తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై ఈ వార్తను పోస్టుచేసారు. దీనివల్ల పౌరులు నేరుగా అదికారులను కలిసి వినతులు నివేదించే వీలుకలుగుతుందని సత్వర పరిష్కారం కూడా నోచుకుంటుందని తెలిపారు. గ్రామపంచాయత్, పోలీస్ స్టేషన్, సర్కిల్, బ్లాక్, సబ్‌డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఈ రెండురోజుల ఫిర్యాదుల స్వీకరణ జరుగుతుందని వివరించారు. పౌరులతో మర్యాదగా ప్రవర్తించాలని అందరూ వారి ఫిర్యాదుల సత్వరపరిష్కారానికే కృషిచేయాలని కోరారు. క్షేత్రస్థాయినుంచి ప్రతి స్థాయిలోనూ ఫిర్యాదుల రిజిస్టరు నిర్వహించాలని, వాటిలో నమోదుచేయాలని, దీనివల్ల పరిష్కార ప్రగతి తెలుస్తుందన్నారు. ఈ నెల 19వ తేదీనుంచి అన్ని కార్యాలయాల్లో ఈ రెండురోజుల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కావాలని ఆదేశించారు. సామాన్యపౌరులకు ఈ విధానం ఎంతో మేలుచేస్తుందని, వారి జీవనశైలి మరింత సులువవుతుందని నితీష్‌కుమార్ చెప్పారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my clients **1. Mr. Bysani Nagavenkata Satyanarayana** S/o. Late Bysani Krishna Murthy, Age 68, Occ: Business, R/o. Jalvayu Towers, Secunderabad, **2. Mr. Maheshwar Konduri** S/o. Laxmi Kantham Konduri, Age 56, Occ: Business, Sri Nidhi Apts, Secunderabad have purchased the Plot No.38 admeasuring 267 Sq.Yards in Survey No.131, situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District from **1. Mr. Yedla Venkateshwara Rao** S/o. Y. Bhaskara Rao **2. Mr. Gampa Prasad** S/o. G. Ramulu under a Regd. Sale deed bearing Doc. No. 5822/2025. As per police certificate dt. 12.10.2023 issued by Nizamabad Police Station, the original sale deed link document i.e., sale deed doc. No. 1848/1988 registered at SRO Hayathnagar dated 20.02.1988 executed by **1. Mrs. Samala Shankraiah & others** in favor of Mr. Sandela Lingam was lost Therefore my client through this notice inform the general public at large that the link document shall not be used/Misused my purpose by anybody and it anybody doing so, the same will be at this own risk and if anybody is having any claim on the property may approach the under sign within (7) days from the publication.

**V MAHENDER REDDY**
**ADVOCATE**
R/o: Plot No. B-57, Phase-II, Allwyn Colony, Kukatpally
Hyderabad-500072
**PH: 9440538936**


# ఎల్ఐసి నుంచి సింగిల్ ప్రీమియం పాలసీ 'జీవన్ ఉత్సవ్'

## 12 నుంచి అందుబాటులోకి కొత్త పాలసీ

**న్యూఢిల్లీ, జనవరి 7:** ప్రభుత్వరంగ బీమాసంస్థ జీవితబీమా కార్పొరేషన్ కొత్త బీమా పాలసీ జీవన్ ఉత్సవ్‌ను అందుబాటులోకి తెచ్చింది. పొదుపు బీమా కోరుకునేవారికోసం ఒకే ప్రీమియం ఆప్షన్‌తో ప్రారంభించింది. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే జీవితాంతం ఆదాయం వస్తుంది. అంటే వందేళ్ల వరకూ కూడా వస్తుంది. నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, సింగిల్‌ప్రీమియం ప్లాన్. మార్కెట్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. ఎల్ఐసి లాభాలను పాలసీదారులకు చెల్లించదు. ఈనెల 12నుంచి కొనుగోలుకు అందుబాటులోకి వస్తోంది. 30 రోజులు వయసున్న పిల్లలనుంచి 65 ఏళ్ల వయసున్నవారు ఈపాలసీని ఎంచుకోవచ్చు. కనీస ప్రాథమిక బీమా మొత్తం ఐదు లక్షలు ఆపై ఎంతమొత్తం అయినా ఎంపికచేసుకోవచ్చు. గరిష్టపరిమితిలేదు.

పాలసీ కాలపరిమితి ప్రతి వెయ్యికి ఏటా రూ.40 చొప్పున గ్యారంటీ అడిషన్స్ జమ



అవుతుంటాయి. రెగ్యులర్ బెనిఫిట్ ఆప్షన్ పాలసీదారులు ఎంచుకునన వనయవధిని బట్టి అంటే ఏడునుంచి 17 ఏళ్లతర్వాత ఏటా ప్రాథమిక బీమా మొత్తంలో 10శాతం రాబడి లభిస్తుంది. ఎంపికసంవత్సరాన్ని బట్టి మరుసటిఏడాదినుంచి ఆదాయం వస్తుంది. వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా దీన్ని ఎంచుకోవచ్చు. ఫ్లెక్సీ ఇన్‌కమ్ బెనిఫిట్ ఆప్షన్ కింద పాలసీదారులు తమకు రావాల్సిన 10శాం రాబడులు తీసుకోకుండా ఎసల్ఐసివద్దనే దాచి ఉంచుకోవచ్చు.

ఈ మొత్తంపై సంస్థ వార్షికవడ్డీ 5.5శాతం చెల్లిస్తుంది. పాలసీదారులు తమ అవసరాలకోసం ఈ మొత్తం వెనక్కి తీసుకోవచ్చు. అప్పటివరకూ జమ అయిన మొత్తంలో 75శాతంవరకూ తీసుకోవచ్చు. పాలసీదారు మరణిస్తే నామినీకి పాలసీ మొత్తంతోపాటు అప్పటివరకూ జమ అయిన గారంటీ అడిషన్స్ అందుతాయి. గడువు తీరేవరకూ జీవించి ఉంటే మెచూరిటీ ప్రయోజనం కింద ప్రాథమిక బీమా మొత్తం సింగిల్‌ప్రీమియానికి 1.25 రెట్లు గారంటీడ్ అడిషన్స్ కలిపిచెల్లిస్తారు.

ఎల్ఐసి ప్రమాద వికలాంగ ప్రనయోజనాలరైడర్, ఎల్ఐసి నూనయటర్మ్ అష్యూరెన్స్ రైడర్ వంటివి జోడించుకోవచ్చు. ఇందుకు కొంత అదనపు ప్రీమియం చెల్లించాలి. వీటిని పొందేందుకు అర్హత ప్రమాణాలను నిర్దేశించారు.

# సాంస్కృతిక విధానాన్ని నిర్ణయించాల్సింది పౌర సమాజమే

## సాంస్కృతిక పాలసీ డాక్యుమెంట్‌పై ఆలోచనాత్మక చర్చ!

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 7, ప్రభాతవార్త :** సాంస్కృతిక విధానాన్ని ప్రభుత్వం నిర్ణయించడం సరి కాదని, పౌరసమాజమే దాన్ని నిర్ణయించాలని సాంస్కృతిక పాలసీ డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సమావేశం అభిప్రాయపడింది. తెలంగాణ కల్చరల్ పాలసీపై విశ్వనాథసాహిత్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం సాంస్కృతిక పాలసీ డాక్యుమెంట్‌పై చర్చ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సినీనటుడు, కవి, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి, డా.హరగోపాల్, డా.అనంత పద్మనాభరావు, డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రరావు, తెలుగు అకాడమీ మాజీ సంచాలకులు కె.యాదగిరి, రాఘవాచారి, భక్తవత్సల్, ప్రొఫెసర్జి, అజయ్, ప్రొఫెసర్ వి.ఎస్.ప్రసాద్ బాలస్వామి, హరిప్రసాద్ ప్రభృతులు ఈ చర్చలో పాల్గొన్నారు. మన సంస్కృతి విస్తృతమైనదని, .గతంలో కూడా సంస్కృతిపై చర్చ జరిగిందని, అయితే ఎక్కడా ఒక విధానంగా నిర్ణయింపబడలేదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఏ విధానమైనా మానవీయ సంస్కృతితో ముడిపడి ఉండాల న్నారు. తెలంగాణ ప్రాంతానికి వస్తే అది పోరాట, సంస్కృతి, ఉద్యమ సంస్కృతి..కల్చర్ పాలసీ నిర్ణయించే ముందు తెలంగాణ సాంప్రదాయాలను కాపాడేవిధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వెల్చాలకొండలరావు మాట్లాడుతూ సంస్కృతి గురించి ప్రభుత్వం చేసేదేం లేదన్నారు. సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో విద్వేషపు రాజకీయాలున్నాయని, వాటికివ్యతిరేకంగా విలువల్ని పెంపొందించాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ కల్చరల్ పాలసీ రూపొందించాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించి ఆ బాధ్యతలను సినీ దర్శకులు బి.నరసింగరావుకి అప్పగించింది. ఇందులో భాగంగా తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం..ప్రతిపాదన పేరుతో ఓ పత్రాన్ని సిద్ధం చేశారు. దీనిపై వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల అభిప్రాయాలను అంబటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, కె.రామచంద్రమూర్తి, జయరాజ్, నలిమెల భాస్కర్, భూపాల్, ఆచార్య ఎన్. భక్తవత్సల రెడ్డి, పెద్దింటి అశోక్ కుమార్, కందుకూరి రమేష్ బాబు, సానాయాదిరెడ్డి, డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, ఎస్ జీవన్ కుమార్, బి.ఎస్.రాములు, ఎ.రాజేంద్ర బాబు, డా.ఈమని శివ నాగిరెడ్డి, మాడభూషి శ్రీధర్, డాక్టర్ రమణాచారి తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. ఈ డాక్యుమెంట్ మరింత సమగ్రంగా వుంటుందని భావించి, విశ్వనాథ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో డాక్టర్ వెల్చాల కొండల రావు చర్చించారు. సాంస్కృతిక దిక్సూచి బి. నర్సింగ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత విలువైన పత్రాన్ని సమర్పించారు. సుదీర్ఘ సాహిత్య సాంస్కృతిక చరిత్ర కలిగిన ఈ తెలంగాణ మట్టిలో నిక్షిప్తమైన అనేక అంశాలను వెలికితీయడానికి, భద్రపరచడానికి, కొత్తవి సృజించటానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకొని పోయే ఒక గొప్ప ప్రణాళికను రచించి ప్రభుత్వానికి ప్రతిపాదించడం గొప్ప విషయం..వారి సూచనలను పరిగణనలోకి తీసుకుంటూనే, మరికొంత సమాచారాన్ని అదనంగా జోడిస్తే బాగుంటుందని కొండలరావు భావించి సమావేశాన్ని నిర్వహించడం విశేషం. మన తెలంగాణ నాటకాలు, జానపదాలు, ప్రాచీన కళారూపాలను బతికించుకోవటానికి తగు చర్యలు తీసుకోవాలి.. అంతరించిపోతున్న మన అదిమ వారసత్వ కళాసంపదను పరిరక్షించుకోవాలి. దూరదర్శన్ ప్రాధాన్యత.. ప్రాముఖ్యత, ఆవశ్యకత వర్తమాన కాలంలో దూరదర్శన్‌అస్తిత్వాన్ని అటానమస్ చేయడంవల్ల ఎలా బడ్జెట్ లేక కునారిల్లుతోంది. పాతికేళ్ళగా రిక్రూట్మెంట్ లేకపోవడం, ప్రైవేట్ ఛానల్స్ పోటీ ఎక్కువకావడం, వాటి పోటీకి తట్టుకొనినిలబడే ఆర్థిక వనరులు లేకపోవడం తదితర విషయాల పై చర్చ జరిగింది. ప్రస్తుతం అన్ని రంగాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ ..కొరవడుతున్నాయి. మీడియా లో విజువలైజేషన్‌ను సరిగా వాడుకోవడంలేదు.. దూరదర్శన్ జనాకర్షణ కార్యక్రమాలు రూపొందించాలి..ప్రభుత్వాలు, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలతో సంబంధాలు పెట్టుకోవడంలేదు. ప్రభుత్వ మీడియాను.. ప్రభుత్వ కార్యక్రమాలతో ఎలా అనుసంధించాలన్న విషయంపై చర్చజరిగింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోను ఈతరం దాదాపుగా మరిచిపోయారు. పురాతనమైన తెలంగాణ కళారూపాల పరిరక్షణకు డాక్యుమెంటేషన్ అవసరం వుందని వారు అభిప్రాయపడ్డారు.


తెలంగాణ ప్రభుత్వం
**క్యాతనపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, మంచిర్యాల జిల్లా**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

టెండర్ ప్రకటన నం.: E1/15/Kytply/Mplty/2025-26 తేది: 07.01.2026

క్ర.సం.(1)-(2) వివరణ: MGF/15వ FC గ్రాంట్ల క్రింద క్యాతనపల్లి మునిసిపాలిటీలో వివిధ అభివృద్ధి పని నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారంలో టెండర్లు కోరబడుతున్నవి. (3) పనుల యొక్క సంఖ్య: 01నం. అంచనా మొత్తం : 50.00 లక్షలు. డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 07.01.2026 సా.04.00గం. డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం: 12.01.2026 సా.04.00గం. వివరాలకు మునిసిపల్ కమిషనర్/మునిసిపల్ ఇంజనీర్, క్యాతనపల్లి, ఫోన్ నం: 8555848006 సంప్రదించవచ్చు. వెబ్‌సైట్ : www.eprocurement.gov.in.

సం/-. కమిషనర్, క్యాతనపల్లి మునిసిపాలిటీ.

DIPR.NO.13203-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 07.01.2026



తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘ కార్యాలయం-హుజూరాబాద్, జిల్లా, కరీంనగర్**
టెండర్ ప్రకటన

లేఖ నెం. E1/18/2025-26, తేది: 07.01.2026

హుజూరాబాద్ పురపాలక సంఘ పరిధిలో నగరాభివృద్ధి నిధులు మరియు MPLADS 2024-25 నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను అర్హత / ఆసక్తి కలిగిన రిజిష్టర్డు సివిల్ కాంట్రాక్టర్లు / అధీకృత డీలర్ల నుండి e-procurement ద్వారా ఆన్ లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 01. పనుల సంఖ్య (03 ) పనులు, 02. టెండర్ల విలువ: 705.00 లక్షలు, 03. బిడ్ డౌన్ లోడ్ ప్రారంభ తేది: 08.01.2026 ఉదయం 11.00 నుండి, 04. బిడ్ డౌన్ లోడ్ చివరి తేదీ మరియు సమయము: 19.01.2026, సాయంత్రం 4.00 గం. వరకు: 05. బిడ్లు తెరుచు తేదీ మరియు సమయము : 19.01.2026 సాయంత్రం 4.05 నుండి. ఇతర వివరముల కొరకు www.Tender.Telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు. సంబంధిత వివరముల కొరకు మునిసిపల్ ఇంజనీర్ గారిని సంప్రదించగలరు. N. సుధాకర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్-8501845507.

సం/- కమిషనర్, పురపాలక సంఘము, హుజూరాబాద్

DIPR.No.13216-PP/CL/Advt/1/2025-26, తేది: 07.01.2026



**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Rayapudi, Amaravati- 522 237 (A.P.)

NIT No. MAU61-USI0HB(OTH)/513/2025-HB/01 Dated: 07.01.2026

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

**Name of Work:** APCRDA-"Preparation of Parade ground, Parking area & formation of approach roads to venue for Republic Day celebrations-2026 in Amaravati Capital City, Amaravati, APCRDA"- **Estimate Cost:Rs.7.80 Crores.**

The bid can be downloaded on AP e-procurement portal from **08.01.2026 to 12.01.2026** up to **14.00 Hrs.** Due date for submission of Bid is **12.01.2026** up to **15.00 Hrs,** Technical bid opening **12.01.2026 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Chief Engineer,
H & B Offices, APCRDA, Amaravati.

# కొత్త పాస్ పుస్తకాలతో రైతుల్లో భరోసా



- ట్యాంపరింగ్‌కు తావులేదు, రికార్డులు సురక్షితం
- తప్పులు లేకుండా కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వండి
- గ్రామసభల్లో నిర్ధారించుకున్న తర్వాతే ముద్రణ
- రైతులకు నేరుగా పాస్ పుస్తకాలు అందజేత
- మీ భూమి.. మీ హక్కు రైతులకు ప్రభుత్వ హామీ
- 9న మండపేటలో పట్టాదారుపాస్ పుస్తకాల పంపిణి
- రెవెన్యూ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: రైతుల్లో నమ్మకం, భరోసా కల్గించేలా కొత్త పాస్ పుస్తకాలను అందచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తప్పులు లేకుండా రికార్డులను సరిచేసి కొత్త పాస్ పుస్తకాల పంపిణీ జరగాలని ఆదేశించారు. ఈ నెల 2వ తేదీ నుంచి మొదలైన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సీఎం చంద్రబాబు సమీక్షి ంచారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికా రులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల్లో నమ్మకం, భరోసా కలగాలి. భూ రికార్డుల్లో గతంలో జరిగిన తప్పులను సరిదిద్దాలి. కొత్త పాస్ పుస్తకాలను ముద్రించే ముందు గానే గ్రామసభల్లో ఆయా రైతుల నుంచి భూ వివరాలు నిర్ధారించుకోవాలి. ఆ తర్వాతే కొత్త పాస్ పుస్తకాలను ముద్రించాలి. రికార్డులను తారు మారు చేయడానికి ఆస్కారం లేని విధంగా కొత్త పాస్ పుస్తకాలను తీర్చిదిద్దాం. ఎవ్వరూ ట్యాంపర్ చేయకుండా, నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేయ కుండా పాస్ పుస్తకాలను ముద్రించాలి. పాస్ పుస్తకాల ముద్రణలో ప్రభు త్వం తీసుకున్న జాగ్రత్తలను అర్థమయ్యేలా చెప్పాలి." అని సూచించారు.

### మీ భూమి... మీ హక్కు..

"మీ భూమిమీ హక్కు. ఇది రైతులకు ప్రభుత్వం కల్పించే భరోసా. ప్రస్తుతం ఇస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా తమ భూమి భద్రంగా ఉందా..? లేదా..? అనే విషయాన్ని రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. రికార్డుల్లో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తే... కచ్చితంగా భూ యజమాని అనుమతితోనే జరగాల్సి ఉంటుంది. రికార్డులు భద్రంగా ఉండేలా కొత్త పాస్ పుస్తకాలను ముద్రించాం. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను రైతులకు వివరించాలి. భవిష్యత్తులో రెవెన్యూ శాఖ ప్రమేయం లేకుండానే రైతులు వారికి అవసరమైన పాస్ పుస్తకాలను ఆన్‌లైన్‌లో పొందే విధానాన్ని అమలు చేయాలి. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో టెక్నాలజీని వినియోగించుకోవాలి." అని సీఎం వివరించారు. మీరు చెబుతున్న దాని ప్రకారం, మీ నివేదికల ప్రకారం... అంతా పక్కాగా రైతుల సమక్షంలోనే రీసర్వే జరుగుతుంటే తప్పులు ఎందుకు వస్తున్నాయి? రైతులకు నోటీసులు ఇచ్చే సర్వే చేస్తున్నారా? సర్వేలో రైతులను భాగస్వాములను చేస్తున్నారా? అని సీఎం అధికారులను ప్రశ్నించారు. సర్వే సరిహద్దుల చట్టం ప్రకారం వ్యవహరిస్తున్నామని, రైతుల సమక్షంలోనే కొలతలు వేస్తున్నామని అధికారులు నివేదించారు. అదే నిజమైతే రైతులు ఎందుకు ఆందోళనగా ఉన్నారని సీఎం ప్రశ్నించారు. క్షేత్రస్థాయి తనిఖీలు చేశారా? రైతులతో మాట్లాడుతున్నారా? అని ఆరా తీసినట్లు సమాచారం. సర్వే ముగిసిన తర్వాత రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించాలని ఆదేశించారు. రైతుల విన్నపాలు కచ్చితంగా పరిశీలన చేయాలని... కోర్టు కేసులు, కుటుంబ తగాదాలున్నవి మినహా చట్ట పరిధిలో ఉన్న ప్రతి సమస్యనూ పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాలకు వెళ్లి స్వీయపరిశీలన చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయికి వెళ్లి పర్యవేక్షణ చేయాలన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతులకు పంపిణీ చేయడానికి కొత్తగా రాజముద్రతో రూపొందించిన పట్టాదారు పాస్‌పుస్తకాల్లో తప్పులు ఎందుకు వచ్చాయని సిఎం ప్రశ్నించారు. ఈ తప్పులకు కారణాలు ఏమిటి? రైతుల పేర్లు, ఫొటోలు, ఇతర వివరాలు ఎందుకు తప్పుగా వచ్చాయి? ముద్రణకు ముందే రైతుల డేటాను పునః పరిశీలించలేదా? గ్రామ సభలు నిర్వహించలేదా? అని సిఎం ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జోక్యం చేసుకొని, గత జూన్ డేటా ఆధారంగా పాసుపుస్తకాల ముద్రణ జరిగిందని వివరించారు. వీటిని గత ఆగస్టులోనే ఇద్దామనుకున్నామని, కానీ, జాప్యంవల్ల ఈ సమస్యలు వచ్చాయని వివరించినట్లు తెలిసింది. ఈ నే పథ్యంలో రెవెన్యూ రికార్డులను తాజాపరిచిన తర్వాతే కొత్త పాస్‌పుస్తకాలు అందించాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే పాస్‌పుస్తకాల ద్వారా రైతుల్లో నమ్మకం, భరోసా పెరగాలి. భూ రికార్డుల్లో గతంలో జరిగిన తప్పులను సరిదిద్ది ఇవ్వాలి. కొత్త పాస్‌పుస్తకాలు ముద్రించే ముందుగానే గ్రామసభల్లో ఆయా రైతుల నుంచి నిర్ధారణ చేసుకోవాలి. ఆ తర్వాతే ముద్రించాలి. రికార్డులను తారుమారు చేయడానికి ఆస్కారం లేకుండా తీర్చిదిద్దాం. ఎవరైనా ట్యాంపర్ చేయాలని ప్రయత్నించినా దొరికిపోతారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుందో రైతులకు వివరంగా చెప్పాలి. రికార్డుల్లో చేసే మార్పులకు రైతులకు ముందుగా సమాచారం ఇవ్వాలి. నోటీసులు ఇవ్వాలి అని సీఎం ఆదేశించారు. రైతులు, భూ యజమానుల సమస్యల పరిష్కారంలో జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. ఇది రైతు సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వం. రీ సర్వే, పాసుపుస్తకాల జారీలో రైతుల సంతృప్తిస్థాయి ఎంత ఎక్కువగా ఉంటుందన్నదే కీలకం. దానికి అనుగుణంగానే మీరూ పని చేయాల్సి అని తేల్చి చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాల్లో రాజముద్ర, క్యూఆర్‌కోడ్‌తోపాటు మీ భూమి మీ హక్కు, జై భారత్, జై తెలుగు తల్లి అనే నినాదాలు ముద్రించాలని సీఎం ఆదేశించారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో భాగంగా సిఎం చంద్రబాబు ఈ నెల 9న మండ పేట ప్రాంతానికి వెళ్లనున్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు. అనంతరం రైతులకు పాస్‌పుస్తకాలు



## ముఖ్యమంత్రితో ఎన్ఎంసి చైర్మన్ భేటీ

విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజత్ చంద్రకాంత్ సేత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైద్యరంగానికి సంబంధించి రాష్ట్రంలో చేపట్టిన సంస్కరణలు. కార్యచరణ తదితరంశాల్లో నేషనల్ మెడికల్ కమిషన్ సహకారంపై డాక్టర్ చంద్రకాంత్ సేత్ చంద్రబాబుకు వివరించారు. మెడికల్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పన, వివిధ ప్రాధాన్యతా రంగాల్లో నిపుణత గల వైద్యులు నియామకం వివిధ అంశాలపై డాక్టర్ చంద్రకాంత్ సేత్ సిఎంకు వివరించారు. డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ కూడా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### ఆంధ్రప్రదేశ్‌పై ప్రభావం తక్కువే

విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీలంక సమీపంలోని ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడిందని, ఇది పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. అనంతరం 48 గంటల్లో తమిళనాడు తీరం వైపు కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఆ తర్వాత ఇది తీవ్ర వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది. అయితే దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండబోదని వాతావరణ నిపుణులు స్పష్టం చేశారు. తమిళనాడులో మాత్రం విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో పొడి వాతావరణం కొనసాగుతుందని , కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. శనివారం దక్షి ణ కోస్తా, రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మిగిలిన ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత కొంత తగ్గే అవకాశం ఉంది.

## నవీన్‌కు మంత్రి నారాయణ వైద్యసాయం

విజయవాడ. జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: థాయిలాండ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసియులో చికిత్స పొందుతున్న నెల్లూరుకు చెందిన నవీన్ కుమార్‌కు ఎపి మంత్రి నారాయణ అండగా నిలిచారు. నవీన్‌కు సహాయం చేయాలని మంత్రి నారాయణను ఆయన బంధువులు కోరారు. దాంతో తక్షణమే స్పందించి ఎపి ఎన్‌ఆర్టీ చైర్మన్ వేమూరి రవికి మంత్రి సమాచారం అందించారు. అంతే కాకుండా ఢిల్లీలో ఎపి రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌తో మంత్రి నారాయణ మాట్లాడారు. నవీన్ కుమార్‌కు అవసరమైన వైద్య చికిత్సతో పాటు ఇతర సాయం అందించాలని మంత్రి కోరారు.

### పిపిపి విధానంలో వైద్యకళాశాల నిర్వహణ

## హైకోర్టు వైసిపి పిల్

విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలోని 17 మెడికల్ కళాశాలలను పీపీపీ ద్వారా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిపించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో వైసీపీ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ప్రజలకు ఉచితంగా, మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఈ మెడికల్ కళాశాలలను తాము ఏర్పాటు చేశామని వైసీపీ తన పిటిషన్‌లో పేర్కొంది. ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థల జోక్యం ఉండకూడదని, అలా జరిగితే పేదలకు వైద్య విద్యా అవకాశాలు దూరమవుతాయని ఆ పార్టీ వాదిస్తోంది.

అప్పటి ప్రభుత్వం ఈ కళాశాలల నిర్వహణకు బడ్జెట్ భారం లేకుండా చూసుకునేలా విధానాలు రూపొందించిందని, కొన్ని సీట్లను మాత్రమే డొనేషన్‌కు కేటాయించి ఆ ఆదాయాన్ని ఆసుపత్రుల అభివృద్ధికి వినియోగించేలా మార్గదర్శకాలు తయారు చేసిందని కోర్టుకు పిల్‌లో వివరించింది. పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో ఈ కళాశాలలను నడిపిస్తే వైద్య విద్య మాత్రమే కాకుండా, సామాన్యులకు వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండవని, అవి కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందని వైసీపీ తన పిల్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం చెబుతున్నట్టు ఆర్థిక భారం ఎక్కువగా ఉందన్నది వాస్తవం కాదని, ఇందుకు సంబంధించి ప్రజల అభిప్రాయం తెలుసుకోవడానికి కోటి సంతకాలు సేకరించామని కూడా కోర్టుకు తెలిపింది. టెండర్ల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అనుబంధ పిటిషన్ కూడా దాఖలు చేసింది. ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, నేషనల్ మెడికల్ కౌన్సిల్‌లను వైసీపీ చేర్చింది.



## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంకట హార చతుర్థి హోమాలు

శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో బుధవారం సంకటహార చతుర్థి పూజలు, హోమాలు నిర్వహించారు. వరాలివ్వటానికి మూలమైన కన్యామూల గణపతి ఆలయం వద్ద బుధవారం హోమాలు ఏర్పాటు చేసారు. ఎస్ఎంకె శ్రీనివాసు గురుకుల్ సారథ్యంలో పూజలు నిర్వహించారు. శ్రీనివాసు గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు పూర్ణాహుతి గావించారు. ఆలయ పౌరోహి తులు అరథగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. కన్యామూల గణపతి ఆలయం వద్ద కలశ స్థాపన గావించారు. హోమాలు వెలిగించారు. ఆలయం తరఫున డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ సంకల్పంతో పూజలు నిర్వహించారు. ఏర్పాట్లును అర్చకుడు గోవిందస్వామి పర్యవేక్షించగా పూర్ణాహుతితో పూజలు ముగిసాయి.

# రిపబ్లిక్ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సచివాలయంలో సిఎస్ విజయానంద్ ఉన్నత సమీక్ష



సచివాలయం,జనవరి 7,ప్రభాతవార్త : రాజధాని ప్రాంతంలో తొలిసారిగా ఈనెల 26వ తేదిన 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక ఏర్పాట్లపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఈనెల 26వ తేది ఉదయం రాజధాని ప్రాంతంలో తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నందున ఆ కార్యక్రమం విజయవంతానికి వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి అవసరమైన సూచనలు జారీ చేశారు. వేడుకల ప్రాంగణంలో తగిన తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, భారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారంలేని రీతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం చారు. గణతంత్ర దినోత్సవ వేడు కల నే వ థ్యం లో లోక్‌భవన్, హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, సిఎం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సీఎస్ అధికా రులను ఆదేశించారు. పోలీస్ శాఖ తీసుకోవాల్సి న బందోబస్తు ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు, సెరిమోనియల్ పెరేడ్‌కు తగిన ఏర్పాట్లు సక్రమంగా చేయాలని చెప్పారు. ఉద్యానవన శాఖ వేడుకల ప్రవేశద్వారాన్ని పూలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రవేశ మార్గానికి ఇరువైపులా పూల కుండీలు ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాల న్నారు. సమాచార శాఖ ద్వారా ముఖ్యఅతిధి గణతంత్ర దినోత్సవ సందేశం ప్రచురణ, సరిపడిన ప్రతులు సిద్ధంచేసి అందరికీ పంపిణీ చేసే ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖలతో సమన్వ యం చేసుకొని ఆయా శాఖల వారీ శకటాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సర ఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ వేడుకల ప్రాంగణంలో అత్యవసర బృందాలను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. మొత్తం ఏర్పాట్లన్నీ గుంటూరు జిల్లా కలెక్టర్ వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని పర్య వేక్షించాలని సిఎస్ అధికారులకు సూచనలు జారీ చేశారు. రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శ్యామల రావు, వివిధ శాఖల వారీగా చేపట్టాల్సి న ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. శకటాలకు సంబంధించి ఈనెల 8వ తేది గురువారం నాటికి థీమ్స్‌ను సిద్దంచేసి పంపాలని చెప్పారు. ఈ సమావేశంలో సిఆర్డీఏ కమీషనర్ కె.కన్నబాబు, ఐ అండ్ ఏఆర్ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, ఆర్టిజిఎస్ సిఈఓ ప్రఖర్ జైన్, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అటవీ దళాధిపతి డాక్టర్ పి.వి. చలపతిరావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహనరావు పాల్గొన్నారు. వర్చువల్‌గా ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, అదనపు డిజిపి శాంతి భద్రతలు మధుసూదన్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, కమీషనర్ జి.వీరపాండ్యన్, ఆర్ అండ్ ఐ, ట్రాన్స్‌కో, ఉద్యానవన, అగ్నిమాపక, ఆర్మీ, ఎన్‌సిసి తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## గౌరమ్మ దర్శనమిచ్చిన జ్ఞానప్రసూనాంబదేవి

శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా జ్ఞాన ప్రసూనాంబదేవి గౌరమ్మగా ప్రతి రోజూ దర్శనమివ్వటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం అమ్మవారికి అలంకార మండపంలో చక్కగా ముస్తాబు చేసారు. బోయిలు రుద్రాక్షల పల్లకిలో అమనమవారిని ప్రతి మోసుకొస్తుండగా రుద్రాల అలకిడి శివ శివా అన్నట్లు వినబడింది. అమ్మవారిన బోయిలు శివయ్య, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు తెచ్చి రథంపై ప్రతిష్టించి అమ్మవారి పుర ప్రదర్శనను ప్రారంభించారు. తేరువీధిలో మొదటి పూజలు,హారతులను అలయ మిరాసి దారులు బాబు గురుకుల్ ఇంటి వద్ద పరశురామ్ గురుకుల్ అనే డాక్టర్ అచ్చితా అందించారు. ఇంటింటి వద్ద అమ్మవారికి హారతులిచ్చారు. నాలుగు మాడావీధుల్లో ఇంటింటి వద్ద గొబ్బను ఏర్పాటు చేసి ముస్తాబులు చేసారు. ఉత్సవంతో పాటు ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం వెంట రాగా మేళతాళాలు మంగళ వాయిద్యాదలతో అమ్మవారు కనువిందు చేసారు.

# వాక్ స్వాతంత్ర్యం పేరుతో దుష్ప్రచారం సహించం

- సోషల్ మీడియాలో పోస్టులపైనా కఠిన చర్యలు
- కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి లోకేష్



విజయవాడ, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: సోషల్ మీడియా వేదికగా కుట్రపూరితంగా విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అటువంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలపై వచ్చే సద్విమర్శలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే వాక్ స్వాతంత్రం (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) పేరుతో వ్యవస్థీకృతంగా చేసే దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణ అనే అంశంపై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, మహిళలను కించపరిచేలా అసభ్యకర పోస్టులు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్ ఫేక్ కంటెంట్‌ను అరికట్టాలి. మహిళలపై అవమానకరమైన పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ప్రజాభిప్రాయాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు. కానీ, కొందరు విదేశాల్లో ఉంటూ ఇక్కడి సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారు. వారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుగా బలమైన చట్టపరమైన వ్యవస్థను (లీగల్ ఫ్రేమ్‌వర్క్) రూపొందించాలి" అని అధికారులను ఆదేశించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి భార్యపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడైనా జైలుకు పంపించామని ఈ సందర్భంగా లోకేశ్ గురుచేశారు. సోషల్ మీడియా నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలవుతున్న చట్టాలను అధ్యయనం చేయాలని లోకేశ్ సూచించారు. ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్, యూకే వంటి దేశాల్లో స్వతంత్ర నియంత్రణ సంస్థలు పనిచేస్తూ భారీ జరిమానాలు విధిస్తున్నాయని ఆయన ప్రస్తావించారు. గతంలో న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కూడా అసభ్య పోస్టులు పెట్టారని, ఇలాంటి ధోరణులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు సంబంధించి కేసుల నమోదు, చార్జిషీటు దాఖలులో జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నెల రోజుల్లోగా చార్జిషీటు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని, విద్వేషపూరిత పోస్టులు పెట్టే వారి సోషల్ మీడియా ఖాతాలను తక్షణమే సస్పెండ్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని పటిష్టమైన చట్టాన్ని రూపొందిస్తామని, రాష్ట్రస్థాయిలో సమన్వయ సెల్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో పాటు హోం, న్యాయ, ఐటీ, సమాచార శాఖలకు చెందిన ఉన్నతాధికారులు

## శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

### సమన్వయంతో పని చేసి విజయవంతం చేద్దాం

### ఆలయ సిబ్బందితో ఇఓ, చైర్మన్ సమీక్షా సమావేశం



శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల పండగను అధికారులు,సిబ్బంది, ధర్మకర్తల మండలి సమన్వయంతో పని చేసి విజవంతం చేద్దామని బుధవారం పరిపాలనా భవనంలో జరిగిన సమీక్షా సమావేశంలో నిర్ణయించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఓ డి.బాపిరెడ్డి ఇప్పటి వరకు చేపట్టిన పనులను చేపట్టాల్సి న కార్యక్రమాలకు సంబంధించి సభ దృష్టికి తెచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ సారి ముందుగా వచ్చాయని తెలిపారు. ఫిబ్రవరి 10 నుంచి 23వరకు జరిగే బ్రహ్మోత్సవాలను సమన్వయంతో పని చేద్దామని ఇఓ బాపిరెడ్డి సూచించారు. గత ఏడాది నిర్వహించిన అనుభవాలతో ఈ ఏడాది భక్తులు మెచ్చేరీతిలో నిర్వహిద్దామని పిలుపు నిచ్చారు. ఇది ఏదో శివయ్యకు సంబంధించింది అనుకోకుండా ప్రతి ఒక్క విభాగాధిపతి తమ సిబ్బందితో ఇది తమ సొంతింటి పండగగా భావించి జవాబుదారి తనంతో పని చేయాలని చైర్మన్, ఇఓ కోరారు. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి కీలకంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంనారాయణ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలను అమలు చేయటానికి చర్చించారు. ముఖ్యంగా వచ్చే భక్తులకు క్యూలైన్లు ఏర్పాటును కట్టుదిట్టంగా ఇంజనీరింగ్ విభాగం పని చేయాలన్నారు. క్యూలైన్లలో మంచినీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లు గత ఏడాది కన్నా అధికంగా సరఫరా చేయాలని సూచించారు. భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డు, వడ, పులిహోర ప్రసాదాలను అందుబాటులో ఉంచుకోవాలని తీర్మానించారు. అంతేకాక వచ్చిన భక్తుల ఆరోగ్య రీత్యా ఉచిత వైద్యకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అన్నదానంలో వచ్చిన ప్రతి ఒక్కరికి రుచికరమైన భోజనం ఎంత మంది వచ్చినా ఏర్పాటు చేయాలన్నారు.

ఆలయం చుట్టు ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ భక్తులు సెదతీరటానికి నీడను కల్పించుటకు ప్రత్యేక షామియానాలను ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ తాత్కాలిక లైటింగ్, ఎఇడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భక్తులకు భద్రత కల్పించాలన్నారు. తెప్పోత్సవం ,కల్యాణోత్సవం, గిరిప్రదక్షిణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఓ డి.బాపిరెడ్డి, డిప్యూటి ఇఓ ఎన్‌ఆర్ కృష్ణారెడ్డి, బోర్డు సభ్యులు నాగరాజు, విజయమ్మ, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, రాజేష్ గురుకుల్, ఇఇ శ్రీనివాసులురెడ్డి పరిపాలన, ఆలయ, ఇంజనీరింగ్, శానిటేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుప్పావై

## 24వ పాశురము

..అని ఇవ్వులకమళందాయ్ !
అడిల్పోత్తి,
చ్చెన్ద్రంగు తైంటిలంగై శెత్తాయ్ !
తిఱల్ పోత్తి,
పొన్ష చ్చగడ ముత్తెతాయ్!
పుకళ్పోత్తి,
కున్హు కుడిలా వెఱిందాయ్ !
కళల్పోత్తి,
కున్హు కుడైయా వెడుత్తాయ్ !
గుణమ్పోత్తి
వెన్హుపగై కెడుక్కుమ్ నిన్కైయిల్
వేల్పోత్తి,
ఎన్హెన్హున్ శేవగమే యేత్తి ప్పఱై
కొళ్వాన్,
ఇన్హు యామ్ వన్దోం ఇరంగేలో
రెమ్బావాయ్



బలిచక్రవర్తి దగ్గరనుండి మూడడుగుల దానము స్వీకరించి కొలిచిన నీ పాదములకు మంగళం. రామాన తారములో దక్షి ణదిశ యందు అందమైన లంకానగరమును ధ్వంసమొనర్చిన నీ బలమునకు మంగళము. కృష్ణావతారములో శకటరూపములో నున్న రాక్షసుని కాలితోతన్ని వాని ప్రాణములు తీసిన కీర్తికి మంగళము, అదే అవతారములో దూడరూపమున నున్న రాక్షసుణ్ణి కాళ్ళతో పట్టుకొని వడిసెలలో రాయివలె విసిరి వెలగ చెట్టు రూపముననున్న మరొక రాక్షసుణ్ణి చంపిన నీ పాదములకు మంగళం. గోవర్ధనపర్వతమును ఎత్తి అందరిని రక్షి ంచిన నీ గుణమునకు మంగళము. శత్రువుల నందరిని చంపిన నీ చేతిలోని వేలా యుధమునకు మంగళము. నీ వీరచరితమును స్తుతిస్తున్నాము. ఖిపరఖి యను సాధనమును పొందుటకు వచ్చినాము. అనుగ్రహింపుము. ఫలం శుభప్రదమైన జీవితం

# దేశసేవలో మమేకం !

దేశసేవ ఆమె లక్ష్యం. కాబట్టే, ఇంజినీర్‌గా సైన్యంలో చేరడమా అన్న ప్రశ్న ఎదురైనప్పుడు రెండోదానికే ఓటేశారు సిద్ధిజైన్! ఆమె పట్టుదల మిలిటరీలో ప్రవేశాన్ని కల్పించడమే కాదు.. రాష్ట్రపతి పతకాన్నీ తెచ్చిపెట్టిందిజ దాన్ని అందుకున్న తొలి మహిళగానూ చరిత్ర సృష్టించారామె!



చదువయ్యాక మిలిటరీలో చేరాలి అనుకున్నారట సిద్ధి ఐఐటీ జేఈఈ శిక్షణలోనూ చేరారు. ఈమెది ఉత్తర ప్రదేశ్‌లోని ఊర్ఖాని, కోటాలో శిక్షణ తీసుకుంటున్నప్పుడు ఎన్డీఏ అమ్మాయిలనీ కెడెలుగా తీసుకుంటోందన్న కబురు అందిందామెకు. వెంటనే ప్రవేశపరీక్ష రాశారు. కానీ తొలి బ్యాచ్‌కి ఎంపికవ్వలేదు. నిరాశ చెందకుండా చదువుపై దృష్టిపెట్టారామె. ఎన్ఐటీలో సీటునీ సాధించారు. అయినా మరుసటి ఏడాది ఎన్డీఏ ప్రవేశపరీక్ష రాసి, అర్హత సాధించారు. ఇంజినీరింగ్ని పక్కన పెట్టి, శిక్షణలో చేరారు. ఆ నిర్ణయం చరిత్రలోసిద్ధి పేరు నిలిచేలా చేసింది. తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్న ఆమె పాసింగ్ అవుట్ పేరేడ్‌లో రాష్ట్రపతి కాంస్య పతకాన్ని అందుకున్నారు. గత బ్యాచ్‌లోనూ అమ్మాయిలు టాపర్లు ఉన్నారు. కానీ ఎవరూ రాష్ట్రపతి పతకాన్ని అందుకోలేదు. దీన్ని అందుకున్న తొలి మహిళా కెడేట్‌గా చరిత్ర సృష్టించారు సిద్ధి. అకడమిక్స్, ఫీల్డ్ పెర్ఫార్మెన్స్, నాయకత్వ లక్షణాలు, సేవా భావన... ఇలా అనేక అంశాల్లో మగవాళ్లతో పోటీపడి మరీ ప్రతిభ చూపి, బెస్ట్ ఆల్ రౌండర్ కెడేట్గానూ నిలిచారు. ఇంట్లోవాళ్లకు నా నిర్ణయం చెప్పినప్పుడు వద్దనలేదు. ప్రోత్సహిం చారు. అయితే మూడేళ్ల శిక్షణలో అలసట, నాపై నాకే సందేహం... వంటి సవాళ్లెన్నో! కానీ నేను చేయగలను అని నాకు నేనే చెప్పుకొనే దాన్ని, ఎంత కష్టమైనా చేసేదాన్ని. త్వరగా నేర్చుకోవడానికి ప్రయత్నించే దాన్ని. ఈ తీరే నన్ను దృఢంగా మార్చింది. అయితే కుటుంబం, సీనియర్ అధికారుల ముందు పతకం అందు కోవడం గర్వంగా ఉంది. అనుకున్నది సాధించా అనిపిస్తోంది. అంటారు సిద్ధి. ఈమె ఎయిం ఫోర్స్‌లో తన సేవలను అందించబోతున్నారు. ఒక వైపల్యం ఎప్పుడూ మన భవిష్యత్తుని నిర్ణయించ లేదు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఎవరైనా అనుకున్నది సాధించొచ్చు అంటోన్న సిద్ధి... యూనిఫాం, దేశానికి సేవచేయాలనుకునే ఎంతో మంది అమ్మాయిలకు టార్చ్ బేరర్ గానిలుస్తారనడంలో సందేహం లేదు కదూ! □



# ఆత్మహత్యలకు డిప్రెషన్ మూలం

వ్యథ

ప్రశ్న: శ్రీకాళహస్తిలో అప్పుల బాధ తట్టుకోలేక నలుగురు ఆత్మ హత్యా ప్రయత్నం చేశారు. ఇందులో భార్య, భర్త కొడుకు కూతురు ఉన్నారు. పలు కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి వార్తలు అప్పుడప్పుడు కనిపిస్తున్నాయి. కారణం ఏదైనా ఆత్మ హత్యకు మూలం, ప్రేరణ డిప్రెషన్ అంటారు. ఇది నిజమేనా? దీనికి కారణాలు పరిష్కార మార్గాలు సూచించండి. నేను ఒక స్వచ్ఛంద సంస్థలో సామాజిక కార్యకర్తగా పని చేస్తున్నాను. మా లాంటి వారికి అవగాహన కల్పిస్తారని ఆశిస్తాను. - ఒక సోదరి ,తిరుపతి

జవాబు: అమ్మా, ఇటీవల సమాజంలో ఆత్మహత్యల సంఖ్య వేగంగా పెరుగు తోంది. పైకి కనిపించే కారణాలు ప్రేమలో విఫలం, ఆర్థిక ఒత్తిడి, కుటుంబ కలహాలు, పరీక్షల్లో ఒత్తిడి లాంటివి కావచ్చు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం చాలా వరకు ఆత్మహత్యల వెనుక అసలు మూలం డిప్రెషన్ మాత్రమే. దీర్ఘకాలిక ఒత్తిడి డిప్రెషన్ కు దారితీస్తుంది. డిప్రెషన్‌కు గురైన వ్యక్తి మెదడులో సెరటోనిన్ ఇతర సానుకూల రసాయనాలు తగ్గి పోతాయి. దీనితో మనసును నిరాశ, నిస్పృహ, అశాంతి, విరక్తి, అలుముకుంటాయి. ఆకలి, నిద్ర, విశ్రాంతి, సంతోషం దూరమవుతాయి దారులన్నీ మూసుకుని పోయాయని భావిస్తారు. వేదాంత ధోరణిలో మాట్లాడుతుంటారు. ఆత్మహత్యా భావాలను వ్యక్తం చేస్తుంటారు. ఇలాంటి స్థితిని గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు వారిలో మానసిక స్థైర్యాన్ని నింపడానికి కృషి చేయాలి. మనసు విప్పి మాట్లాడితే సగం సమస్య పరిష్కారం అవుతుంది. కారణం తెలుసుకుని పరిష్కారం చూపగలిగితే అత్మ విశ్వాసం కలుగుతుంది. నేను ఉన్నాను అన్న భరోసా ఇవ్వగలిగితే ధైర్యం వస్తుంది. మీలాంటి సామాజిక కార్యకర్తల సేవలు, సైకాలజిస్ట్ కౌన్సెలింగ్ వల్ల కూడా చాలా ప్రయోజనకరమైన ఫలితాలు ఉంటాయి. అయితే సమస్య తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్ట్ ద్వారా చికిత్స చేయించడం తప్పని సరి. కాగా జీవన శైలిలో మార్పు తీసుకుని రావడం వల్ల కూడా చాలా ప్రయోజనం ఉంటుంది. సమతుల ఆహారం, సరైన నిద్ర, చక్కని వ్యాయామం, యోగా ధ్యానం ప్రయోజనకరంగా ఉంటుంది. రోజుకు 30 నిమిషాలు నడక, యోగా, ప్రాణాయామం మెదడులో హ్యాపీ హార్మోన్లు పెంచుతాయి. రోజుకు 7-8 గంటల నిద్ర మానసిక ఆరోగ్యానికి అత్యవసరం. చిన్న లక్ష్యాలు నిర్దేశించి వాటిని సాధించడం నేర్పిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇతరులకు సహాయం చేయడం మనసుకు అద్భుతమైన మానసిక థెరపీలా పనిచేస్తుంది. దయచేసి డిప్రెషన్‌ను 'పిచ్చి'గా చూడకండి. బాధలో ఉన్నవారిని విమర్శించ కండి. ఆదరణ, ఆత్మీయ పలకరింపు పెద్ద చేయూతగా పనిచేస్తుంది. మనుషులను కోల్పోయాక ఏడవడం కన్నా, బాధలో ఉన్నప్పుడు గుర్తించి నిలబెట్టడం గొప్ప మానవత్వం అని గుర్తించండి. □



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు



# అందానికి పంచదార!



. పదార్థాలకు తియ్యటి రుచినివ్వడమే కాదు.. పంచదారకు అందాన్ని పెంచే గుణాలూ ఉన్నాయట. అందుకే, దీన్ని బాడీ స్క్రబ్‌గా ఉపయోగిస్తే చర్మంపై మృతకణాలు తొలగిపోవడమే కాదు.. తగినంత తేమ అంది మెరిసిపోతుంది. అదెలాగో చూద్దామా!

+ రెండు టేబుల్ స్పూన్ల బ్రౌంజుగర్లో సమాన పరిమాణంలో ఆలివ్ ఆయిల్ కలిపి ఒంటికి రాయండి. చక్కెర కరిగేదాకా మృదువుగా మసాజ్ చేస్తే సరి. మృతకణాలు పోయి చర్మానికి తగిన రక్తప్రసరణ జరిగి కాంతిమంతంగా మెరుస్తుంది. దీన్ని వారానికోసారి వాడొచ్చు.

+ బ్రౌన్షుగర్ని రెండు టేబుల్ స్పూన్లు తీసుకోండి. దీనికి చెంచా పెసరపిండి, కాసిని పాలు కలిపి... ఒంటికి రాసి స్క్రాబ్ చేయండి. చర్మం ఎంత నిగారింపుగా కనిపిస్తుందో!

+ .అరకప్పు చక్కెరకు రెండు చెంచాల కొబ్బరినూనె, చెంచా తేనె కలిపి చర్మానికి రాయండి. ఆపై ఐదు నిమిషాలాగి చేతులు తడుపుకొంటూ నెమ్మదిగా మర్దన చేయాలి. ఇలా చేస్తే టాన్ తొలగిపోతుంది. కనిపిస్తారు. □



# కెమికల్స్‌తో సమస్యలు



కెమికల్స్‌లో పెర్ అండ్ పాలీఫ్లూరో ఆల్కైల్ కణాలు అని కూడా అంటారు. ఈ రసాయనాలని నాన్స్టిక్ పాత్రలూ, వాటర్ ప్రూఫ్ దుస్తులూ తయారీలో ప్రధానంగా వాడుతుంటారు. వీటిని ' కెమికల్స్' అని పిలవడానికో కారణం. ఈ కణాలు ఓ పట్టాన విచ్ఛిన్నం కావు... ఏళ్ల తరబడి నీటిలో, ఆహారంలో, శరీరంలో పేరుకుపోయిన అనారోగ్యాలు కలిగి ఉంటాయి. ఈ కెమికల్స్ కుటుంబానికి చెందిన పెరూరో హెప్టోనిక్ యాసిడ్(పీఎఫ్ హెచ్‌పీఏ) ఇప్పుడు టీనేజర్లలో కాలేయ సమస్యలు రావడానికి ప్రధాన కారణం అమెరికాలోని కెక్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ శాస్త్రవేత్తలు, టీనేజర్లు ఇష్టంగా తినే పిజ్జాలు, కాస్మెటిక్స్, వాటర్‌ప్రూఫ్ దుస్తులూ, నాన్‌స్టిక్ పాత్రలూ, వాటర్ బాటిళ్ల నుంచి ఈ పీహెచ్‌పిఏ కణాల వారి కాలేయంలోకి చేరి తీవ్ర అనారోగ్యాలు కలిగిస్తున్నాయి. కొందరిలో ఇవే క్యాన్సర్లకూ దారితీస్తు న్నాయనీ శాస్త్రవేత్తలు అంటున్నారు. అందుకే వీలున్నంతవరకూ ఫాస్ట్‌ఫుడ్, కాస్మెటిక్స్ విషయంలో మితం పాటించమంటున్నారు. □


# చిట్టి చిట్కా

+ ధనియాలకు పురుగు పట్టకుండా ఉండాలంటే కళాయిలో వేసి వేడి చేయండి. ఒక డబ్బాలో నిల్వచేసిన చాలా కాలం వరకు నిల్వవుంటాయి.

+ వెల్లుల్లిపాయల్ని వలసి సీసాలో వేసి మునిగేటట్టు వంట నూనె పోసిన ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.

+ పాలలో పుదేనా ఆకులు వేస్తే విరగవు. □

# రంగవల్లి



- శాంతి నార్వ
సరూర్‌నగర్

19 చుక్కలు 5 వరుసలు
ఇటు అటు వదలి 5 వరకు





## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

# తెర

# 'మా ఇంటి బంగారం' టీజర్ విడుదల



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'మా ఇంటి బంగారం'. ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను జనవరి 9 ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సమంతతో ఇది వరకు 'ఓ బేబీ' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన డైరెక్టర్ నందినీ రెడ్డి మరోసారి ఈ స్టార్ హీరోయిన్‌ను 'మా ఇంటి బంగారం'లో డైరెక్ట్ చేస్తోంది. ఈ హిట్ కాంబోపై భారీ అంచనాలున్నాయి. అయితే ఈసారి మాత్రం డిఫరెంట్ ఎమోషన్స్, స్టోరీతో, బోల్డ్‌గా, గ్రిప్పింగ్ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాగా మా ఇంటి బంగారం సినిమా ఉండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రంలో సమంత ప్రధాన పాత్రను పోషిచటంతో పాటు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే సమంత లుక్ చాలా పవర్‌ఫుల్‌గా, ఎఫెక్టివ్‌గా కనిపించి సోషల్ మీడియాలో మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఆమె పాత్రలోని ఇంటెన్సిటీ, పాత్రను తీర్చిదిద్దిన తీరు స్పష్టంగా తెలుస్తోంది. రా, హై ఇంపాక్ట్ యాక్షన్‌తో మన భారతీయ శైలిని మిక్స్ చేసినట్లు సమంత పాత్ర అలరించనుంది. దీంతో ఆమె స్థాయి మరో రేంజ్‌కు చేరుకోనుంది. మరి జనవరి 9న రాబోతోన్న టీజర్ ట్రైలర్ ఎలా ఉండనుందనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. సమంత లీడ్ రోల్ చేస్తోన్న 'మా ఇంటి బంగార్ం చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటిస్తుండగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.

# 'మన శంకర వర ప్రసాద్ గారు'లో వింటేజ్ మెగాస్టార్‌ని చూస్తారు

## - సాహు గారపాటి, సుస్మిత కొణిదెల



'మన శంకర వర ప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నిన్న సెన్సార్ జరిగింది కదా.. రిపోర్ట్ ఎలా వుంది?**

చాలా మంచి రిపోర్ట్ వచ్చింది. సినిమాని చాలా ఎంజాయ్ చేశారు. క్లిన్ ఫిల్మ్. ఫుల్ ఫ్యామిలీ ఫన్. పిల్లలు, ఫ్యామిలీతో కలసి అందరూ చూసే సినిమా అని చెప్పారు.

**ఇద్దరు పెద్ద స్టార్స్ కలిసి చేసిన సినిమా కదా.. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత అభి మానులు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది?**

ఇద్దరి ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియా నుంచి కూడా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చిరంజీవి గారు, వెంకటేష్ గారు ఇద్దరూ చాలా హ్యాపీగా కలిసి పని చేశారు.

**ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ కదా..ఈ ప్రాసెస్‌ని ఎలా ఎంజాయ్ చేశారు?**

ఇది మైల్ స్టోన్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ చేయడం ఒగ గౌరవంగా భావిస్తు న్నాము. ఈ సినిమాతో నాన్నగారు ఒక కొత్త ట్యాలెంట్ బాక్స్‌ని ఓపెన్ చేసినట్లుగా అనిపించింది. రౌడీ అల్లుడు సినిమాలో చూసినట్లుగా వుందని ఫ్యాన్స్ అంటున్నారు. నాన్న గారు బరువు తగ్గడంతో పాటు ఫిట్‌నెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. చాలా కొత్త ఛార్మ్‌తో కనిపించారు. దీంతో ఆయనకి కాస్ట్యూమ్స్ డిజైన్ చేయడం కూడా మాకు ఈజీ అయ్యింది.

**సంక్రాంతికి చాలా సినిమా వున్నాయి.. థియేటర్స్ ఇబ్బంది ఉంటుందనే మాట వినిపిస్తుంది ?**

మాకు రన్నింగ్ డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నారు. సంక్రాంతిలో ముందు నుంచి మా సినిమా వుంది. అయితే ఇన్ని సినిమాలు వస్తున్నప్పుడు ఒకటో అర థియేటర్స్ తగ్గడం సహజమే. కాకపోతే మా సినిమా వరకూ థియేటర్స్ సమస్య పెద్దగా లేదు.

**చిరంజీవి గారి పాత్ర ఎలా వుంటుంది ?**

ట్రైలర్ చిరంజీవి గారి క్యారెక్టర్ కి సంబంధించి షేడ్స్ చూపించాం. ఆయన క్యారెక్టర్ లో ఫన్ యాక్షన్ ఎమోషన్ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వుంటాయి. వెంకటేష్ గారు చిరంజీవి గారి మధ్య చాలా అద్భుతమైన కామెడీ సీన్స్ వుంటాయి. ప్రతి సీన్ లో ఆడియన్స్ ముఖంలో చిరునవ్వు వుంటుంది. ఫన్ కామెడీతో పాటు ఫ్యామిలీ ఎమోషన్ కూడా చాలా రియల్ గా వుంటుంది.

# 'కానిస్టేబుల్ కనకం' సీజన్ 2 ప్రీ రిలీజ్



వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్‌కి కొనసాగింపుగా కానిస్టేబుల్ కనకం ఈ నెల 8న ఈటీవీ విన్‌లో రాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. కానిస్టేబుల్ కనకం నాకు చాలా ప్రత్యేకం. ఇంత అద్భుతమైన ఎమోషన్ ఉన్న స్టోరీకి నన్ను ఎంపిక చేసినందుకు డైరెక్టర్ ప్రశాంత్‌కి థాంక్యూ. సీజన్ 3 కూడా చేయాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. సీజన్ 2 అదిరిపోయింది. చంద్రిక ఎక్కడ అనే సస్పెన్స్ అందరిలో ఉంది. ఇంత ఎక్సైటింగ్ జర్నీలో నాతో పాటు ప్రయాణించిన నటీనటులకు టెక్నీషియన్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. చంద్రిక ఎక్కడ అనే క్వశ్చన్ మార్క్ కి ఆన్సర్ సీజన్ 2 లో మీకు తెలుస్తుంది. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. సాయి గారు నితిన్ గారికి థాంక్యూ. సీజన్ 2 ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. ఈ సంక్రాంతికి అందరికీ మంచి ఎంటర్టైన్మెంట్ తీసుకొస్తున్నాం. అందరూ థియేటర్స్ లో సినిమాలు చూడండి. ఇంటికి వచ్చి చక్కగా ఈటీవీ విన్ లో ఈ సిరిస్ ని ఎంజాయ్ చేయండి. మేఘలేఖ మాట్లాడుతూ... ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు.

# 'సీతా పయనం' సాంగ్ విడుదల



మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతున్న కొత్త సినిమా 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేష నల్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా.. నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటిస్తున్నారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టిన మేకర్స్.. తాజాగా ఈ సినిమా నుంచి అస్సలు సినిమా అనే సాంగ్ రిలీజ్ చేశారు. ఆహ్ ఓహో అంటాడు.. అందం నీదే అంటాడు అనే పదాలతో మొదలైన ఈ సాంగ్ ఊపుతెప్పించే లిరిక్స్ తో ఆకట్టుకుంటోంది. చంద్రబోస్ లిరిక్స్ అందించిన ఈ పాటను శ్రీయ ఘోషల్ పాడారు

# వాలెంటైన్స్ డే నాడు 'కపుల్ ఫ్రెండ్లీ'



సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీగా 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తెరకెక్కుతోంది. ఈ రోజు 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. హీరో హీరోయిన్స్ సంతోష్ శోభన్, మానస వారణాసి తమ సినిమా డేట్ అనౌన్స్ చేస్తూ రిలీజ్ చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. తెలుగు, తమిళంలో 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'టాక్సిక్' రుక్మిణి వసంత్ లుక్



రాకింగ్ స్టార్ యష్ సెన్సేషనల్ మూవీ టాక్సిక్ ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్ సినిమా నుంచి వస్తోన్న క్రేజీ అప్‌డేట్స్‌తో అంచనాలు రోజు రోజుకీ పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా ఈ భారీ యాక్షన్ డ్రామాలో రుక్మిణి వసంత్ ను మెలిస్సా పాత్రలో పరిచయం చేస్తూ లుక్ పోస్టర్‌ను మేకర్స్ మంగళవారం రోజున రిలీజ్ చేశారు. పోస్టర్‌ను గమనిస్తుంటే ఆమె అందంగా, అధికారంతో, ఎలాంటి భయం లేకుండా కనిపించనుందనే పాత్రలో కనిపించనుందనే విషయం తెలుస్తోంది. నాడియాగా కియారా అద్వానీ, ఎలిజిబెత్ పాత్రలో హుమా ఖురేషి, గంగ రోల్‌లో నయనతార, రెబెకా క్యారెక్టర్‌లో తారా సుతారియా నటిస్తున్నారు. వీరి పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల తర్వాత టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్ నుంచి మెల్లిసా పాత్రలోని రుక్మిణి వసంత్‌ను పరిచయం చేయటం చూస్తే ఈ కథాప్రపంచం మరింత డెప్త్‌గా ఉందనే విషయం తెలుస్తుంది. 'టాక్సిక్'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్ సినిమాను కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తున్నారు. సినిమా 2026 మార్చి 19న ఈద్, ఉగాది, గుడి పడ్వా పండుగలు కలిసి వచ్చే లాంగ్ వీకెండ్ సమయంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# అగ్రస్థానానికి తమిళనాడు డ్రాగన్స్

### సూర్మా హాకీ క్లబ్ ఓడించి



**న్యూఢిల్లీ:** పురుషుల హాకీఇండియా లీగ్(హెచ్ఐఎల్)2025లో సూర్మా హాకీ క్లబ్‌ను 3-2 తేడాతో ఓడించి తమిళనాడు డ్రాగన్స్ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. డ్రాగన్స్ తరఫున సెల్వరాజ్ కనగరాజ్ (28వ నిముషంలో), ఉత్తమ్ సింగ్ (30), బ్లేక్ గోవర్స్ (47) గోల్స్ చేయగా, మణీందర్ సింగ్ (45), కెప్టెన్ హార్మన్‌ప్రీత్ సింగ్ (58) సూర్మా క్లబ్‌ను చివరి క్షణాల వరకు పోటీలో నిలిపారు. సూర్మా గోల్‌తో మ్యాచ్‌ను ప్రారంభించినా తొలి నిమిషంలోనే గోల్ కీపర్ విన్సెంట్ వనాష్ 12వ నిమిషంలో డ్రాగన్స్ జట్టుకు తొలి పెనాల్టీ కార్నర్ సంపాదించాడు. రెండవ క్వార్టర్‌లో తీవ్రత పెరిగి సాండర్ కౌఫ్‌మన్ ప్రదర్శనతో డ్రాగన్స్ మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. 28వ నిమిషంలో సెల్వరాజ్ కనగరాజ్ చందన్ యాదవ్ ఇచ్చిన పాస్‌ను క్లీన్‌గా ముగించడంతో పురోగతి సాధ్యమైంది. 30వ నిమిషంలో ఉత్తమ్ సింగ్ రివర్స్ హిట్‌తో ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. మూడవ క్వార్టర్‌లో సూర్మా కెప్టెన్ హార్మన్‌ప్రీత్ 36వ నిమిషంలో ఫెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నా దాన్ని గోల్‌గా మార్చడంలో విఫలమయ్యాడు. మణీందర్ సింగ్ కేవలం ఒక సెకను మిగిలి ఉండగానే గోల్ చేసి లోటును 2-1కి తగ్గించాడు. డ్రాగన్స్ బ్లేక్ గోవర్స్ 47వ నిమిషంలో ఆటను ముగించి స్కోరును 3-1గా మార్చాడు. చివరికి 58వ నిమిషంలో డ్రాగ్‌ఫ్లిక్‌తో గోల్‌గా మార్చడంతో డ్రాగన్స్ స్కోరు 3-2తో ముగిసింది. దీంతో 5 పాయింట్లతో పురుషుల హీరో హాకీ ఇండియా లీగ్ పట్టికలో అగ్రస్థానానికి డ్రాగన్స్ చేరుకుంది.




# బ్రిటిష్ ఓపెన్‌లో.. అనాహత్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బ్రిటిష్ జూనియర్ అండర్19 ఓపెన్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన టాప్ సీడ్, వర్ధమాన టీనేజర్ అనాహత్ సింగ్ రజత పతకాన్ని గెలుచుకుంది. బర్మింగ్‌హామ్‌లో ఈ టోర్నమెంట్లో అనాహత్ రన్నరప్‌గా నిలిచింది. టోర్నమెంట్ ఫేవరెట్ అయిన సింగ్, ఫైనల్లో ఫ్రాన్స్‌కు చెందిన లారెన్ బాల్టయన్ చేతిలో 9-11, 11-7, 3-11, 9-11 తేడాతో ఓడిపోయింది. పోటీలో అగ్రస్థానంలో ఉన్న అథ్లెట్ అనాహత్ 2026 బ్రిటిష్ జూనియర్ ఓపెన్‌లో మొదటి రౌండ్ బై పొందిన తర్వాత రెండవ రౌండ్‌లో హాంకాంగ్‌కు చెందిన వింగ్ కై గ్లాడిస్ హోపై 11-0, 11-3, 11-0 తేడాతో వరుస గేమ్‌లతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత ఆమె రౌండ్ ఆఫ్ 16లో ఇద్దరు ఈజిప్షియన్లు మలక్ ఎల్మరాఫీని 11-1, 11-3, 11-3 తేడాతో ఓడించి, క్వార్టర్ ఫైనల్స్‌లో బార్బ సమేహ్‌ను 11-4, 10-12, 11-9, 11-3 తేడాతో ఓడించింది. సెమీఫైనల్లో మరో ఈజిప్షియన్ క్రీడాకారిణిపై 11-8, 11-7, 11-9 తేడాతో మలికా ఎల్ కరాక్సీని వరుస గేమ్‌లలో ఓడించింది. ఇక ఫైనల్లో ఈ ఓటమి కారణంగా బ్రిటిష్ జూనియర్ ఓపెన్‌లో నాల్గవ టైటిల్‌కోసం అనాహత్ అన్వేషణనిలిచిపోయింది. ఆమె గత సంవత్సరం అండర్17 బాలికల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. గతంలో 2023లో అండర్15 బాలికల సింగిల్స్ ఛాంపియన్‌గా, 2019లో అండర్11 బాలికల సింగిల్స్ ఛాంపియన్‌గా కూడా నిలిచింది.





# మలేసియా ఓపెన్‌లో రెండో రౌండ్‌లోకి సింధు, సాత్విక్

**న్యూఢిల్లీ:** మలేషియా ఓపెన్‌లో భారత షట్లర్లు పివి సింధు తోపాటు, డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించగా, ట్రీసా-గాయత్రి జంట నిష్క్రమించింది. ఈ ఏడాది తొలి టోర్నమెంట్ అయిన మలేషియా ఓపెన్‌లో బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో భారత స్టార్ స్టార్ సింధు వరుస గేమ్‌ల విజయాన్ని నమోదు చేసి శుభారంభం చేసింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన ఆమె 51 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో చైనీస్ తైపీకి చెందిన సుంగ్ షువోయున్‌ను 21-13, 22-20 తేడాతో ఓడించింది. ఈ టోర్నీలో సింధు పేలవమైన ఆరంభంతో మొదటి గేమ్‌లో 5 పాయింట్ల వెనుకబడి ఉంది. కానీ తర్వాత ఆమె వరుసగా 10 పాయింట్లు గెలుచుకుని ఆటను ముగించింది. పురుషుల డబుల్స్‌లో రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ కూడా చైనీస్ తైపీ జంట లీ జెహుయ్-యాంగ్ పోహ్సువాన్‌పై 21-13, 21-15 తేడాతో వరుస గేమ్‌లతో గెలుపొందారు.

లీయాన్‌పై భారత ద్వయం సాధించిన ఆరో విజయం ఇది. ఇక భారత మహిళల డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ 32వ రౌండ్‌లో ఇండోనేషియా జంట చేతిలో 9-21, 23-21, 19 -21 తేడాతో మూడు గేమ్‌ల్లో ఓటమి ఎదుర్కొన్నారు. అలాగే భారత మిక్స్‌డ్ డబుల్స్ జంట ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. 56 నిమిషాల పాటు జరిగిన 32 రౌండ్ల పోరులో అమెరికా ద్వయం ప్రెస్లీ స్మిత్-జెన్నీ గై 21-15, 18-21, 21-15 తేడాతో భారత జంటను ఓడించారు.

# వన్డేల్లో డేంజరస్ ప్లేయర్లు




**న్యూఢిల్లీ:** ప్రపంచంలో వన్డే ఫార్మాట్ ఎప్పుడూ రికార్డులకు నిలయం. ఇందులో ప్రతిరోజూ పెద్ద రికార్డులు నమోదవుతున్నాయి. ఎంతో మంది గొప్ప ఆటగాళ్లు తమ బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని అలరించినా నిలకడగా పరుగులు చేస్తూ 11 వేల పరుగుల మార్కును వేగంగా చేరుకోవడం కొందరికి మాత్రమే సాధ్యమైంది. ఈ జాబితాలో భారతఆటగాళ్ల హవా ఎక్కువగా కనిపిస్తోంది. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ నుంచి క్రికెట్ దేవుడు సచిన్‌టెండూల్కర్ వరకు, ఈ మైలురాయిని అతి తక్కువఇన్నింగ్స్‌ల్లో అందుకున్నారు. టీమిండియా రన్‌మెషిన్ విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. కోహ్లీ కేవలం 222 ఇన్నింగ్స్‌ల్లోనే 11 వేల పరుగుల మైలురాయిని దాటాడు. 2019 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు ఇప్పటికీ పదిలంగా ఉంది. అలాగే టీమిండియా మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. 261 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగుల మార్కును చేరుకున్నాడు. 2025లో దుబాయ్‌లోబంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ ఈ ఘనతను సాధించాడు. ఓపెనర్‌గా మారిన తర్వాత రోహిత్ గణాంకాలు అద్భుతంగా మెరుగుపడ్డాయి. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ మూడో స్థానంలో ఉన్నాడు. సచిన్ 276 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగులను పూర్తి చేశాడు. 2002లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆయన ఈ మైలురాయిని అందుకున్నాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటికీ సచిన్ పేరిటనే ఉండటం విశేషం. ఇక ఆస్ట్రేలియా విజయవంతమైన కెప్టెన్ రికీ పాంటింగ్ నాలుగో స్థానంలో నిలిచాడు. పాంటింగ్ 286 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగుల మార్కును దాటాడు. 2008లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆయన ఈ ఘనత సాధించాడు. ఆస్ట్రేలియా తరఫున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కూడా ఆయనే. భారత మాజీ కెప్టెన్ దాదా సౌరవ్ గంగూలీ ఐదో స్థానంలో ఉన్నాడు. గంగూలీ 288 ఇన్నింగ్స్‌ల్లో 11వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. తన అద్భుతమైన ఆఫ్‌సైడ్ డ్రైవ్‌లతో గాడ్‌ఆఫ్ ఆఫ్‌సైడ్ అనిపేరు తెచ్చుకున్న గంగూలీ, వన్డేల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా పరుగులు చేసిన ఆటగాళ్లలో ఒకరిగా నిలిచాడు.





# యాషెస్ టెస్ట్‌లో ఓటమి అంచున ఆస్ట్రేలియా

### 119 రన్స్ ఆధిక్యంలో ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా ఆఖరి టెస్ట్‌లోనూ ఇంగ్లండ్ ఓటమి దిశగా సాగుతోంది. 184 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ నాలుగో రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి 75 ఓవర్లలో 8 వికెట్లకు 302 పరుగులు చేసింది. దీంతో 119 పరుగుల తేడాతో ఓటమికి దగ్గరలో ఉంది. క్రీజులో జాకోబ్ బెతెల్(232 బంతుల్లో 15 ఫోర్లతో 142 నాటౌట్)తో పాటు, మాథ్యూ పాట్స్(0 బ్యాటింగ్) ఉన్నారు. జోరూట్(6), విల్ జాక్స్(0), బెన్ స్టోక్స్(1), జాక్ క్రాలీ(1) తీవ్రంగా నిరాశపర్చగా, బెన్ డకెట్(42), హ్యారీ బ్రూక్(42) పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బ్యూ వెబ్‌స్టర్(3/51) 3 వికెట్లు, స్కాట్ బోలాండ్(2/34) 2 వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్, మైకేల్ నెసర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం ఇంగ్లండ్ 119 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. 518/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 133.5 ఓవర్లలో 567 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163), కెప్టెన్ స్టీవ్ స్మిత్(220 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 138 నాటౌట్) భారీ శతకాలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/130), జోష్ టంగ్(3/97), మూడు వికెట్లు తీయగా, బెన్ స్టోక్స్(2/95) రెండు వికెట్లు పడగొట్టాడు. విల్ జాక్స్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. ఆఖరి రోజు ఇంగ్లండ్‌ను త్వరగా ఆలౌట్ చేస్తే ఆస్ట్రేలియాకు విజయం దక్కుతుంది. ఈ మ్యాచ్‌లో గట్టెక్కాలంటే ఇంగ్లండ్ ఆఖరి రోజంతా బ్యాటింగ్ చేయాలి. ఇది అసాధ్యం.

# భారత్ ఆర్థికవృద్ధి 7.4%

### కేంద్ర అర్థగణాంకశాఖ అంచనా





**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత్ ఆర్థికవ్యవస్థ ఈ ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి 7.4శాతం వృద్ధిచెందుతుందని కేంద్ర అర్థగణాంకశాఖ ముందస్తు అంచనాలనుప్రకటించింది. 2026 మార్చినాటికి భారత్ ఆర్థిక వృద్ధి 7.4శాతంగా ఉంటుందని వెల్లడించింది. ప్రభుత్వం అంతకుముందు అంచనాలు 6.3 నుంచి 6.8శాతం కంటే పెరుగుతుందని వెల్లడించింది. మారుతున్న గణాంకాల వృద్ధి ఆధారంగా అర్థగణాంకశాఖ జిడిపి వివరాలను మార్పులుచేసింది. 2025లో భారత్ ఆర్థిక వ్యవస్థ 6.5శాతం వృద్ధినమోదుచేసిందని తెలిపింది. అలాగే 2023-24లో 8.2శాతం వృద్ధి నమోదుచేసిందన్నారు. సేవలరంగంలోవృద్ధి 9.9శాతంగా ఉందని తెలిపిన అర్థగణాంకశాఖ ఆర్థికసేవలు, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు, ప్రభుత్వపాలన యంత్రాంగంలో గణనీయమైన వృద్ధినమోదయినట్లు చెపుతోంది. వాణిజ్యం, హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ అండ్ సర్వీసెస్ సంబంధిత రంగాల్లో వృద్ధి 7.5శాతంగా ఉందని అధికారికంగా వెల్లడించింది. తయారీరంగం, నిర్మాణరంగాల వృద్ధి ఏడుశాతంగా ఉందని, వ్యవసాయరంగంలో వృద్ధిరేటు 3.1శాతంగా ఉన్నట్లు కేంద్ర మంత్రిత్వశాఖప్రకటించింది. ఇక వాస్తవరూపంలో ప్రైవేటు తుది వినియోగ వ్యయం కూడా ఏడుశాతం వృద్ధినమోదుచేసిందని, ఆదాయపు పన్ను మినహాయింపుల రూపంలోను, జిఎస్టీ రేట్ కట్స్ రూపంలోను కొంతమేర వృద్ధి నమోదయిందన్నారు. ఇక మూలధన వ్యయంపరంగా 7.8శాతం వృద్ధిఉందని, స్థిరమైన ధరలవద్ద వ్యయాలు కూడా పెరుగుతున్నందున ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని అంచనావేస్తోంది. జులై సెప్టెంబరు రెండోత్రైమాసికంలో జిడిపి 8.2శాతానికి నమోదయింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 5.6శాతంమాత్రమే ఉన్న సంగతి తెలిసిందే. ఇక సెకండరీ, టెరిటరీ రంగాలు పరంగాచూస్తే 8.1శాతం, 9.2శాతంగా ఉంది. జిడిపి వృద్ధిరెండోత్రైమాసికంలో 8శాతానికి మించి ఉంటుందని అధికారయంత్రాంగం చెపుతోంది. తయారీ రంగం ఎన్నడూలేనివిధంగా 9.1శాతం వృద్ధినినమోదుచేస్తే నిర్మాణరంగం 7.2శాతం వృద్ధితో ఉంది. ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు టెరిటరీ సెక్టార్‌లో రెండంకెల వృద్ధిని నమోదుచేసాయి. 10.2శాతంగా ఉంది. వ్యవసాయరంగంలో 3.5శాతం విద్యుత్, గ్యాస్‌మంచినీటిసరఫరా, ఇతర యుటిలిటీ సేవల్లో 4.4శాతం వృద్ధినమోదయిందని అర్థగణాంకశాఖ వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అంచనాలప్రకారం చూస్తే ఆరుశాతం వృద్ధిరేటుతో ఉంటుదని తెలుస్తోంది. అమెరికా ఆంక్షలు ఉన్నప్పటికీ కూడా కొంతమేర వాణిజ్యరంగం ఒడిదొడుకులు ఎదుర్కొన్నా ఆర్థికవృద్ధి ఆగదని అంచనావేసింది.

### అమెరికాకు 50 మిలియన్ బ్యారెళ్ల

# వెనిజులా చమురు

### రవాణా చేయాలని ట్రంప్ తక్షణ ఆదేశాలు

**వాషింగ్టన్, జనవరి 7:** వెనిజులాపై సైనిక చర్య అనంతరం ఇపుడు పూర్తి అమెరికా పాలనలో ఉన్న ఆదేశంనుంచి తమకు 30 నుంచి 50 మిలియన్ బ్యారెళ్ల అత్యున్నత నాణ్యతకలిగిన ముడిచమురు వస్తుందని, మార్కెట్‌ధరలకే లభిస్తుందని అద్యక్షుడు ట్రంప్ తెలిపారు. తన సోషల్‌మీడియా



ట్రూత్‌లోపోస్టుచేసిన ట్రంప్ అమెరికాకు వెనిజులా చమురు ఇస్తుందని ఈ విక్రయంద్వారా వచ్చే నిధులు తన అధీనంలోనే ఉంటాయని, ఈ మొత్తం వెనిజులా ప్రజల లబ్దికోసం అమెరికాప్రయోజనాలకు అనుగుణంగా వ్యయంచేస్తామని తెలిపారు. వెనిజులా ఈ చమురును మార్కెట్‌ధరలకే తమకు విక్రయిస్తుందని, సొమ్ములు మాత్రం నా కంట్రోల్‌లోనే ఉంటాయని ట్రంప్ వెల్లడించారు. ఈ నిధులు వెనిజులా, అమెరికా ప్రయోజనాలకే ఖర్చుచేస్తామన్నారు. ఈ చమురుసరఫరా వెంటనే ప్రారంభం అవుతుందని ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్‌ను ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధంచేయాలని ఆదేశించామన్నారు. స్టోరేజి నౌకలద్వారా చమురు సరఫరా అవుతుందని, నేరుగా అమెరికా ఓడరేవుల్లోనే దిగుమతి అవుతుందని చెప్పారు.




# రూ.46వేల కోట్ల విలువైన బంగారం స్విస్‌కు తరలింపు

### వెనిజులా మాజీ అధ్యక్షుడు మదురోపై అభియోగాలు

**కారకాస్,జనవరి 7:** అమెరికా నిర్బంధంలో ఉన్న వెనిజులా మాజీ అధ్యక్షుడు నికొలస్ మదురో పెద్దమొత్తంలో బంగారాన్ని స్విట్జర్లాండ్‌కు తరలించారని ప్రచారంలోకి వచ్చింది. మొత్తం 5.20 బిలియన్ డాలర్లు అంటే భారతకరెన్సీలో సుమారు రూ.46 వేలకోట్ల వరకూ ఉన్న బంగారాన్ని తరలించినట్లు కస్టమ్స్ డేటా ఆధారాలతో మీడియా కథనాలు వెలువడ్డాయి. ఆర్థికసంక్షోభంలో ఉన్న ప్రభుత్వం నిలబెట్టేందుకు ప్రభుత్వం బంగారం విక్రయాలుచేస్తున్న సమయంలోనే ఈ తరలింపు జరిగినట్లు స్విస్ బ్రాడ్‌కాస్ట్‌సంస్థ వివరించింది. 2013 నుంచి 2016వరకూ వెనిజులా సెంట్రల్ బ్యాంకునుంచి సుమారు 113 మెట్రిక్‌టన్నుల విలువైన బంగారం తరలించినట్లు తెలుస్తోంది. మొత్తం 113 మెట్రిక్‌టన్నుల విలువైన బంగారం తరలింపుజరిగిందని తెలుస్తోంది. ఈయూ ఆంక్షలక్రమంలో 2017-2025వరకూ వెనిజులానుంచి స్విస్‌కు ఎలాంటి తరలింపులు జరగలేదు. మదురో ఆయన సహచరులకున్న ఆస్తులు స్తంభింపచేయాలని స్విట్జర్లాండ్ కూడా ఆదేశాలు జారీచేసింది. అయితే వాటి మొత్తం విలువ ఎంత ఉంటుందన్న సమాచారంలేదు. శుద్ధి సర్టిఫికేషన్‌కోసమే వెనిజులా ఈ బంగారం తరలించిందని తెలుస్తోంది. స్టోన్ ఎక్స్ మార్కెట్ ఆర్థికవేత్త రోనా ఒకానెల్‌మాట్లాడుతూ మదులో తొలిసారి అధ్యక్షుడుగా ఉన్న హయాంలో సెంట్రల్‌బ్యాంకునుంచి పెద్ద ఎత్తున అత్యవసర విక్రయాలుజరిగాయని, వాటిలో ఎక్కువ స్విస్‌కే వెళ్లాయని తెలిపారు. వెనిజులా ఆర్థికచెల్లింపులు అన్నీ కూడా బంగారం రూపంలో జరిగి ఉండవచ్చున్న సందేహం కూడా వ్యక్తంచేసారు. అలాగే ఆసియా ఇతర దేశాలకు చిన్నచిన్న కడ్డీలు, బార్‌లరూపంలో విక్రయాలు కూడాచేసి ఉండవచ్చని ఆమె అన్నారు.

### మూడోరోజు సెన్సెక్స్, నిఫ్టీలకు

# తప్పని నష్టాలు!



**ముంబయి, జనవరి 7:** దేశీయ స్టాక్ సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. భారీస్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడులు పెరిగాయి. నిఫ్టీ సూచీ 26,150 దిగువన ముగిసింది. గ్లోబల్‌మార్కెట్ ధోరణులు మిశ్రమంగా కనిపించడం, భౌగోళిక ఉద్రిక్తతలు, వెనిజులా పరిస్థితులు మార్కెట్లపై ప్రభావంచూపించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 120.20 పాయింట్లు ఒఊణించ 84,961.14 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 37.95 పాయింట్లు క్షీణించి 26,140.75 వద్ద నిలిచింది. వరుసగా మూడు ట్రేడింగ్‌లలో సెన్సెక్స్ 0.93శాతం, నిఫ్టీ 0.71శాతం క్షీణించాయి. మారుతిసుజుకి ఇండియా 2.81శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.24శాతం, బజాజ్‌ఫైనాన్స్ 0.78శాతం చొప్పున ముగిసాయి.

ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.47శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.12శాతంచొప్పున పెరిగాయి. మార్కెట్‌లపరంగా బిఎస్ఇలో 2104 షేర్లుపెరిగితే 2068 షేర్లు క్షీణించగా 179 షేర్లు స్థిరంగా మార్పులులేకుండా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 89.8750వద్ద నిలిచింది. అంతకుముందురోజు 90.18 వద్ద ముగిస్తే మరికొంత క్షీణించింది. ఎంసిఎక్స్‌లోపసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి నెలనాటికి ధరలు రూ.1.38,222 వద్ద ముగిసాయి. కమోడిటీల మార్కెట్‌లోబెంట్‌ముడిచమురు మార్చినెల సెటిల్‌మెంట్ జరిగింది 54 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 60.16 డాలర్లుగా కొనసాగింది. మారుతి సుజుకి, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, హిందుస్తాన్ యునీలివర్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్ వంటి సంస్థలు నష్టపోగా టైటాన్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, సన్ ఫార్మా వంటి సంస్థలు లాభాలు చవిచూశాయి.అలాగే ఇండియన్ హోటల్స్ 1.36శ్శాతం దిగజారింది. మీషో కూడా దిగువస్థాయిలోనే ఐదుశాతం క్షీణించి 173.20 వద్ద ముగిసింది. సిఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ 2.31శాతంగా పెరిగింది. పనోరమ స్టూడియోస్ ఇంటర్నేషనల్‌కూడా 3.52శాతంపెరిగింది.

ఇన్ఫోఎడ్జ్ ఇండియా 1.95శాతంపెరిగింది. త్రైమాసిక ఫలితాలు పటిష్టం కావడమే ఇందుకు కారణం. కళ్యాణ్‌జ్యూయెలర్స్ 4.03శాతం పెరిగింది. పిటిసి ఇండస్ట్రీస్ 0.85శాతం పడిపోయింది. టాటాపవర్‌కంపెనీ 1.40శాతం జూబిలియంట్ ఫుడ్‌వర్క్స్ 1.70శాతంచొప్పున క్షీణించాయి. ఇక ఐఆర్‌బి ఇన్‌ఫ్రా డెలవపర్స్ 1.15శాతం పెరిగాయి.

### జొమాటో మాతృసంస్థ ఎటర్నల్‌కు

# రూ.3.70 కోట్ల జిఎస్టీనోటీసులు

**ముంబయి, జనవరి 7:** జొమాటో, బ్లింకిట్ మాతృసంస్థ ఎటర్నల్‌కు 3.70 కోట్ల జీఎస్టీ నోటీసులు వచ్చాయి. ఏప్రిల్ 2019 నుంచి 2020 మార్చినెలలమధ్యకాలంలో జీఎస్టీ ఎగవేసిందని, అసలు వడ్డీ, జరిమానాతో కలిపి మొత్తం రూ.3.69,80,242 రూపాయలు చెల్లించాలని నోటీసులు జారీచేసింది. పశ్చిమబెంగాల్‌లోని స్టేట్‌ట్యాక్స్ అప్పీల్స్ విభాగం అదనపు




కమిషనర్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. డిమాండ్ ఆర్డర్ వచ్చిందని,అ యితే కొంత మొత్తం మాత్రమే చెల్లించాల్సి ఉందని, దీనిపై వడ్డీ, జరిమానాలు విధించారని ఎటర్నల్ స్టాక్ ఎక్స్ఛేంజిలకు నివేదికి ఇచ్చింది. ఈ జరిమానా ఉత్తర్వులపై తాము తగిన అప్పీలేట్ అథారిటీలో పిటిషన్ వేసి సవాల్ చేస్తామని ఎటర్నల్ చెపుతోంది. అసలు జీఎస్టీ 1,92,43,792 రూపాయలు కాగా వడ్డీ 1,58,12,070 రూపాయలు, జరిమానాగా 19,24,380 రూపాయలు చెల్లించాలని జీఎస్టీ విభాగం నోటీసుల్లో పేర్కొంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.